వారం గత వారం రోజుల్లో వెలువడ్డ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, : fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 34 పేజీలు: 12 వెల: 6.50

# 'మెట్రో'కు పచ్చజెండా ఊపండి


గురువారం ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

## కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కోరిన సిఎం చంద్రబాబు

## అమరావతి నగర నిర్మాణం వేగంగా జరగాలి

## మెట్రో కారిడార్‌ను జాతీయ రహదారులతో అనుసంధానించాలి: సిఎం

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కీలక నగరాలైన విశాఖ, విజయవాడల్లో మెట్రో రైలు ప్రాజెక్టుల ఏర్పాటుకు కేంద్రం నుంచి పరిపూర్ణ సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగరాన్ని అత్యంత వేగవంతంగా నిర్మాణం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. గురువారం సాయంత్రానికి విశాఖ నుంచి తిరిగి దేశ రాజధాని ఢిల్లీ చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర సామాజిక ఆర్థిక పరిస్థితుల్లో గణనీయ మార్పుకు నగరాల, పట్టణాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పన కేంద్రం సహకరించాలన్నారు. నగరాల్లో కీలక రహదారుల అనుసంధానం తదితరంశాల్లో కేంద్ర సహకారాన్ని సిఎం చంద్రబాబు కోరారు. కీలకమైన పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నంలో ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది.

రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం జూన్ 2026 నాటికి పనిచేయనున్నందున, మెట్రో కారిడార్‌ను జాతీయ రహదారులతో అనుసంధానించడం చాలా కీలకం. మొదటి దశలో ప్రధాన పట్టణ కేంద్రాలను అనుసంధానించడం, విమానాశ్రయానికి విస్తరణ ప్రణాళిక చేయడం జరుగుతుంది. విశాఖ, విజయవాడల్లో వేగంగా పెరుగు తున్న ట్రాఫిక్‌రద్దీ నియంత్రణకు మెట్రో ప్రాజెక్ట్‌లకు అవసరమైన నిధులు, ఇతర సహకారం అందించాలన్నారు. అమరావతికి ప్రవేశ ద్వారంగా, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేయడానికి ఆర్థిక వృద్ధికి తోడ్పడటానికి విజయవాడ మెట్రో వ్యవస్థ చాలా అవసరమన్నారు. నగరం యొక్క పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చడానికి ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రవిభజన తర్వాత >>2

## 2047కు నం.1 ఆర్థిక వ్యవస్థగా

# భారత్

### ఢిల్లీలో రిపబ్లిక్ ప్లీనరీ సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 2047 నాటికి భారతదేశం నెం.1 ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో భారతీయులు ముందుంటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భారతీయులను యూదు సమాజంతో పోలుస్తూ, ప్రపంచంలో అత్యంత సంపన్నులుగా, ప్రభావవంతమైన వ్యక్తులుగా భారతీయులు ఉన్నారని అన్నారు. గురువారం ఢిల్లీలో రిపబ్లిక్ ప్లీనరీ సమ్మిట్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి పలలు అంశాలపై మాట్లాడారు. భారతీయుల ప్రతిభ ప్రతిబింబిస్తోంది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాంతాల్లో భారతీయులు సంపన్నులుగా ఉన్నారని, ఇది వారి ప్రతిభను ప్రతిబింబిస్తుందని సిఎం అన్నారు. అమెరికాలో భారతీయుల సగటు ఆదాయం మిగిలిన వర్గాల కంటే రెట్టింపని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన >>2


లారీని ఢీకొని నుజ్జునుజ్జయిన బస్సు

## ఆగిన లారీని ఢీకొన్న బస్సు

### నలుగురు మృతి.. 15 మందికి గాయాలు

**ఏలూరు, మార్చి 6, ప్రభాతవార్త :** ఏలూరు రూరల్ మండలం చోదిమెళ్ళ జాతీయ రహదారి పై భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగిఉన్న లారీని వెనుక నుండి రమణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందగా మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్, సహాయక బృందం క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏలూరు అర్బన్ మండలం చొదిమెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరామర్శించారు. చికిత్స పొందుతున్న వైనంపై ఆరా తీశారు. >>2

# 'మనమిత్ర' సేవలు 200కు పెంపు



### విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలు: మంత్రి లోకేష్

**విజయవాడ మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థులపై మానసికంగా వత్తిడి లేకుండా ప్రభుత్వం పలు చర్యలను కార్యచరణలోకి తీసుకుని వస్తుందని ఏపీ మానవ వనరులు, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు ఆత్మహత్యల నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఒక్క విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని తెలిపారు. ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు విద్యాసంస్థలపైనా ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంనుంచి యాక్టివ్ ఎపి కార్యక్రమం ప్రారంభించి ఏడాదిలో కనీసం 150 రోజులు విద్యార్థులు ఆటలపై దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయని తెలిపారు. స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఏ పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు తీసుకు వస్తున్నాం. హై స్టాండర్డ్‌తో కరికులమ్ తీసుకువచ్చి అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుంది. గత ప్రభుత్వ విధానాలతో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారు.

చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థల వైపు వెళ్తున్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు విద్యాసంస్థలు బాగుంటాయనే ప్రచారం బయట ఉంది, ఇది కరెక్ట్ కాదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను క్రీడల్లోనూ తీర్చిదిద్దాలని విద్యాశాఖ దృష్టిసారించింది. పిల్లల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేయబోతోంది. ఆడటం వల్ల విద్యార్థుల మానసిక వికాసంతోపాటు గెలుపోటములను సమానంగా తీసుకునే స్ఫూర్తి అలవడి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని భావిస్తోంది. ఇందుకు ఢిల్లీ పాఠశాలల్లో అమలు చేసిన నమూనాపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. వేసవి సెలవుల వరకు ప్రయోగాత్మకంగా మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు.

మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంచినట్టు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 161 సేవలతో ప్రారంభించిన మనమిత్ర అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయిసాధించిందన్నారు. ఎపిలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనమని చెప్పారు. పౌర సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యం, పారదర్శకతనుపెంచుతుందని అభిప్రాయపడ్డారు. సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మన మిత్రం కోసం 955 2300 009 కు సందేశం పంపాలని సూచించారు.

# ఐదేళ్ల అరాచకంలో 50వేల కోట్ల నష్టం

### డయాఫ్రం వాల్ విధ్వంసం మానవ తప్పిదమే: మంత్రి నిమ్మల



**విజయువాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** అయిదేళ్ల జగన్ అసమర్ధ పాలన, అసంబద్ధ నిర్ణయాల వల్ల పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. దీనివలన ప్రాజెక్టు పూర్తయితే రావాల్సిన దాదాపు రూ. 50 వేల కోట్ల ఫలసాయం రాకుండా పోయింది అన్నారు గురువారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పోలవరం డయాఫ్రం వాల్ గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం నిమ్మల సమాధాన మిస్తూ కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి 1000 కోట్లు అదనపు ఖర్చవుతుందన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే ప్రాజెక్టు పూర్తవటమే కాకుండా, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు నీటిని అందించడం ద్వారా పంటలు పండి ఫల సాయం వచ్చేదని తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే ప్రాజెక్టు పనులు చేస్తున్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దుచేసి, అధికారులను బదిలీ చేసి, రివర్స్ టెండరింగ్ వంటి తిరోగమన విధానాలతో, 16 నెలల పాటు ప్రాజెక్టుని గాలికి వదిలేసారని వివరించారు. నాడు టిడిపి హయాంలో ఎగువ కాఫర్ డ్యాం పనులు 80శాతంకు పైగా పూర్తైతే మిగిలిన 20 పనులు కూడా చేపట్టకుండా, జాప్యం చేయడంతో 2020లో ఆగష్టులో గోదావరికి వచ్చిన 23 లక్షల క్యూసెక్కుల వరద ఉధృతికి డయాఫ్రమ్వాల్ విధ్వంసానికి గురైందిని స్వయంగా హైదరాబాద్ ఐఐటి నిపుణులే పరిశీలించి రిపోర్టు ఇచ్చారని, ఇది ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన విధ్వంశం కాదని, మానవ తప్పిదం వల్లే డయా ఫ్రంవాల్ విధ్వంశమైందని స్పష్టం చేశారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కారు ఉండటంవల్ల ప్రధాని నరేంద్రమోడీ సహ >>2

## ఆర్జీవీకి హైకోర్టులో భారీ ఊరట



**విజయవాడ మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన దర్శకత్వం వహించిన "కమ్మ రాజ్యంలో కడప రెడ్లు" సినిమాపై నమోదైన కేసు విచారణపై హైకోర్టే స్టే విధించింది. సిఐడి పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ ఆర్జీవీ బుధవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశాడు. ఈ కేసును గురువారం హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఐదేళ్ల క్రితం రిలీజైన సినిమాపై ఇప్పుడు కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించింది. ఎందుకు కేసు నమోదు చేయాల్సి వచ్చింది, కారణాలు ప్రత్యేకంగా ఉన్నాయా? అని ప్రశ్నించింది. కేసుకు సంబంధించి పూర్తి వివరాలతో >>2

## పోసానిపై తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు



**విజయవాడ మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై చిత్తూరు విశాఖ జిల్లాల్లో నమోదైన కేసుల్లో తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఉన్నత న్యాయస్థానం పోలీసులను గురువారం ఆదేశించింది. పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా 30 ఫిర్యాదులు ఆధారంగా 16కేసులు నమోదు అయ్యాయి. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లను దూషించారంటూ టిడిపి, జనసేన శ్రేణులు ఫిర్యాదుల చేయడంతో పోసానిపై ఈ కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 28వ తేదీన రాత్రి హైదరాబాద్ >>2

## వల్లభనేని బెయిలుపై విచారణ వాయిదా



**విజయవాడ మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విజయవాడ లోని ఎస్సీ, ఎస్టీ కోర్టులో విచారణ జరిగింది. వంశీకి బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశముందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. పోలీసు కస్టడీలో విచారించిన సమయంలో కీలక సమాచారం తెలిసిందన్నారు. వంశీ ఆదేశాలతోనే సత్యవర్ధన్ కలిసినట్లు మరో ఇద్దరు నిందితులు విచారణలో అంగీకరించారని కోర్టుకు పిపి తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని కోరారు. మరింత సమాచారం రాబ >>2

## అమరావతిలో 100 కోట్లతో భారీ యోగా కేంద్రం

### 3 నెలల్లో కేంద్రం నుంచి రూ. 28 కోట్లు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిన యోగా, ప్రకృతి వైద్య పరిశోధనా కేంద్రాన్ని అమరావతిలో ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గురువారం అసెంబ్లీలో ఆయుష్ విభాగంపై సభ్యులడిగినప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ 2018 లోనే కేంద్రం మంజూరు చేసిన ఈ పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు అప్పటి ఎన్డిఎ ప్రభుత్వం గన్నవరం నియోజకవర్గంలోని కొండపావులూరు గ్రామంలో 25 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. అయితే గత వైసిపిప్రభుత్వం ఈ ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసి ఆ 25ఎకరాల స్థలాన్ని జగనన్న కాలనీ కోసం కేటాయించడం దారుణమన్నారు. ప్రస్తుతం ఈ యోగా నేచురో పతి పరిశోధనా కేంద్రాన్ని రూ. 100 కోట్లతో రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసేందుకు సిఎం చంద్రబాబు సుముఖత వ్యక్తం చేశారనీ, ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

ఎంతో కాలంగా మునులు, రుషులు, వాళ్ల అనుభవాల్ని రంగరించి, మేళవించి అద్భుతమైన సాంప్రదాయ వైద్య విధానాన్ని మనకందించారని, దీని ప్రాముఖ్యతను గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ ఆయుర్వేద, యోగా, హోమియో >>2

## రైల్వేలో పదోన్నతులకు

# సిబిటి పద్ధతిలో పరీక్షలు

### జిఎంలకు బోర్డు ఆదేశం

**గుంతకల్లు రైల్వే,మార్చి 6,ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులకై నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలలో అక్రమాలకు పాల్పడకుండా అడ్డుకట్ట వేసింది. పాత విధానాన్ని స్వస్తి చెప్పి నూతన విధానాన్ని అమలు చేయడం శుభపరిణామం. ఇకపై అన్ని విభాగాలలో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ పరీక్షలను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు సిబిటి కేంద్రీకృత పరీక్ష విధానం ద్వారా నిర్వహించాలని రైల్వే బోర్డు ఉన్నత స్థాయి సమావేశంలో రైల్వే బోర్డు నిర్ణయించింది. పదోన్నతులు కల్పించే ప్రక్రియలో వివిధ రైల్వే జోన్‌లలోని కొన్ని డివిజన్లలో అవినీతి ఆరోపణలు వస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. తాజాగా తూర్పు మధ్య రైల్వే జోన్ పరిధిలోని మొగల్ సరాయ్ డివిజన్‌లో సిఎల్‌ఐల పదోన్నతుల పరీక్షలో అవినీతి, అక్రమాలు జరగడం, బాధ్యులైన ఇద్దరు ఉన్నతాధికారులు, 17మంది లోకో పైలట్లతో సహా




26మందిని సిబిఐ అరెస్టు చేయడంతో, వ్యవహారం కాస్త బట్టబయలు కావడంతో రైల్వే బోర్డు, అన్ని జోనల్ రైల్వేలు పరీక్ష కోసం ఒక క్యాలెండర్‌ను రూపొందిస్తాయి. అన్ని పరీక్షలు ఒక క్యాలెండర్ ఆధారంగా మాత్రమే నిర్వహించబడతాయి.

ఇటీవల సంవత్సరాలలో ఆర్ఆర్‌బి నిర్వహించిన పారదర్శక, న్యాయమైన అత్యంత ప్రశంసనీయమైన పరీక్షల సుదీర్ఘ అనుభవం తర్వాత ఇది నిర్ణయించబడింది. ఆర్ఆర్‌బిలు ఎలాంటి ఫిర్యాదులు లేకుండా అన్ని పరీక్షలను పారదర్శకతతో పరీక్షలను నిర్వహించింది. 2015నుండి ఇప్పటివరకు పదేళ్లలో 7కోట్లకు పైగా అభ్యర్థులను కంప్యూటర్ ఆధారిత పరీక్షల ద్వారా ఎటువంటి పేపర్ లీకేజీ, వంచన, రిమోట్ లాగిన్, స్పై పరికరాల వాడకం లేకుండా పరీక్షిం చారు. పరీక్ష >>2

# అంతా చదవాల్సిన 'ప్రపంచ చరిత్ర'



గురువారం విశాఖలో దగ్గుబాటి రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్, సిఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పురందేశ్వరి తదితరులు

### నా తోడల్లుడు అద్భుతమైన పుస్తకం రాశారు..

### వెంకయ్య నాయుడులో పవర్‌పంచ్‌లు తగ్గలేదు

### ప్రజలు మెచ్చిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

### భారీలక్ష్యాలతో రాష్ట్ర భవిష్యత్ మార్చాలన్నది నా కల: సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త :** కొన్నివేల సంవత్సరాల మానవ పరిణామ క్రమాన్ని, ప్రపంచ చరిత్రను పుస్తక రూపంలో తెలుగులో రచించడం అద్భుత ప్రయత్నం. చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకం రాస్తారని నేను అనుకోలేదు. స్వతహాగా రచయితకానటువంటి రచయిత దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఎవరూ రాయని విధంగా పుస్తకాన్ని రాశారు. ప్రతి ఇల్లు, ప్రతి లైబ్రరీలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఉండాలి. సమయం దొరికినప్పుడు నేను కూడా ఈ పుస్తకం పూర్తిగా చదువుతాను. నాటి ఆచారాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం వంటి అంశాలను పుస్తకంలో పొందుపరిచారు. లోతుకువెళ్లి, సాధిం >>2

### హుటాహుటిన పీయూష్

# అమెరికా పయనం

### సుంకాల సమస్యకు సామరస్య పరిష్కారం!

**న్యూఢిల్లీ, మార్చి 6:** చైనా, మెక్సికో, కెనడాలతోపాటు భారత్‌పైనా వచ్చేనెల 2నుంచి సుంకాలు విధిస్తామని ట్రంప్‌చేసిన హెచ్చరికలతో భారత్ సంప్రదింపులు ప్రారంభించింది. ఉభయతారకంగా సామరస్యపూర్వకంగా చర్చలుజరిపి సమస్యను పరిష్కరించుకోవాలని ముందడుగు వేసింది. ఇందులోభాగంగానే కేంద్రవాణిజ్యమంత్రి పియూష్ గోయల్ తన అన్ని కార్యక్ర >>2

07-03pg2exHMNWJQE.qxd:07-03pg2exHMNWJQE.qxd 01/01/01 8:56 AM Page 1





గురువారం ఉత్తరాఖండ్‌లోని గంగానది ప్రారంభ ప్రదేశంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోదీ

# ఆగిన లారీని ఢీకొన్న బస్సు

>> వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని జిజిహెచ్ వైద్యులను ఆదేశించారు. ఈ విషయంపై ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారన్నారు. విజయవాడ నుండి రాజమండ్రివైపు సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ రోడ్డుపై రిపేరు వచ్చి ఆగిపోగా వెనుకనుండి రమణ ట్రావెల్స్ బస్సు హైదరాబాదు నుండి కాకినాడకు సుమారు 30 మంది ప్రయాణికులతో వస్తూ ఆగివున్న లారీని వెనుకనుండి అతివేగంగా ఢీకొనడం వల్ల ప్రమాదంజరిగింది. ఈ సంఘటనలో బొందు భీమేశ్వరరావు, మట్టపర్తి భవానీ, జుత్తిగ భవానీలు అక్కడికక్కడే మరణించారు. చికిత్సకోసం బస్సు డ్రైవర్ మధు ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మిగిలిన 21 మందిలో మగవారు 12 (పిల్లలు ముగ్గురు), మహిళలు 9 మందికి స్వల్ప గాయాలు కావడం వల్ల ఏలూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో కోలా సురేఖ, కోలా రాజా బాబు, కోలా లిఖిత, వనమనీడి ఆది లక్ష్మి, మద్దాల కీర్తి, మాచర్ల సుజాత, మండపాక బాలాజీ మండపాక శ్రీ దేవి, మండపాక హరిణి, మండపాక శశి రేఖ, అర్నాలకంటి శ్రీ లక్ష్మి, కోట వేణి, జి. మణికంఠ (క్లీనరు), శ్యామ్ కుమార్, శీలం ప్రకాష్, ఎమ్ ప్రతాప్, పి అక్కమ్మ, పి హేమ లత, విజయ కుమార్, రామిశెట్టి సోమ సత్యనారాయణ, టి. రవి కుమార్ తదితరులు ఉన్నారు. బస్సు దాదాపు పూర్తిగా ధ్వంసం అయ్యింది. రెండు క్రేన్లతో బస్సును తొలగించి రహదారిలో రాకపోకలు పునరుద్ధరించారు.



గురువారం ముంబయి విమానాశ్రయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌కు స్వాగతం పలుకుతున్న నేతలు

# ఐదేళ్ల అరాచకంలో 50వేల కోట్ల నష్టం

>> కారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడి తప్పిన పోలవరం ప్రాజెక్టు పనులను పట్టా లెక్కించారన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి వర్క్ షెడ్యూల్ విడుదల చేసి దానికి అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో ఒక్క రోజు కూడా వృధా కాకుండా పనులు జరుగుతున్నాయని అన్నారు. జనవరి 18 వతేదీన కొత్త డయాఫ్రమ్ వాల్ పనులకు సంబందించి కాంక్రీట్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేసే టార్గెట్‌గా పని చేస్తున్నాం అని పేర్కొన్నారు. డివాల్ నిర్మాణం ఒక కొలిక్కి వచ్చాక, దీనికి సమాంతరంగా ఈ సి ఆర్ ఎఫ్ డ్యాం నిర్మాణం కూడా పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాం అని, 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉంది అని అన్నారు.

## తొందరపాటు చర్యలొద్దు

>> లోని నివాసరంలో పోసానిని అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టు రిమాండ్ ఆదేశాలతో ఆయన్ని రాజంపేట సబ్ జైలుకు తరలించారు. ఆపై పీటీ వారెంట్ల మీద పల్నాడు జిల్లా నరసరావుపేట, అక్కడ నుంచి కర్నూల్ సెంట్రల్ జైలుకు రిమాండ్ మీద తరలించారు. అయితే ఉద్దేశపూర్వకంగా ఒక్కో జిల్లా తిప్పుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల నడుమ తన పైన నమోదైన కేసులను కొట్టివేయాలంటూ పోసాని కృష్ణమురళి క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు రెండు జిల్లాల్లో నమోదైన కేసులు నుంచి కాస్త ఊరట ఇచ్చింది.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సాంకేతికతతో చెక్

**పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమరవాణాకు సాంకేతికతతో చెక్‌పెడుతున్నట్లు ఏపీ పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76854 మెట్రి టన్నుల పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ అరెస్ట్ చేశామని స్పష్టం చేశారు.చౌక బియ్యం నిల్వ ఉంచే బఫర్ గోదాముల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన కెమెరాలు బిగించబోతున్నామని పీడీఎస్ బియ్యంపై శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో గోరంట్ల బుచ్చయ్యచౌదరి, కొండబాబు, కూన రవికుమార్, వెనిగండ్ల రాము తదితర సభ్యులు అడిగిన ప్రశ్నలకు నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నిరోధించేలా కాకినాడ యాంకరేజ్ పోర్టు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని ఎన్‌ఓసీ ఇచ్చిన తర్వాతే సదరు లారీలు నౌకలో లోడ్ చేసేలా కార్యాచరణ చేపట్టామన్నారు. వీటితో పాటు సముద్రంలోకి వెళ్లే బార్జ్‌లను కూడా తనిఖీలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో కోటి 46 లక్షల 74 వేల రేషన్ కార్డులకు గానూ, 4 కోట్ల 26 లక్షల మందికి ప్రతీనెల మనం బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నాం. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కేజీకి రూ.46 పది పైసలు వెచ్చిస్తుంది. కానీ పీడీఎస్ ధాన్యమంటే కేవలం స్మగ్లింగ్ కోసమే అన్నట్లుగా వైఎస్సార్సీపీ పాలకులు మార్చేశారు. ఒక మాఫియాలా ఏర్పడి ధాన్యాన్ని పేదలకు దక్కకుండా చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడేవారిపై గతంలో కంటే కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 76 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నామని మంత్రి తెలిపారు. ధరల నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని మంత్రి వివరించారు. చౌక దుకాణాల ద్వారా కందిపప్పు 67 రూపాయలకు కిలో చొప్పున, చక్కెర 17రూపాయలకు అందిస్తున్నామన్నారు, ధరల స్థిరీకరణపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను కూడా ఏర్పాటు చేశారని మార్కెట్ లో నిత్యావసరాల ధరలు నియంత్రణ కోసం ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. అర్హత ఆధారంగానే రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నామని మంత్రి శాసనసభకు వివరించారు. శాసనసభలో తెల్ల రేషన్ కార్డులపై బీజేపీ శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు, టీడీపీ సభ్యుడు బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నలపై మంత్రి స్పందించారు.ఈ కెవైసి నిర్వహణ కారణంగా బియ్యం కార్డులకు సంబంధించిన సేవలు నిలిపివేశామని అన్నారు. రేషన్ కార్డుల ఈకేవైసీ వివరాల కోసమే ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను కేంద్రానికి సమర్పించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1.94 కోట్ల రేషన్ కార్డులు ఉంటే 4.26 కోట్ల మందికి ఇందులో లబ్ది కలుగుతోందని మంత్రి వివరించారు.

## పచ్చజెండా ఊపండి

>> ఆర్థిక అడ్డంకులను ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్ర సహాయం కోరారు. సకాలంలో అమలు జరిగేలా ఫేజ్ 1 కోసం ఆమోదాలు మరియు భూసేకరణను పొందడంలో మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మెరుగైన పర్యావరణనాణ్యత, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ జరుగుతుందన్నారు. మెరుగైన ఆర్థిక అవకాశాలతో సహా దీర్ఘకాలిక ప్రయోజనాలను ఈ ప్రాజెక్టు దోహదం చేస్తాయి. చంద్రబాబు ఆయా అంశాలపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ వినతి పత్రాన్ని అందజేసారు.ఇందుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ సానుకూల రీతిలో స్పందించారు.

## భారీ ఊరట

>> కౌంటర్ దాఖలు చేయాలని సిఐడిని ఆదేశం చింది,తదుపరి విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది. 2019లో కమ్మ రాజ్యంలో కడప రెడ్ల పేరుతో ఆర్జీవీ ఒక సినిమాను రూపొందించారు.కమ్మ రాజ్యంతో కడప బిడ్డలు పేరుతో సినిమాను రిలీజ్ చేశారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా సినిమాను చిత్రీకరించారని వర్మపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సిఐడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను కూడా తొలగించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్జీవీకి సిఐడి పోలీసులు నోటీసులు ఇచ్చారు. సిఐడి నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు.

## విచారణ వాయిదా

>>ట్టేందుకు వంశీని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌వేసినట్లు కోర్టుకు వివరించారు. మరోవైపు వంశీ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ సత్యవర్ధన్ కిడ్నాప్‌నకు, వంశీకి ఎలాంటి సంబంధంలేదన్నారు. ప్రభుత్వం కావాలనే తప్పుడు కేసు పెట్టిందని చెప్పారు. అనారోగ్య కారణాల వల్ల వంశీకి బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈనెల 10వ తేదీకి వాయిదా వేసింది.

# ఆర్థిక వ్యవస్థగా భారత్

>> భారతీయుల్లో 33 శాతం మంది తెలుగు కమ్యూనిటీకి చెందినవారు ఉన్నారని అన్నారు. భారతదేశ వృద్ధికి ముఖ్యంగా మూడు రంగాలపై దృష్టి పెట్టినట్టు ముఖ్యమంత్రి వివరించారు. డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ద్వారా ఐటీ నుంచి ఏఐ కి మారడం... గ్రీన్ హైడ్రోజన్‌లో అభివృద్ధి సాధించడం... మానవ వనరులని బలోపేతం చేయడంపై తమ లక్ష్యమన్నారు. ఈ రంగాలపై దృష్టి సారించడం వల్ల భారతీయులు ప్రపంచంలోనే అత్యుత్తమ శ్రామిక శక్తిగా, ఆవిష్కర్తలుగా మారతారని అన్నారు. భారతదేశానికి జనాభానే బలమన్నార.భారతదేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్ల లోపు ఉన్నందున, భారతదేశానికి జనాభా ప్రయోజనం ఉంది. చైనా, జపాన్ జనాభా తగ్గడం భారతదేశానికి కలిసొచ్చే అంశమని దానిని దేశ అభివృద్ధికి తెలివిగా వినియోగించుకోవాలని చెప్పారు. ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉన్న అభ్యర్థులు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులని చేసే విధానంపై కేంద్రం ఆలోచన చేయాలని సూచించారు. అమరావతి పునర్నిర్మాణంగత కొన్నేళ్లుగా ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఏపీ రాజధాని అమరావతిని పునరుజ్జీవింపజేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రపంచంలోనే ప్రత్యేకమైన సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్‌ను ఉపయోగించి 29,000 మంది రైతుల దగ్గర నుంచి 35,000 ఎకరాల భూమిని రాజధాని కోసం సేకరించారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని, దానిని మళ్లీ గాడిలోకి తీసుకువస్తామని చెప్పారు. 2024 ఎన్నికల్లో టిడిపికి 93 శాతం స్ట్రైక్ రేట్, 57శాతం ఓట్ షేరును సాధించిందని ముఖ్యమంత్రి అన్నారు. తన నాయకత్వానికి ప్రజలు బలమైన మద్దతును ఇచ్చారని అన్నారు. తాను ఎలాంటి నేరం చేయకుండా అరెస్టు చేస్తే, ప్రజలంతా ఆ సమయంలో తనకు అండగా నిలిచారని చెప్పారు. గవర్నెన్స్ అంటే కేవలం హార్డ్ వర్క్ మాత్రమే కాకుండా తెలివిగా ఉండాలని, 1,000 సేవలను మీ సేవ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని అన్నారు. భారతదేశం ముందున్న మార్గంభారతదేశ అభివృద్ధిని ఆపలేమని చంద్రబాబు అన్నారు. రానున్న 10-15 ఏళ్లలో భారతీయ నిపుణులు సేవా రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఆధిపత్యం చెలాయిస్తారని అంచనా వేశారు. నేటి ప్రపంచంలో దూరం అనేది ఒక పరిమితి కాదని అన్నారు.

# పీయూష్ అమెరికా పయనం

>>మాలు రద్దుచేసుకని అమెరికా పర్యటనకువెళ్లారు. గోయల్ అగ్రరాజ్యా నికి చేరుకున్న తరుణంలోనే వచ్చేనెల రెండునుంచి ప్రతీకార సుంకాలు తప్పవని వైట్‌హౌస్ నుంచి ట్రంప్ ప్రకటన జారీ చేసారు. ఇపుడు పియూష్ గోయల్‌చేపట్టే కార్యాచరణతోనే భారత్‌కు జరిగే మేలు ఆధారపడి ఉంది. వాణిజ్యమంత్రి హోవర్డ్ లుత్నిక్, ట్రేడ్ రిప్రజెంటేటివ్ జేమిసన్ గ్రీర్‌తో చర్చలుజరుపుతున్నారు. ఇప్పటికే లుత్నిక్ మెక్సికో, కెనడా దేశాలపై సుంకాలు తగ్గించే అవకాశం ఉందని వెల్లడించారు. ఇదేక్రమంలో కొద్దిరోజులు అక్కడే ఉండి అయినా ట్యారిఫ్ అంశం కొలిక్కి తీసుకురావాలని గోయల్ చూస్తున్నట్లు అంచనా. అమెరికాను శాంతింపచేయడానికి అక్కడినుంచి దిగుమతి అయ్యే హైఎండ్ మోటార్ సైకిల్స్‌పై 20శాతం, బోర్బన్ విస్కీ ట్యారిఫ్‌లను 50శాతం మేర తగ్గించి భారత్ కొంతమేర దిగివచ్చింది. ఇతర సుంకాలు కూడా సమీక్షించడంతోపాటు రక్షణపరికరాలను అగ్రరాజ్యంనుంచి కొనుగోలుచేస్తామన్న హామీకూడా ఇస్తోంది. అయినా కూడా ట్యారిఫ్‌ల విషయంలో ట్రంప్ దూకుడుగానే ఉన్నారు. ఈ క్రమంలోనే గోయల్ అమెరికా బాటపట్టారు. ఇక అమెరికా సుంకాలవల్ల భారత్‌కు ఏటా ఏడు బిలియన్ డాలర్లవరకూ నష్టం వాటిల్లవచ్చున్న అంచనాలు ఉన్నాయి. అందుకోసమే ఇపుడు భారత్ అత్యవసరంగా కార్యాచరణకు ఉపక్రమించింది. అమెరికాలో వాణిజ్యమంత్రి, వాణిజ్యప్రతినిధులతో జరిపేచర్చల ఆధారంగా మాత్రమే భారత్‌పై సుంకాలు సడలింపు అంశం అన్నది ఇపుడు ఆధారపడి ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు.

# మంత్రి లోకేష్ కృషి వల్లే ఎపికి ఆర్సిలర్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కృషి వలనే రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలంలో.. పేరుగాంచిన ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ పరిశ్రమ రాబోతుందన్నారు. రూ.1,47,162 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో (1వ దశలో రూ.61,780 కోట్లు, 2వ దశలో రూ.85,382 కోట్లు) ఈ పరిశ్రమ ఏర్పాటవుతుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. 17.8 ఎంటిపిఏ సామర్థంతో 2 దశలలో (మొదటి దశలో 7.3 ఎంటిపిఏ 2వ దశలో 10.5 ఎంటిపిఏ) ఏకీకృత ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. అప్పట్లో ఒడిశాలో పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన వారికి ఉండిందన్నారు. 2018లో దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మంత్రి నారా లోకేష్.. ఆదిత్య మిట్టల్‌ను కలిసి పరిశ్రమను ఏపీలో పెట్టాలన్న దానిపై చర్చించినట్లు మంత్రి టిజి భరత్ చెప్పారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో ఎపిలో పరిశ్రమ పెట్టాలని ప్రభుత్వం కోరినా అది జరగలేదన్నారు. తీరా మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వం రావడంతో ఒకే ఒక్క జూమ్ కాల్‌లో లోకేష్.. ఆదిత్య మిట్టల్‌తో మాట్లాడి ఎపిలో పరిశ్రమను పెట్టేలా ఒప్పించారని మంత్రి టిజి భరత్ తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం ఉందన్న నమ్మకంతోనే పరిశ్రమ రాష్ట్రానికి వచ్చిందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఉక్కు పరిశ్రమగా ఇది నిలిచిపోతుందన్నారు. ఇటీవల జరిగిన దావోస్ సదస్సులో కూడా ఏపీని బాగా ప్రమోట్ చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించినట్లు మంత్రి తెలిపారు.

# 100 కోట్లతో భారీ యోగా కేంద్రం

>> పతి, యునాని (ఆయుష్) శాఖను ప్రత్యేకంగా ప్రారంభించారన్నారు. మన దేశమే కాకుండా 46 దేశాల్లో ఈ వైద్య విధానాన్ని పాటిస్తున్నారనీ, యోగా ప్రాధాన్యతను గుర్తించిన 120 దేశాలు ప్రతి ఏడాదీ జూన్ 21న యోగా దినాన్ని నిర్వహిస్తున్నారంటే మన సాంప్రదాయ వైద్యానికి ఎంతటి గుర్తింపు ఉందో అర్థమవుతోందన్నారు. ఆయుష్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా 327 వైద్యాధికారుల పోస్టులు వుంటే అందులో 67 ఖాళీగా వున్నాయని చెప్పారు. హోమియో వైద్య విధానంలో 190 పోస్టులు వుంటే అందులో 62 ఖాళీగా వున్నాయని చెప్పారు. యునాని విభాగంలో 73 పోస్టులకు 32 ఖాళీలు వున్నాయన్నారు. పారా మెడికల్ సిబ్బంది విషయంలో 323 పోస్టులు మంజూరు కాగా 272 పోస్టులు ఖాళీగా వున్నాయని వివరించారు. మొత్తంగా 1087 పోస్టులు మంజూరు కాగా 458 (దాదాపు 40 శాతం మేర) ఖాళీలు వున్నాయన్నారు. ఈ తేడాలను సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 138 పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామని మంత్రి వెల్లడించారు. ఆయుర్వేద వైద్య విభాగంలో 72 మంది వైద్యాధికారుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా దానికి 62 మంది ఇప్పటికే ఎంపికయ్యారని, వారు త్వరలోనే విధుల్లో చేరనున్నారని చెప్పారు. హోమియో విభాగంలో 53 పోస్టులకు 52 మంది ఎంపికయ్యారని, యునాని విభాగంలో 26 పోస్టులకుగాను 15 మంది ఎంపికయ్యారని వివరించారు. ఈ విధంగా ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసి ఈ వైద్య విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆయుష్ విభాగాన్ని నిర్లక్ష్యం చేయడమే కాకుండా పూర్తిగా చంపేయడానికి గత ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. ఆయుష్ విభాగానికి గత ఐదేళ్ళ కాలంలో కేంద్రం నుండి స్టేట్ యాన్యువల్ యాక్షన్ ప్లాన్ కింద రాష్ట్రానికి అందిన నిధులు కేవలం రు.71 కోట్లు మాత్రమేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మూడు నెలల్లోనే రూ.28 కోట్లు శాప్ కింద కేంద్రం నుంచి తీసుకొచ్చిందన్నారు. ఈ శాఖ అభివృద్ధి కోసం రాష్ట్రం నుండి ఎటువంటి ప్రతిపాదనలు పంపటం కానీ, కేంద్రం నుండి నిధులు రాబట్టే ప్రయత్నం కానీ గత ప్రభుత్వం చేయలేదంటే ఆయుష్ పై ఎంత నిర్లకక్ష్యంగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్రం నిధులివ్వటానికి సిద్ధంగా వున్నప్పటికీ వాటిని అందుకుని సద్వినియోగం చేసేందుకు గత ప్రభుత్వం ఎటువంటి ఆలోచనా చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మొదటి మూడు నెలల కాలంలోనే రూ.28 కోట్ల కేంద్ర నిధులతో ఈ శాఖను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందని చెప్పారు. కాకినాడలో రు.7.2 కోట్ల నిధులతో 60 బెడ్ల సామర్థం వున్న ఆస్పత్రిని, విశాఖలో రు.8.3 కోట్ల వ్యయంతో 80 బెడ్ల సామర్థం కలిగిన ఆస్పత్రిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఆయుర్వేద విశ్వవిద్యాలయం స్థాయిలోనే 2018లో కేంద్రం మన రాష్ట్రానికి యోగ, నేచురోపతి పరిశోధనా కేంద్రాన్ని మంజూరు చేసిందన్నారు. ఆయుర్వేదం, హోమియో ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరతపై అసెంబ్లీలో సభ్యులడిగిన ప్రశ్నకు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానమిస్తూ రాష్ట్రంలో మూడు ఆయుష్ ఆస్పత్రులు, ఒక ఆయుర్వేద బోధనా ఆస్పత్రి, రెండు మినీ ఆయుర్వేద ఆస్పత్రులు, మూడు హోమియో బోధనా ఆస్పత్రులు పనిచేస్తున్నాయని తెలిపారు. అయితే వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా 20 ఆయుర్వేద, 16 హోమియో ఆస్పత్రులు పని చేయడం లేదన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 67 ఆయుర్వేద వైద్య అధికారుల పోస్టులకు కాను, 50 మంది వైద్యాధికారులు నియమితులయ్యారన్నారు. జాతీయ ఆయుష్‌మిషన్ నిధులతో 126 ఆయుష్ డిస్పెన్సరీలను పునరుద్ధరించామనీ, అవి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లుగా ప్రస్తుతం సేవలందిస్తున్నాయని వివరించారు. ప్రజలకు ఆయుష్ వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పెద్దయెత్తున చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# అంతా చదవాల్సిన 'ప్రపంచ చరిత్ర'

>> చాలనే తపన ఉంటేనే పుస్తకం రాయడం సాధ్యం అవుతుంది. యుద్ధాలు, సామ్రాజ్యాల ఆవిర్భావం, మత పెద్దల పెత్తనాలు, ఖండాల విభజన, బానిస వ్యవస్థ, అభివృద్ధి.. ఇలా ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా ఈ పుస్తకంలో వెంకటేశ్వరావు ప్రస్తావించారు. భాష కళలు, వాస్తు, శిల్పం, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం, భూస్వామ్య వ్యవస్థ, రాజులతో పాటు ఏపీలో ప్రజాపాలన గురించి కూడా వివరించారు. అచ్చుయంత్రం, సాంకేతిక విప్లవం, భవిష్యత్తులో ఏం జరుగుతోందో కూడా ముందుగానే ఊహించి తెలిపారు. ఇలాంటి మంచి పుస్తకం రాసిన వెంకటేశ్వరావును అభినందిస్తున్నాను. పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా ఉంది. మా కుటుంబం నుంచి మంచి రచయిత అధ్యయనం చేసి పుస్తకాన్ని సమాజానికి అందించారు' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాజీమంత్రి, ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వర రావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నం లోని గీతం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'నా తోడల్లుడు వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి' ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తారు. మేమిద్దరం ఒక స్ఫూర్తినిచ్చే ఎన్టీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాం. ఎన్టీఆర్ మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవారం. వెంకటేశ్వరరావు డాక్టరు... డాక్టరు చేశాక ప్రాక్టీస్ చేయాలి. కానీ మంత్రిగా ఉండి(నవ్వుతూ) డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. అందరం ఏదో ఒకచోట తిరగాలని అనుకుంటాం గానీ పుస్తకం రాయాలని అనుకోం. మా కుటుంబంలో వెంకటేశ్వరరావు రిలాక్స్‌గా, జోవియల్‌గా ఉంటారు. ఇటీవల నన్ను కలిసినప్పుడు ఆయన్ను చూసి కొన్ని అనుమానాలను గురించి ప్రస్తావించాను. ఏ విధంగా సమయం గడిపి సంతోషంగా ఉంటున్నారనిప్రశ్నించాను. దానికి వెంకటేశ్వరరావు సమధానంచెప్తూ....ఉదయం బ్యాడ్మింటన్ ఆడుతాను, పిల్లలతో కాసేపు ఆడుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, సాయంత్రం ఇంట్లో పిల్లలకు కథలు చెప్పి నిద్రపోతానని చెప్పారు. పేకాట కూడా ఆడతానని(నవ్వులు చిందిస్తూ) చెప్పారు. ఇప్పటికి వెంకటేశ్వరావు 5 పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకం ఒక చరిత్రలో కొన్ని నిజాలు అని రాశారు. తర్వాత తెలుగువారి చరిత్రవేర్పాటువాదం, ప్రపంచతత్వంనాయకత్వం, ప్రపంచ దేశాలుపాలనా వ్యవస్థల అనే పుస్తకాలు రచించారు. ఇప్పుడు ప్రపంచ చరిత్ర పుస్తకం రాశారు. అగ్రదేశాలన్నీ యువరక్తం లేక బాధపడుతున్నాయి. టెక్నాలజీ ఉంది.. కానీ ఆపరేట్ చేసే మనుషులు లేని పరిస్థితి తలెత్తింది. కానీ భారతదేశం అదృష్టదేశం. మన దేశానికి కావాల్సినంత యువశక్తి ఉంది. చరిత్రను సృష్టించే అదృష్టం భారతదేశానికి వచ్చింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు. వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు. '1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చ తెలుగులో మాట్లాడుతుంటారు. చిన్నకుంటుంబలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు. గీతం యూనివర్సిటీని గతంలో కూల్చాలని చూశారు. ఎంవివిస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను.

మా రెండో అబ్బాయికి కాలేజీలో సీటు ఇవ్వలేదు... అందుకే మంచి వ్యవస్థను పెడతాను అని ఛాలెంజ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు' అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అశ్రద్ధ లేకుండా కష్టపడితే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాకారమవుతుంది. నాలోని ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి నేను సిద్ధంగా లేను. నాలో ఓవర్ కాన్ఫిడెన్స్ ఉందని వెంకయ్యనాయుడు అన్నారు.నిర్మలా సీతారామన్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు. బిజెపిలో ఒక్కోమెట్టు ఎక్కుతూ ఎదిగారు. 2014లో మొదటిసారి రాజ్యసభకు ఎంపీగా ఏపీనుంచి ఎంపికై కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నరేంద్రమోడీ ఆశయాల కోసం నిరంతరం పని చేస్తున్నారు. ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా కార్యక్రమాలు చేపట్టారు. వరుసగా 8వసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2014 నాటికి 10వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో 3వ స్థానానికి వస్తుంది... దీనికి మనమంతా అభినందించుకోవాల్సి ఉంది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మందులతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడగలిగాం. పూర్తిగా కోలుకోవాలంటే ఇంకా కొంత చికిత్స అవసరం. రాష్ట్రాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారు.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 7-03-2025, శుక్రవారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,**
**శిశిర ఋతువు, శుక్లపక్షం,**
శుక్ల అష్టమి ఉ.9.19
మృగశిర రా.11.31
వర్జ్యం ఉ.7.54-9.30
దు.ఉ.8.53-9.40, 2) మ.12.51-1.38
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృషభం :**మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు. సంఘంలో ఆదరణ పొందుతారు. వస్తు సేకరణ.

**మిథునం:**విలువైన ఆభరణాలు, వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. ఇంటా బయట అనుకూలంగా వుండును.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. రుణ బాధలు తప్పవు. వాహనసౌఖ్యం.

**సింహం:**దూర ప్రాంతాల నుండి ఆందోళనకరమైన వార్తలు వింటారు, ఖర్చులు పెరుగుతాయి.

**కన్య:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. సంఘంలో గౌరవం, ఆదరణ పొందుతారు.

**తుల :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** పనులలో విజయం సాధిస్తారు. దూరప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. వాహనయోగం, వస్తులాభం.

**మకరం:** వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తప్పవు.

**కుంభం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం:** మిత్రులను నుండి సహాయ సహకారాలు అందుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిబిటి పద్ధతిలో పరీక్షలు

>> నిర్వహణ ఏజెన్సీ ఓపెన్ టెండర్, ప్రమాణాలు క్యూసి,బి.ఎస్,ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్లు, ఆర్థిక,సేతు, ఆర్‌టిఇన్ సర్టిఫికేషన్లు,సిఎంఎంఐ సర్టిఫికేషన్.

**కనీస అర్హత ప్రమాణాలు**

కేంద్రాల సంఖ్య,గత అనుభవాలు, రైల్వే బృందం పరీక్షా కేంద్ర ఆడిటింగ్ అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాల కోసం ఆడిటింగ్ చెక్‌లిస్ట్ వంద శాతం సిసిటివి కవరేజ్,రికార్డింగ్ పరీక్షకు 2గంటల ముందు పరీక్ష తర్వాత 1గంట తర్వాత ప్రారంభమవుతుంది. మెరుగైన రిజల్యూషన్, నమ్మకమైన, అంతరాయం లేని కనెక్షన్ కోసం ఐపి ఆధారిత సిసి టివి నిఘా, వాణిజ్య ఇతర నివాస ప్రాంతాల నుండి ఒంటరిగా కనీసం 250నోడ్‌ల సామర్థ్య కేంద్రాలను తీసుకుంటున్నారు. పరీక్ష తేదీకి పదిరోజుల ముందుగా పరీక్ష కేంద్రం గురించిన సమాధానం వెల్లడి చేయబడుతుంది. పరీక్షా వేదిక/పరీక్షా కేంద్రం పరీక్షకు నాలుగు రోజుల ముందు మాత్రమే అందుబాటులో ఉంచబడుతుంది.

**మూడు వేర్వేరు ఇన్విజిలేషన్ దశలు**

ఇసిఏ బృందం పర్యవేక్షణ, అధికారులు, పర్యవేక్షకులచే రైల్వే పర్యవేక్షణ, రైల్వే విజిలెన్స్ బృందంచే ఆకస్మిక తనిఖీ, మొదటి,రెండు బృందాలు ప్రయోగశాలలు,కేంద్రాల మధ్య కాలానుగుణంగా మార్చబడతాయి. ఫలితంగా కొన్ని రకాల దుష్ప్రవర్తన/అన్యాయమైన మార్గాల్లో పాల్గొనే అనేకమంది అభ్యర్థులు క్రమం తప్పకుండ పట్టుబడుతున్నారు.

**అర్హత ప్రమాణాలు**

అర్హత యొక్క అన్ని ముఖ్యమైన డేటా,కులం,సర్టిఫికేట్ నంబర్,మొబైల్ నంబర్,గుర్తింపు చిహ్నాలు,ఛాయాచిత్రం,సంతకం, పుట్టిన తేదీ, అర్హత స్పష్టంగా నిర్వహించబడి సంగ్రహించబడతాయి. నకిలీ దరఖాస్తులను గుర్తించేందుకు దరఖాస్తులో క్యూఆర్ కోడ్ ఉంటుంది. అభ్యర్థి యొక్క వాస్తవికతను స్థాపించడానికి అడ్మిట్ కార్డులలో బార్ కోడ్ ఉయింది. కంప్యూటర్ ఆధారిత పరీక్షలలో (సిబిఏ), అభ్యర్థులకు వారి ప్రశ్నాపత్రం సమాధాన బుక్‌లెట్‌లతో పాటు సరైన సమాధాన కీలు చూపబడతాయి. ప్రశ్నల ఖచ్చితత్వం, సమాధాన కీలు ఏవైనా ఉంటే వాటికి సంబంధించి అభ్యంతరం వ్యక్తం చేయడానికి కూడా అభ్యర్థులకు అవకాశం ఇవ్వబడుతుంది. ఈ అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని దేశవ్యాప్తంగా డిపార్ట్‌మెంట్ సెలెక్షన్స్‌ను ఆర్‌ఆర్‌బిలకు అప్పగించి సిబిటి విధానంలో రైల్వే డిపార్ట్‌మెంటల్ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించింది.

07-03Pg3exHMNWJQETR.qxd:07-03Pg3exHMNWJQETR.qxd 01/01/01 8:07 AM Page 1



# ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## దేవాదాయ మంత్రి ఆనం

**విజయవాడ,మార్చి 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని దేవాదాయ శాఖ కు సంబందించిన అన్ని ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గురువారం జరిగిన దేవాదాయ శాఖకు సంబంధించి బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రు. ఆలయాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పన, అర్చకులకు పారితోషికాలు, దేవాదాయ ధర్మాదాయ హిందూ మత సంస్థల నిర్వహణకు అర్చక ఇతర ఉద్యోగుల వేతన చెల్లింపులకు బడ్జెట్ కోరడమైనది. ధర్మిక కార్యక్రమాల నిర్వహణ, దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు అన్యక్రాంతం అవ్వకుండా అలాగే పరిపాలన నిర్వహణ కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను మంత్రి సభలో ప్రస్తావించారు. అలాగే పలు నియోజకవర్గాల శాసనసభ్యులు తమ ప్రాంతాల్లోని ఆలయాల అభివృద్ధి, ఆలయ భూముల పరిరక్షణ, దిబీనీ ఫండ్స్ కు సంబందించిన నా అంశాలు, అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రామతీర్థం వంటి అంశాలు పై దేవాదాయ శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రశ్నలు ఉంచగా, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, దేవాలయ ఆదాయ సద్వినియోగం, భక్తులకు మరింత మెరుగైన సేవలందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అలాగే, ఆలయాల పరిపాలనలో పారదర్శకత, ఆధునీకరణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయడం కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న పలు పథకాలను మంత్రి వివరించారు. అలాగే కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి హామీలను దాదాపు 98 శాతం పూర్తి చేసినట్లు మంత్రి అసెంబ్లీలో తెలిపారు.



డిస్కౌంట్ సేల్ కౌంటర్ ను ప్రారంభించిన మంత్రులు సవిత, సంధ్యారాణి

# సచివాలయ ఉద్యోగులకు బంపరాఫర్..

## -మహిళా దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాలపై 50 శాతం డిస్కౌంట్

**విజయవాడ,మార్చి 6 ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల కోసం చేనేత వస్త్రాలను 50 శాతానికి డిస్కౌంట్ సేల్ ప్రారంభమైంది. గురువారం వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్ ఉన్న ఆప్కో షోరూమ్ లో చేనేత వస్త్రాలపై 50 శాతం తగ్గింపు ధరల ప్రత్యేక కౌంటర్ ను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బండారు శ్రావణితో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆప్కో షో రూమ్ లో వస్త్రాల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బండారు శ్రావణి చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు సవిత, గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాల కొనుగోలుపై 50 శాతం మేర డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ డిస్కౌంట్ విక్రయాలను మూడు రోజుల పాటు గురు, శుక్రవారాల సహా ఈ నెల పదో తేదీ సోమవారం సాయంత్రం వరకు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. చేనేత వస్త్రాలను వారానికోసారి ధరించుదామని, నేతన్నలకు అండగా ఉందామని మంత్రి సవిత కోరారు.

# ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న కంటైనర్

## ఇద్దరు మృతి

### పలువురికి గాయాలు

**యర్రగుంట్ల మార్చి 06 ప్రభాతవార్త** మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో ట్రాక్టర్ ను లారీ ఢీకొన్న సంఘటన గురువారం తెల్లవార జామున చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తలారి లక్ష్మీదేవి (52) అక్కడికక్కడే మృతి చందగా, వెంకట ఆంజనేయులు (50) ప్రొద్దుటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు మిగతా ముగ్గురికి గాయాలు అయ్యాయని యర్రగుంట్ల పోలీసులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిలమకూరు నుంచి నిడిజీవ్వి నాపరాయి గనులకు పనులకు పోతుండగా ముద్దనూరు వైపు నుంచి వస్తున్న లారీ అధిక స్పీడుతో వచ్చి ట్రాక్టర్ వెనుక భాగంలో ఢీకొంది. ఢీకొన్న ప్రాంతం నుండి దాదాపు 5 మీటర్ల దూరంలో ఆగిన ట్రాక్టర్. ఈ ప్రమాదంలో తలారి లక్ష్మీదేవి, వెంకట ఆంజనేయులు మృతి చెందగా రోశయ్య, ఓబయ్య, గుర్రప్పలతో పాటు సుబ్బయ్య, బాలయ్య, హరినాథ్, ఓబయ్య, గాయాలు అయినవి. వెంటనే స్థానికులు 108 వాహనం లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూకబ్జా దారులపై చట్టపరంగా కఠినమైన చర్యలు, 22ఎ నుండి ప్రైవేట్ భూముల తొలగింపు

## - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ, మార్చి5, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు, నిజమైన భూయజమానులకు న్యాయం జరగలానే ఉద్దేశంతో 22 ఏ నుండి ప్రయివేట్ భూములను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇందుకోసం గత నెల 17వ తేదీన మెమోను విడుదల చేశామని, నిషేధ ఆస్తుల జాబితా నుండి ప్రయివేట్ భూములను ఎలా తొలగించాలనేది స్పష్టంగా అందులో తెలిపామని చెప్పారు. ఈమేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గురువారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ అలాగే పంచాయతీల్లో గ్రామ కంఠాల్లో ఉండే ప్రయివేట్ వ్యక్తుల ఆస్తులను కూడా నిషేధ జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. దీనికి సంబంధించి 2015లోనే అప్పటి కూటమి ప్రభుత్వం 187 జీవోను ఇచ్చిందని, పంచాయతీలకు చెందిన సామాజిక ఆస్తులు మినహా మిగిలిన ఆస్తులను నిషేధ జాబితా నుండి తొలగిస్తూ ఆ జీవో ఇచ్చారని చెప్పారు. అయితే గత ప్రభుత్వం రీ సర్వే చేసిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 4,157 ఎకరాలను నిషేధ జాబితాలో పెట్టారని, దీని వల్ల సామాన్యులు చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. ఈ నేపథ్యంలో గ్రామ కంఠంలోని ప్రయివేట్ ఆస్తులను పరిశీలించి నిషేధ జాబితా నుండి తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్న వారికి క్రమబద్ధీకరణ చేస్తున్నామని, వీరికి ఏడాదిపాటు సమయం ఇచ్చామని, వీరంతా ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. గత ప్రభుత్వం భూముల రీ సర్వేను ఫార్సుగా మార్చిందని, సరిహద్దు రాళ్లపై, పాస్ పుస్తకాలపైన బొమ్మలు వేసుకోవాలనే కాంక్షతో రీ సర్వేను తప్పుల తడకగా మార్చిందని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం భూయజమానులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో సమగ్రంగా రీసర్వే చేయిస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. గ్రామకంఠంలోని భూములకు కూడా విముక్తి అభ్యంతరం లేని అక్రమిత భూముల క్రమబద్ధీకరణకు ఏడాది పాటు సమయం తీసుకుంటామని ంవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు.

# 2026 ఫిబ్రవరిలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి: నారా భువనేశ్వరి



భవన నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**విజయవాడ,మార్చి 6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 2026 ఫిబ్రవరిలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చంద్రబాబునాయుడు తెలిపారు. భువనేశ్వరి విజయవాడనగరంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ ఏర్పాటుకు గురువారం భూమి పూజ జరిగింది. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో భవన నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శంకుస్థాపన చేశారు. ఏపీలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యకలాపాలను విస్తరించే లక్ష్యంతో ఈ భవన నిర్మాణం చేపట్టారు. జీప్లస్ 5 అంతస్తులతో అధునాతన భవనాన్ని నిర్మించనున్నారు. ఇదే భవనంలో తలసీమియా కేర్ సెంటర్, రక్త నిధి కూడా ఏర్పాటు చేయనున్నారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపట్టాం. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు మాతో చేతులు కలపాలని కోరుతున్నాం. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నాం. నైపుణ్యం, శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య అందిస్తున్నాం. ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ట్రస్ట్ ముందుంటోంది. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నాం. రక్తదానాన్ని ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సిబ్బంది, పెన్షనర్ల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక క్యాంపులు

**గుంతకల్లు రైల్వే,మార్చి 6,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే సిబ్బంది, పెన్షనర్ల సమస్యలను, ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఈ ఏడాదిలో ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నట్లు రైల్వే సిబ్బంది, కార్మిక సంబంధాల విభాగం అధికారవర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే సిబ్బంది, పెన్షనర్ల సమస్యలను, ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా నిర్వహించే ఈ శిబిరాలలో అధికార యంత్రాంగం తమ శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7న ధర్మవరం, 11న అనంతపురం, 21న తిరుపతిలలో ఈ క్యాంపులు నిర్వహిస్తుండగా ఏప్రిల్4న యాద్గీర్, 11న బేతంచర్ల, 25న రాయచూరులలో మే నెలలో 2న రైల్వే కోడూరు, 9న నందలూరు, 30న గుత్తిలలో, జూన్ 6న రేణిగుంట, 13న ఎర్రగుంట్ల, 20న వెంకటగిరిలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. జూలై 4న తాడిపత్రి, 26న పాకాల, ఆగస్టు 4న చిత్తూరు, 29న కడప, సెప్టెంబరు 12న ఆదోని, 26న కదిరి, అక్టోబరు 3న మదనపల్లె, 31న డోన్, నవంబరు 7న గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్, 28న గుత్తి డీజిల్ షెడ్, డిసెంబరు 5న నంద్యాల, 12న కడప, 19న గుతకల్లు యూ యస్ఎఫ్‌డి సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో సమస్యలను, ఫిర్యాదులను పరిష్కరించేందుకు శిబిరాలను ఏర్పాటు చేశారు. కావున ఫిర్యాదుదారులు తమ తమ సమస్యలను వాటికి సంబంధించిన తగు ఆధారాలతో, ధృవీకరణ పత్రాలతో ఆయా ప్రాంతాల వారు ఆయా నిర్ణీత తేదీల్లో నిర్వహించే శిబిరాల్లో తమ తమ ఫిర్యాదులను అందచేయాలని తెలిపారు.

# ఉత్సవర్లకు శాంతి అభిషేకాలు,హోమాలు

**శ్రీకాళహస్తి,మార్చి 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13 రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో చిట్టచివరి ఉత్సవం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లతో పాటు భక్తకన్నప్ప, చండీకేశ్వరుడు, వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి, వినాయకస్వామి విగ్రహాలకు శాంతి అభిషేకాలను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలోని అలంకార మండపంలో భక్తి శ్రద్ధలతో 'శాంతి అభిషేక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఉదయం అలంకార మండపంలో ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో ప్రత్యేక హోమాలను ఏర్పాటు చేసారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా స్వానాధన్‌గురుకుల్ హోమాలను వెలిగించారు. అలంకార గురుకుల్స్ రాజేష్ గురుకుల్, సూరి గురుకుల్ ఉత్సవర్లకు అభిషేకిస్తుండగా స్థానిక సంప్రదాయం మేరకు కలశ స్థాపన గావించారు. తరువాత హోమాలను నిర్వహించారు. ఆలయాధికారులు ఎసి కస్తూరి, ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సేవా కమిటి కి చెందిన చెంచయ్యనాయుడు, విజయకుమార్, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి హాజరు కాగా కార్యక్రమాలను నిర్వహించారు. సాధారణంగా బ్రహ్మోత్సవాలంటే ఎక్కడైనా 10 రోజులు నిర్వహించటం ఆనవాయితి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13 రోజుల పాటు నిర్వహించే సంప్రదాయం అమలులో ఉంది. ఈ నేపథ్యంలో 10 రోజుల ఉత్సవాలు గ్రామోత్సవాలతో మూడు రో జుల ఉత్సవాలు ఆలయంలోపల నిర్వహిస్తారు. ధ్వజావరోహణం తరువాత ఏకాంత సేవ తరువాత చివరగా ఉత్సవర్లకు శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు శాస్త్ర ప్రకారం ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఆలయ అభిషేక ప్రధానర్చాకులు డాక్టర్ స్వామి నాధన్ నిర్వహించారు. ఉత్సవర్లకు షోడషాభిషేకాలు జరిపారు. చివరగా పూర్ణాహుతి కార్యక్రమాలను జరిపారు. తరువాత హాజరైన అతిధులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# విద్యాబోధనలో సమూల మార్పులు

## - విద్యా విభాగంలో ప్రారంభమైన జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి 6,ప్రభాతవార్త :** నేటి ఆధునిక సాంకేతిక యుగంలో బోదనా పద్దతులురూపాంతరం చెందాయని ఏఎన్యూ ఇన్‌చార్జ్ విసి ఆచార్య గంగాధరరావు పేర్కొన్నారు. వర్సిటీలలోని విద్యా విభాగం ఆధ ్వర్యంలో ఎడ్యుకేషనల్ పర్స్పెక్టివ్ అండ్ రోల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేటర్స్ ఇన్ ఇండియా అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారంప్రారంభమైంది,. కార్యక్రమానికి ఆర్ట్ ్స కళాశాల ప్రిన్సిపాల్‌ఆచార్య ఎం. సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న విసి గంగాధరరావు మాట్లాడుతూ బోదనాపద్దతులు నిరంతరం మారుతూనే ఉన్నాయన్నారు. నాటి కాలంలో ఫిజికల్‌గా స్కూలుకు వెళ్ళి పాఠాలు వినే పద్దతి ఉందని నేడుసాంకేతక పరిజా ్ఞనం అభివృద్ధి చెంది బోధనవినే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. కరోనా తర్వాత ఇలాంటి అవకాశాలు పుష్కలంగా రూపాంతరం చెందినట్లు వివరించారు. సమకాలీన ప్రపంచంలో అధ్యాపకుడు నిరంతర విద్యార్థిగా నూతన అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న హైదరాబాదులోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యావిభాగం ఆచార్య వనజ మాట్లాడుతూ ప్రపంచ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జపాన్ దేశం 2017లోనే విద్యా విధానంలో 5.0విధానంలో దూసుకుపోతుందని పేరొ ్కన్నారు. ఇన్‌చారీ ్జ రెక్టార ్ ఆచార ్య కె. రత్నషీలా మణి మాట్లాడుతూ నాణ్యమైన బోదనకు అర్హతగల అద్యాపకలు న్యాయం చేస్తారన్నారు. ఈ సదస్సుకు 80పరిశోధన పత్రాలువచ్చాయని వాటిని పుస్తక రూపవంలో తీసుకొచ్చిరనట్లు వివవరించారు. ప్రముక విద్యావవేత్త గద్దెమంగయ్య మాట్లాడుతూర అభివవృద్ధికి విద్య అనేది మొదటి అడుగ్గా అభివర్ణించారు. నేటికాలంలో ఇంటెలిజెన్స్ డాటా సైన్స్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు ఎన్ని వస్తున్నా కూడా టీచర్ వాల్యూని తగ్గించలేకపోతున్నాయని పేర్కొన్నారు. విద్యావ ్యవస్థ దనార్జనంగా మారకుండా చూడాల్సిన బాధ్యత నేతితరంపై ఉందని వివరించారు. ఈ సదస్సుకు కన్వీనర్లుగా డాక్టర్ ఎం. వసంతరావు, డాక్టర్ రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ సందీప్ వివరించారు. సదస్సులో దేశంలోని పలు కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుంచి సీనియర్ అధ్యాపకులు ఆచార్య కె. సుమలత, ఆచార్య వి. రవి, ఆచార్య పి. ఆడంపాల్, ఆచార్య టి. షారోన్ రాజు, ఆచార్య అశోక్‌కుమార్, ఆచార్య టి. ఇసా ్రయిల్, ఆచార్య పి. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద

REDEMPTION NOTICE

టు:
1. M/s శ్రీ శివ స్టోన్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మేదరమెట్ల శివ నారాయణ, కొండూరు జంక్షన్ మరియు HP పెట్రోల్ పంప్ దగ్గర, కొండూరు గ్రామం, అనకాపల్లి మండలం, ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా. 2. చుండూరి అరుణ, భర్త: హనుమంత రావు, డి.నెం: 37-1-413/41, రామ్‌నగర్, 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-523001. 3. శ్రీ మేదరమెట్ల వెంకటరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం: 37-1-413/R1, రామ్‌నగర్, 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001. 4. శ్రీమతి మణికొండ సుధీర, భర్త: మణికొండ సుధాకర్ రావు, 11-5-413, రెడ్ హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. 5. శ్రీమతి మేదర్లమెట్ల పుష్పావతి, భర్త: వెంకటేశ్వర్లు, డి.నెం: 37-1-413/52, రామ్‌నగర్, 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001. 6. శ్రీమతి కరుసల సుశీల, భర్త: రామాంజనేయులు, యస్.నెం. 13-126, రావినూతల గ్రామం, కొరిసపాడు మండలం, పూర్ణ చంద్ర కళా నిలయం దగ్గర, రావినూతల, ప్రకాశం జిల్లా, ఎ.పి-523213. 7. శ్రీమతి మేదరమెట్ల సుజాత, భర్త: సత్యం, 37-1-408 (4A), భాగ్యనగర్, 2వ లైన్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఎ.పి. 8. సింగవరపు పద్మావతి, భర్త: ఆంజనేయులు, 37-1-413(40), రామ్‌నగర్, 7వ లైన్, భాష్యం స్కూల్ దగ్గర, ఒంగోలు-523001. 9. శ్రీమతి మేదరమెట్ల వెంకట ప్రసాద్, తండ్రి: వెంకటేశ్వర్లు, 37-1-413/52, రామ్‌నగర్, 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఎ.పి. 10. శ్రీ మేదరమెట్ల శివనారాయణ, డి.నెం. 37-1-406 (4A), భాగ్యనగర్, 2వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s శివ స్టోన్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ.8,64,52,288/- (అక్షరాల ఎనిమిది కోట్ల అరవై నాలుగు లక్షల యాభై రెండు వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.12.2018 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.25.10.2019న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 28.02.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.20,82,34,770.56 (అక్షరాల ఇరవై కోట్ల ఎనభై రెండు లక్షల ముప్పై నాలుగు వేల ఏడు వందల డబ్బై రూపాయలు మరియు యాభై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తుల ను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.


తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: ఈ ఆస్తి మేదరమెట్ల సుజాత పేరున గలదు. ఐటెం నెం.1: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4167/1983 గల ఆస్తి: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామపంచాయతీ, గుండ్లపల్లి గ్రామం, ఎస్.నెం: 77/1A, రీ-సబ్ డివిజన్ ఎస్.నెం: 77/1A1C2 నందు ఎ.0.84 సెంట్లు, ఎస్.నెం: 77/1A2A2 నందు ఎ. 0.80 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.1.64 సెంట్లు. ఐటెం నెం.2: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2696/1983 గల ఆస్తి: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామపంచాయతీ, గుండ్లపల్లి గ్రామం, ఎస్.నెం: 77/1B, రీ-సబ్ డివిజన్ ఎస్.నెం: 77/2B2A నందు ఎ. 0.13 సెంట్లు. ఐటెం నెం.3: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1696/1983 గల ఆస్తి: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామపంచాయతీ, గుండ్లపల్లి గ్రామం, ఎస్.నెం: 77/2A, రీ-సబ్ డివిజన్ ఎస్.నెం: 77/2A2 నందు ఎ. 1.18 సెంట్లు, ఎస్.నెం: 78/1A, రీ-సబ్ డివిజన్ ఎస్.నెం: 78/1A1 నందు ఎ. 0.10 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ. 1.28 సెంట్లు. పైన తెలిపిన మూడు ఐటెంలు 1 నుండి 3 కలిపి మొత్తం విస్తీర్ణం ఎ. 3.27 సెంట్లు. (వాస్తవంగా అందుబాటులో ఉన్న విస్తీర్ణం: ఎ. 2-98.64 సెంట్లు). హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి నెం.2: శ్రీమతి మేదరమెట్ల సుజాత, శ్రీ మేదరమెట్ల శివనారాయణ మరియు శ్రీమతి మణికొండ సుధీరకు చెందిన ఆస్తి: ఐటెం నెం.1: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4469/1984 గల ఆస్తి: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామపంచాయతీ, గుండ్లపల్లి గ్రామం, ఎస్.నెం.68/2A లోని ఎ.0-19 1/2 సెంట్లు. ఐటెం నెం.2: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3976/1983 గల ఆస్తి: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామపంచాయతీ, గుండ్లపల్లి గ్రామం, ఎస్.నెం. 68/2A2 లోని 1-29 సెంట్లు. ఐటెం నెం.3: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5677/1982 గల ఆస్తి: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామపంచాయతీ, గుండ్లపల్లి గ్రామం, ఎస్.నెం.68/2B లోని ఎ.0-75 సెంట్లు. పైన తెలిపిన మూడు ఐటెంలు 1 నుండి 3 కలిపి మొత్తం విస్తీర్ణం ఎ. 2.235 సెంట్లు. హద్దులు డీడ్ ప్రకారం.

తేది: 28.02.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# విద్యతోనే మహిళల అభివృద్ధి

## సచివాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



కార్యక్రమంలో పాల్గొన్న మహిళా మంత్రులు

**సచివాలయం, మార్చి 6,ప్రభాతవార్త :** విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆడ బిడ్డల చదువును ప్రోత్సహించాలని రాష్ట్ర మంత్రులు ఎస్. సవిత, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఏపి సెక్రెటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెలగపూడిలోని రాష్ట్రసచివాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మంత్రులు హాజరై ప్రసంగించారు. మహిళలకు, ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు మాట్లా డుతూ మహిళల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందేలా ఎన్నోసంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు అమలుచేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఎలాంటి హామీ లేకుండా రూ. 10లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు.

**- ఆడపిల్లల విద్యను ప్రోత్సహిద్దాం : బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత**


విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆడబిడ్డల విద్యను ప్రోత్సహిద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. సావిత్రిభాయి పూలే ఆశయసాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థికాభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఆడబిడ్డలు ధైర్యంగా ఇంటి నుంచి బయటకెళ్ళేలా కృషి చేదాద్దమని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**- ప్రతి తల్లీ పోలీసే : హోమంత్రి అనిత**

కుటుంబాన్ని నడిపేక్రమంలో ప్రతి తల్లీ పోలిసులా వ్యవహరించాలని రాష్ట్ర హోమంత్రి వంగలపూడి అనిత సూచించారు. ప్రస్తుతమున్న పరిస్థితుల నేపద ్యంలో మగ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మగపిల్లలను నైతిక విలువలతో పెంచుతూనే ఆడబిడ్డలకు స్వేచ్ఛగా, నిర్ణయాలు తీసుకునేలా తీరి ్చదిద్దాలన్నారు.

**- మహిళలే మహారాణులు : మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

ఆడపడుచులకు గౌరవమర్యాదలు పెంచుతూ, మహిళల విద్యకు ప్రాధాన్యమిచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని రాష్ట ్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొనియాడారు. ఆడబిడ్డలను ఆంక్షలతో కాకుండా మగపిల్లలతో సమానంగా పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. ఉద్యోగం చేసే చోట వేధింపులు అవమానాలు ఎదురైతే తక్షణమేన తమక ఉ పిర్యాదు చేస్తే న్యాయం చేస్తామని మంత్రి సంధ్యారాణి అభయమిచ్చారు. వారంలో ఒకరోజు ఇంటిలోనూ, విధుల్లోనూ చేనేత వస్త్రాలు ధరించాలని, చేనేతలకు అండగా నిలవాలంటూ మహిళా ఉద్యోగులను మంత్రి సవిత పిలుపునిచ్చారు. కార్య క్రమంలో సచివాలయ మహిళా ఉదో ్యగినుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. వైదురిదేవి, ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణకుమారి, సెక్రటరీ సుస్మిత, ఇతర సభ్యులు రాజేశ్వరీ, నాగ లలితా దేవి, సునీత, శారదతో పాటు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శింగనమల సమస్యలపై మంత్రి జనార్ధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# మంత్రి జనార్ధనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బండారు శ్రావణిశ్రీ

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. కలిసారు. శింగనమల నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి సమస్య లపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి వినతిపత్రం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేసారు. తన దృష్టికి తీసుకు వచ్చిన రోడ్ల సమస్యలపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు., మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మార్యదపూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి సమస్య లపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చిన మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు. ఇక ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి మంత్రిని కలిసారు.

వార్త


రాపిడిలేనిదే రత్నం ప్రకాశించదు.
అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు
ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.

-రామకృష్ణ పరమహంస

# జీవకారుణ్యస్ఫూర్తి!

సృష్టిలోని సమస్త జీవజాతికి భూమ్మీద బతికే పరిస్థితులున్నాయి. మానవులు జంతువులు తదితర జీవజాలం ఒకే చోట, ఒకే వేదిక మీద బతికే వాతావరణ పరిస్థితులున్నాయి. కానీ మానవాళి ప్రయోజనాలు కాపాడటంలో అడవులపాత్ర చెప్పుకోదగినంత. అందులో వన్యమృగ సంరక్షణ కూడా పెద్ద బాధ్యతే. పర్యావరణ సమతుల్యతకు అడవులే ముఖ్యమని అందరికీ తెలిసిందే. దేశంలో 7.13 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండగా దానిలో 1.97 లక్షల చ.కి.మీ విస్తీర్ణంలో అటవీ భూభాగం మాయమౌతోందని కొందరు ఈ మధ్యనే సుప్రీంకోర్టుకెక్కారు. తమ పరిధిలోని అడవులను గుర్తించే నిపుణుల కమిటీలను ఏర్పాటు చేయడానికి ఆరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఒక నెల రోజుల గడువులోగా మొత్తం కన్సాలిడేటెడ్ జాబితాను రూపొందించాలని సూచించింది. అడవులు, పర్యావరణ సమతుల్యత ప్రస్తుతం చాలా ప్రాణావసరమై ఉంది. అడవుల రక్షణ, వన్యప్రాణి సంరక్షణ, జీవకారుణ్యం ఇవన్నీ ఒక దానికొకటి పెనఇప్పుడు కేంద్రప్రభుత్వం అడవుల వినియోగం, సంరక్షణ కోసం విశేషంగా కృషిచేస్తున్నాయి. వేసుకొని ఉన్న అంశాలు. మానవులెవరైనా ఈ మూడు అంశాల మీద శ్రద్ధచూపాల్సిన అవశ్యకత ఉంది. విచక్షణారహితంగా అడవులను నరుకుతున్నాం. జంతు ఆవాసాలను నాశనం చేస్తున్నాం. వాటికి అవసరమయ్యే నీటి వనరులను కూడా ధ్వసం చేస్తున్నాం. అంటే వాటికి నిలువ నీడ లేకుండా చేస్తున్నాం. అందుకే అడవులను దాటి జంతువులు మానవులు నివసించే మైదాన ప్రాంతాల్లోకి వచ్చేస్తున్నాయి. పులులు, మొసళ్లు, జింకలు, వంటివి మనిషి కంట పడుతున్నాయి. వాటిని హింసించి వెళ్లగొడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జీవకారుణ్యం ఎంతో అవసరమనిపిస్తోంది. ప్రాచీన కాలం నుంచి అడవుల్లో జీవిస్తున్న జంతుజాలాన్ని మైదాన ప్రాంతానికి వచ్చేలా చేస్తున్నామంటే దానికి కారణం మనమే. జంతుజాలం తమ ఉనికిని కాపాడుకోవడంలో పెద్దపోరాటమే చేయాల్సివస్తుంది. కొన్ని సందర్భాలలో అవి గాయపడుతున్నాయి కూడా. కానీ వన్యప్రాణుల సంరక్షణ మృగ్యమే. పర్యావరణ సమతుల్యతను పాటించే విషయంలో పారిశ్రామికవేత్త అనంత అంబానీ బృందం చేస్తున్న కృషిని ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా అభినందించారు. వారు చేసే కృషిని అభినందించేందుకు గుజరాత్‌లోని రిలయన్స్ ఇండస్ట్రీస్ కాంప్లెక్స్‌లో జంతుసంరక్షణ, పునరావాస కేంద్రాన్ని 'వంతారా'ను ప్రధాని మోడీ ప్రారంభించారు. సుమారు మూడువేల ఎకరాల్లో లక్షన్నర జీవులకుపైగా ఉండగా వాటినన్నిటినీ ప్రధాని పలకరించి వచ్చారు. ఏ మాత్రం తీరిక లేని ప్రధాని ప్రత్యేకించి వన్యమృగ సంరక్షణ కేంద్రాలకు వస్తున్నారంటే ప్రజల్లో జీవకారుణ్యం పట్ల ఆసక్తి కల్పించాలన్నదే లక్ష్యం. 'వంతారా'లో అంతరించిపోయే దశలో ఉన్న జంతువులకు ఆశ్రయం దొరుకుతోంది. చింపాంజీలు, జీబ్రాల నడుమ సన్నిహితంగా మోడీ కలియతిరిగారు. జిరాఫీకి ఖడ్గమృగానికి ఆహారం తినిపించారు. చిరుతపులి పిల్లలకు సీసాలో పాలు పట్టించారు. పలకరించారు కూడా. జంతువుల చికిత్స, సంరక్షణ, పునరావాసం కోసం ఎన్నో వసతులు అక్కడ ఏర్పాటు అయ్యాయి. ప్రత్యేకించి 'వంతారా'లో వైల్డ్‌లైఫ్ హాస్పిటల్‌కు ఎంఆర్‌ఐ, సిటీస్కాన్, ఐసియు వంటి వసతులు కూడా ఏర్పాటు చేశారు. వైల్డ్ లైఫ్ అనస్థీ షియా, నెప్రాలజీ, కార్డియాలజీ, ఎండోస్కోప్, జెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ వంటి విభాగాలు ఏర్పాటు చేయడం చూస్తే మానవ వైద్యావసరాలకు ఉన్నన్ని వైద్య చికిత్స సౌకర్యాలు జంతువుల కోసం ఏర్పాటు చేయడం విశేషం. జంతువులకోసం ఇలాంటి సౌకర్యాలు దేశంలో మరెక్కడా లేవు. వేర్వేరు ప్రదేశాల్లో వేర్వేరు వసతులుండొచ్చు. కానీ ఇన్ని వైద్య విభాగాలు ఒకేచోట లభించడమంటే విశేషంగా భావించాల్సిందే. ఒరంగటూన్‌ను మోడీ ఆత్మీయంగా హత్తుకున్నారు. ఎంఆర్‌ఐ గదిలో అసియాటిక్ సింహానికి ఎంఆర్‌ఐ చికిత్స ఆపరేషన్ థియేటర్‌లో చిరుతపులి గాయానికి చేస్తున్న శస్త్ర చికిత్స, నీటి గుర్రాలు, మొసళ్ల క్షేత్ర సందర్శన ఇవన్నీ చూస్తుంటే జీవకారుణ్య క్షేత్రంలో పర్యటించిన అనుభూతిని పొందుతూ మోడీ 'వంతారా' చుట్టూ కలియతిరిగారు. రెండు తలలపాము, భారీ కొండ చిలువ, రెండు తలల తాబేలు, కొమ్ముల జింక, చిరుత కూనలు, సీల్ వంటి జంతువులతో ఆడుకుంటూ మోడీ ఆత్మీయ పలకరింపులతో పర్యటించారు. గాయపడిన ఏనుగులకు చికిత్సచేసే అతిపెద్ద ఆసుపత్రి ఇక్కడే ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఏనుగుల ఆసుపత్రి ఇది. ప్రమాదాల్లో గాయపడిన, వేటగాళ్ల బారిన పడిన జంతువులు కూడా ఇక్కడ రక్షణ పొందుతున్నాయి. వీటన్నిటినీ గురించిప్రధాని పేరుపేరున అడిగి తెలుసుకున్నారు. యాసిడ్ దాడికి గురై గాయపడిన గజరాజుకు కూడా ఇదే ప్రాంగణంలో వైద్యపరీక్షలు, చికిత్స కూడా జరుగుతోంది. ఇదే సందర్భంగా జీవకారుణ్యంలేని మానవులుండరాదని వన్యప్రాణుల పట్ల బాధ్యతారాహిత్యానికి ఇకనైనా ముగింపు పలకాలని జంతువుల పట్ల ప్రతి ఒక్కరు జీవరాశుల పట్ల దయతో మెలగాలని మోడీ కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద వన్యప్రాణి సంరక్షణ పునరావాస కేంద్రంగా ఉన్న 'వంతారా' జీవకారుణ్యానికి విశేషమైనస్థానం. నిపుణుల సంరక్షణలో అరుదైన అంతరించిపోతున్న జాతులనుకాపాడేందుకు కంకణం కట్టుకున్నారు. ఏనుగులు త్వరగా కోలుకొనేందుకు వీలుగా హైడ్రోథెరపీ కూడా అందులో ఉంది. ప్రతిపక్షంలోనూ ప్రతి జంతువుతోనూ మోడీ ఫొటోలు తీసుకోవడం విశేషం. జీవకారుణ్యం పట్ల ప్రధాని స్ఫూర్తిదాయక పర్యటన జనంలోకి విస్తృతంగా వెళ్తోంది.

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

సంతోషాన్ని ఇచ్చేది సంపద, లేదా వైభవం కాదు. ప్రశాంతమైన మనసు వృత్తి మాత్రమే.



థామస్ జెఫర్సన్

# ప్రజావాక్కు



## అతివేగం అనర్థదాయకం

అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం ఇలా ఎన్నో ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. సీసీటీవీ కెమెరాలు, ఇంటర్నెట్ అందుబాటులోకివచ్చిన తర్వాత ఇలాంటి ప్రమాదాలకు సంబంధించిన ఎన్నో వీడియోలు సోషల్‌మీడియాలో వేదికగా వైరల్ అవుతున్నాయి. అయినా ప్రజలలో మార్పు రావడం లేదు. ఈ మధ్య కాలంలో యువత బైక్‌లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అతి వేగంఅనర్థదాయకం వంటిబోర్డులను రాష్ట్ర రవాణా శాఖ వారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగంతో తమ మోటార్ బైక్‌లను నడుపుతూ పలు ప్రమాదాలకు కారణమవుతున్నారు.

-కె.రామారావు, నల్గొండజిల్లా

## ప్రైవేట్‌బాట పడుతున్న విద్యాసంస్థలు

ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేట్ బాటపట్టించడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగాఅడుగులు ముందుకు వేస్తుండడంబాధాకరం. సర్కారుపాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో ప్రమాణాలు క్షీణించేలా చేసి వాటిలో చదువుతున్న పిల్లలను ప్రైవేట్‌బాట పట్టించడమే ధ్యేయంగా ప్రణాళిక రూపొందించి అమలుచేస్తోంది. ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాల్సిందిపోయి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కొత్తగా దాదాపు 80 ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల ఏర్పాటుకు అనుమతులివ్వడం విద్యను ప్రైవేట్ బాట పట్టించడమే ప్రభుత్వ లక్ష్యంగా వుంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళంజిల్లా

## ట్రంప్ చేతిలో చిన్నదేశాలు

అమెరికా గ్రేట్ అగైన్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ తన విధాన నిర్ణయాలతో అమెరికాకు ఉన్న నాయకత్వ స్థానాన్ని పక్కకు తప్పించేట్టు ఉన్నారు. కంచెలతో అల్పాదాయా దేశాలను తన గుప్పిట్లో పెట్టుకోవాలి అని చూడడం ఎంత వరకు సమంజసం. ఇప్పుడు ఒక్కటి మాత్రం స్పష్టంయూరప్ తన ప్రాభవాన్ని కోల్పోతున్నది. ఎందుకని భారత్‌లాంటి దేశాలను ఇవ్వాళ ప్రపంచ విదేశాంగవిధానాలను ప్రభావితం చేస్తున్నాయ్‌మరి. ఇకపోతే ఇండో పసిఫిక్‌గా మారడమే దీనికి పెద్ద నిదర్శనం.

- భారత అవినాష్, జనగామ

## బాధ్యతను విస్మరించకూడదు

ప్రతిపక్ష నాయకులు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరైచర్చలోపాల్గొనాలి. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభ దృష్టికి తీసుకురావాలి. సభలో ఎలా నడుచుకోవాలో తమ పార్టీ సభ్యులకే దిశానిర్దేశం చేయాలి. సభవెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూ వారి సాధక బాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి. అంతేకాని అధికారం పోగానే డీలా పడిపోయి శాసనసభ మొహం చూడకుండా ప్రజలను పట్టించుకోకుండా ఒక్కమాట మాట్లాడకుండా మౌనంగా ఉండకూడదు. గతంలో ముఖ్య మంత్రులుగా పనిచేసిన వారెవ్వరు ఇలా లేరు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర అసెంబ్లీకి ఎమ్.ఎల్.ఎ.గా ఎన్నికైన తరువాత సెషన్సు జరుగుతున్నంత కాలం హజరుఅవ్వాలి. వీరికి అత్యధిక జీతాలు ప్రజల సొమ్ము నుండి చెల్లింపబడుతున్నాయని తెలుసుకోవాలి. నియోజకవర్గ సమస్యలను సభకు నివేదించి పరిష్కారాలను సూచించాలి. అంతేకాని సభకు హాజరుకాకుండా బయటనుండి విమర్శలు చేయడం సబబు కాదు. ఏవో కొన్నివిపత్కర పరిస్థితులలో హాజరుకాకపోవచ్చు. అది వేరేసంగతి. తెలంగాణాలో ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమకు అసెంబ్లీలకు హాజరు అవడం ఇష్టంలేని యెడలరాజీ నామాలు చేసి మరొకరికి అవకాశం యివ్వడం శ్రేయస్కరం. ఇదే పద్ధతిని పార్లమెంటులో కూడా అనుసరించాలి. పూర్తిగా హాజరు కాని పక్షంలో ఏ చర్యలు తీసుకోవాలో చట్టం, ఏం చెబుతోందో ఆపని చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అసంతృప్తి తగదు

మానవ జీవితం మొత్తం తీవ్ర అసంతృప్తితో నిండిపోతుంది. ఉన్నది చాలదు. లేనిది ఏదో కావాలి. అన్నట్టు అనవసరమైన వాటికోసం ఎగబడుతుంటారు. మనకు లేనందుకు కొంత పక్కవాడికి ఉన్నందుకు మరికొంత అసంతృప్తి. క్రమేణా ఈ అసంతృప్తి ఒత్తిడిలోకి మారిపోతుంది. దాని వల్ల కోపం చిరాకు అసహనం మొదలైన దుర్గుణాలకు దారితీస్తాయి. పరిగెత్తి పాలు తాగే బదులు.. అనేది నాటితృప్తికి నిర్వచనం. కానీ నేడు పరుగులుతిస్తూ తినే స్థాయికి చేరుకున్నాం. అయినా ఇంకా ఏదో తక్కువయిందని అసంతృప్తి. ఇంకా ఏదో తెలియని వెలితి.

-ఎస్. అశోక్, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గ్లోబల్ వార్మింగ్‌పై చైతన్యం అవసరం

**పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన విధంగా మనం గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్‌కి పరిమితం చేయాలి. శిలాజ ఇంధనాలతో నడిచే వాహనాల స్థానంలో బ్యాటరీ వాహనాలను వాడాలి. ఇందుకు ప్రజలను ప్రోత్సహించాలి. సోలార్,గాలి మరలు నుపయోగించి విద్యుత్తును తయారు చేసుకోవాలి. గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. వ్యవసాయరంగంలో రసాయన ఎరువులు బదులుగా బయో ఫెర్టిలైజార్స్ వాడాలి. వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యం కారకాలను గుర్తించి వాటిని ఆపేప్రయత్నాలు కొనసాగించా లి. కార్బన్ పన్నులను పెంచాలి. ఎక్కువ సంఖ్యలో మొక్క లను నాటాలి. ప్లాస్టిక్లకు ప్రత్యామ్నాయాలు వెతకాలి. అవసరం మేరకే ఇంట్లోవిద్యుత్తును వాడాలి. అధికంగా ఎసిలు వాడకూడదు. వ్యక్తిగత వాహనాలకు బదులుగా పబ్లిక్ ట్రాన్స్పోర్టు వినియోగించాలి.**

డి జె మోహన రావు

మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు దక్షిణ ద్వీపకల్పంలోని ఉత్తర ప్రాంతాలు, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. 1901 తర్వాత అత్యంత వెచ్చని సంవత్సరంగా 2024ని భారత వాతావరణ శాఖ నిర్ధారించింది. ఐఎండి సమాచారం మేరకు గత 124 సంవత్సరాలలో ఈ ఫిబ్రవరి అత్యంత వేడిని నమోదుచేసింది. సగటు ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ. మొదటిసారిగా దేశవ్యాప్తంగా సగటు కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యంత వెచ్చని నెల. సగటు గరిష్ట ఉష్ణోగ్రత పరంగా ఫిబ్రవరి 2025 రెండవ అత్యంత ఉష్ణోగ్రత నెలగా మారింది. మార్చి నెలలో నెలవారీ గరిష్ట ఉష్ణోగ్రతలు దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉండొచ్చని కొన్ని దక్షిణ ప్రాంతాలలో తప్ప సాధారణం కంటే తక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని, ఈ కాలంలో వాయువ్య భారత దేశం, దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాలు తప్ప దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ నెలవారీ కనిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉండొచ్చని, ఇక్కడ సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశులు ఉనికి ఎలా ఉంటుందో, ఏమో అనే సందేహం కలుగుక మానదు. వీటికి ఎన్నోకారణాలు ఉండవచ్చు. కానీ కారకుడు మాత్రం వంద శాతం మనిషే! మనిషి సుఖం కోసం పర్యావరణాన్ని కాలుష్యంచేసి ప్రకృతి పట్ల తీసుకొన్న అనాలోచిత చర్యల ఫలితమే ఈవిపత్తులు. ఇటువంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సివస్తుందని ఎప్పటి నుండో శాస్త్రవేత్తలు మొత్తుకుంటున్నారు. కర్ణుడు చావుకి కోటి కారణాలు అన్నట్లు ఈ భూతాపానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానమైంది అన్ని రకాల కాలుష్యాలు అన్నది కాదనలేనివాస్తవం. ధరణికి ఈగతి పట్టడానికి అగ్రదేశాల ఆగడాలే కారణం. ఎలా అంటారా ఆయా దేశాలు వాతావరణానికి చేస్తున్న హానే ఎక్కువ. పారిశ్రామికీకరణ రాకతో భూఉష్ణోగ్రతలు వేగంగా పెరిగాయి. కర్మాగారాల నుండి వెలువడే హానికరమైన ఉద్గారాలు భూతాపాన్ని పెంచుతాయి. మానవ,సహజ కారకాలు రెండూ భూమివాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. భూమి వేడెక్కడాన్ని భూతాపం లేదా గ్లోబల్ వార్మింగ్ అంటారు. దీనికి కారణం వాతావరణంలో పెరుగు తున్న గ్రీన్హౌస్ వాయువులే! వాతావరణంలో వేడినిబంధించే వాయువులను గ్రీన్‌హౌస్ వాయువులు అంటారు. పగటిపూట సూర్యుడు భూవాతావరణాన్ని వేడిచేస్తాడు. రాత్రి సమయంలో భూమి చల్లబడినప్పుడు వేడితిరిగి వాతావర ణంలోకి ప్రసరిస్తుంది. ఈ ప్రక్రియలో భూ వాతావరణం లోని గ్రీన్హౌస్ వాయువుల ద్వారా వేడిని గ్రహించబడుతుంది. ఇది భూమి ఉపరితలం వేడెక్కేలా చేస్తుంది. సూర్యుని నుండి ఉష్ణశక్తి భూమికి చేరినప్పుడు భూమి ఈ శక్తిలో కొంత భాగాన్ని గ్రహిస్తుంది. మిగిలిన భాగాన్ని వేడిగా అంతరిక్షంలోకి ప్రసరిస్తుంది. భూమి ఉపరితల ఉష్ణోగ్రత ఇన్కమింగ్, అవుట్గోయింగ్ శక్తి మధ్య ఈ సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. శక్తి సమతుల్యతలో మార్పు భూమి సగటు ఉష్ణోగ్రత వెచ్చగా లేదా చల్లగా మారుతుంది. ఇది దిగువ వాతావరణంలో భూమి పైన, మహా సముద్రాలలో అనేక ఇతర మార్పులకు దారితీస్తుంది. కార్బన్డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్, ఫ్లోరినేటెడ్లను గ్రీన్హౌస్ వాయువుల నంటారు. మానవ



కార్యకలాపాల కారణంగా పారిశ్రామిక విప్లవం నుండి కీలకమైన గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్ర తలు పెరిగాయి. కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ సాంద్రతలు గత ఎనిమిది లక్షల సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు భూమి వాతావరణంలో అధి కంగా ఉన్నాయి. పారిశ్రామిక పూర్వ కాలంలో ఉష్ణోగ్రతతో పోలిస్తే 'రెండు డిగ్రీలసెల్సియస్ పెరుగుదల సహజ పర్యావరణం, మానవ ఆరోగ్య శ్రేయస్సు పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపడంతోపాటు వాతావరణంలో ప్రమాదకరమైన మార్పులు సంభవించే ప్రమాదంఉంది. ఈ కారణాన ఉష్ణోగ్రత పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలని అంతర్జాతీయంగా నిర్ణయించడంజరిగింది. మాన వ ప్రేరిత భూతాపం ప్రస్తుతం దశాబ్దానికి 0.2 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోంది. ఏడాదికి సుమారు 30 బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను వాతావరణంలోకి విడుదలవుతుంది. పారిశ్రామిక పూర్వకాలం నుండి ప్రస్తు తానికి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువుల సాంద్రతలు వరుసగా 48శాతం, 250 శాతం, 20 శాతం ఎక్కువగా ఉన్నాయి. ఈ వాయువులు వరుసగా 18వ శతాబ్దం నుండి దాదాపు 280 పార్ట్స్‌పర్ మిలియన్ (పిపియం) నుండి 414 పిపియంకి, 722పార్ట్స్ పర్ బిలియన్( పిపిబి )నుండి 1867 పిపిబికి, 270 పిపిబి నుండి 332 పిపిబికి పెరిగాయి. బొగ్గు, చమురు, శిలాజ ఇంధనాలను కాల్చడంవలన కార్బన్డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్లు, ఆవులు, గొర్రెలు తమ ఆహారాన్ని జీర్ణం చేసేటప్పుడు మీథేన్, నైట్రోజన్ ఎరువులు నైట్రస్ ఆక్సైడ్లును, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్ల నుండి క్లోరోఫ్లోరో కార్బన్లు, ఫోమింగ్ ఏజెంట్లు, మంటలు ఆర్పే యంత్రాలు, ద్రావకాలు, పురుగుమందులు, ప్రోపోలెంటలు నుండి క్లోరోఫ్లోరో కార్బన్‌లు, హైడ్రో క్లోరోఫ్లోరో కార్బన్‌లు, హైడ్రో ఫ్లోరో కార్బన్‌లు,పెర్ఫ్లోరోకార్బన్‌లు, సల్ఫర్ హెక్సా ఫ్లోరైడ్‌లు వంటి ఎఫ్‌గ్యాస్లు కారణమవుతున్నాయి. అటవీ నిర్మూలన, వాహనాల అధిక వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ కార్యకలాపాలు గ్లోబల్ వార్మింగ్కు కారణాలు. సూర్యునిహానికరమైన రేడియేషన్ల నుండి భూఉపరితలాన్ని రక్షించడానికి ఓజోన్ పొర బాధ్యత వహిస్తుంది. కానీఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్‌లనుండి విడుదలయ్యే క్లోరోఫ్లోరో కార్బన్లుఓజోన్ పొర క్షీణతకు కారణమై సూర్యునినుండి వచ్చే అతి నీలలోహిత కిరణాలు భూమిని చేరి తద్వారా భూమి ఉష్ణోగ్రత పెరుగుతుంది. వాతావరణంలోని ఏరోసోల్స్ వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. ఏరోసోల్‌లు చాలా చిన్నవిగా ఉండే సూక్ష్మ (ఘన లేదా ద్రవ) కణాలు. ఇవి పెద్దకణాల వలె త్వరగా ఉపరితలంపై పడకుండా రోజుల నుండి వారాల వరకు గాలిలో ఉండిపోతాయి. సూర్యరశ్మిని ప్రతిబింబించే ఏరోసోల్‌లు, అగ్నిపర్వత విస్ఫోటనాల నుండి కణాలు, బొగ్గును కాల్చడం నుండి వెలువడే సల్ఫర్ ఉద్గారాలు వంటివి శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. నలుపు కార్బన్ (మసిలో ఒక భాగం) వంటి సూర్యరశ్మిని గ్రహించేవి వార్మింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ అనేది జాతీయ అంతర్జాతీయ వాతావరణ రాజకీయాలలో పారదర్శకతను ప్రారంభించడానికి ఒక సాధనం. ఇటీవల విడుదల చేసిన క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (సిసిపిఐ) 2024లో మనదేశం 7వ స్థానంలో ఉంది. గత యేడాది 8వ స్థానంలో ఉండేది. డెన్మార్క్, ఎస్టోనియా, ఫిలిప్పీన్స్ దేశాలు వరుసగా 4వ, 5వ, 6వ స్థానాలలో నిలిచాయి. మొదటి మూడుస్థానాలు ఏ దేశానికీ కేటాయించలేదు. సిసిపిఐ యూరోపియన్ యూనియన్తో కలిపి 64 దేశాలకు ర్యాంకింగ్ ఇస్తుంది. పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన విధంగా మనం గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్‌కి పరిమితం చేయాలి. శిలాజ ఇంధనాలతో నడిచే వాహనాల స్థానంలో బ్యాటరీ వాహనాలను వాడాలి. ఇందుకు ప్రజలను ప్రోత్సహించాలి. సోలార్,గాలి మరలు నుపయోగించి విద్యుత్తును తయారు చేసుకోవాలి. గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. వ్యవసాయరంగంలో రసాయన ఎరువులు బదులుగా బయో ఫెర్టిలైజార్స్ వాడాలి. వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యం కారకాలను గుర్తించి వాటిని ఆపేప్రయత్నాలు కొనసాగించాలి. కార్బన్ పన్నులను పెంచాలి. ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటాలి. ప్లాస్టిక్లకు ప్రత్యామ్నాయాలు వెతకాలి. అవసరం మేరకే ఇంట్లోవిద్యుత్తును వాడాలి. అధికంగా ఎసిలు వాడకూడదు. వ్యక్తిగత వాహనాలకు బదులుగా పబ్లిక్ ట్రాన్స్పోర్టు వినియోగించాలి. అత్యవసరం అయితేనే విమానాల్లో ప్రయాణించాలి. ప్రజలందరికీ గ్లోబల్ వార్మింగ్ గురించి చైతన్య పరచాలి. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి. ●

# సామాజిక న్యాయంతోనే సంతులిత అభివృద్ధి

నేదునూరి కనకయ్య

ప్రపంచీకరణతో ఆర్థిక వ్యవస్థలో అనేక సంక్షోభాలు తలెత్తాయి. పాక్షిక నిరుద్యోగం ప్రచన్న నిరుద్యోగిత, అల్ప నిరుద్యోగిత, ఆదాయాల్లో కోతలు అసమానతలు ఏర్పడ్డాయి. సామాజిక ఆర్థిక అసమానతలు వివిధ రూపాల్లో పెరిగాయి. సుమారు 4కోట్ల యువతకు స్త్రీలకు ఎలాంటి ఉపాధి అవకాశాలులేవు. కరోనా మహమ్మారికి ఆర్థిక వ్యవస్థ కుదేలై పరిశ్రమలు మూతపడ్డాయని అనేక అధ్యయనాల్లో వెల్లడైంది. యువతకు పనిలేకపోవడంవల్ల తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో అంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 2019లో 7675ఆత్మహత్యలు చేసుకోగా 2021నాటికి ఈసంఖ్య 8058కి పెరిగింది. ఉపాధి లేక ఉన్న ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యువశక్తి నిర్వీర్యమై మార్కెట్లో ఉత్పాదక వనరుల కొరత ఏర్పడి ఆర్థికవ్యవస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత తగ్గి జాతీయ ఉత్పత్తి ఆదాయం తగ్గే ప్రమాదం వుంది. దేశంలో నిరుద్యోగంతో పాటు బాలకార్మికవ్యవస్థ పెరిగిపోతుంది. బాలల చేత భిక్షాటన వెట్టిచాకిరీ బలవంతపు శ్రమదోపిడి పెరిగింది. ప్రజలకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లి అల్పకొనుగోలు శక్తితో కొట్టుమిట్టాడుతున్నారు. శాశ్వత ఉపాధి అవకాశాలు కరువైనాయి. జనాభాలో అత్యధిక శాతం మందికి సరిపడే సామాజిక భద్రతలేదు. సగానికిపైగా జనాభా అనేక రూపాల్లో వివక్షతకు గురిఅవుతున్నారు. ఆర్థికవ్యవస్థలో జరిగిన అసమాన వృద్ధి ఉపాధి రహితవృద్ధి స్త్రీపురుషుల మధ్య అసమానతలను తగ్గించలేకపోయింది. యాంత్రీకరణ( మెకనైజేషన్)పెరటంవల్ల ఉపాధి అవకాశాలు తగ్గాయి. శాశ్వత ఉద్యోగాల స్థానంలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు పెరిగిపోతున్నారు. ధరలు పెరిగిన స్థాయిలో వేతనాలు పెరగడం లేదు. ధరల పెరుగుదల సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపడంవల్ల వారి కొనుగోలుశక్తి క్షీణిస్తుంది. అల్పపౌష్టికాహారం, అనారోగ్యం,ఆకలి నిరుద్యోగంతో పాటు కార్మికుల జీవనప్రమాణాలు తగ్గుతున్నాయి. సామాజిక న్యాయం కోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలోసద్వినియోగమయ్యేట్లు చర్యలుతీసుకోవాలి. మన దేశంలో 14సం"రాల పిల్లలకు నిర్బంధ ఉచిత విద్యచట్టాన్ని అమలు చెయ్యాలి. మహిళా యువజన, దళిత మైనారిటీ, వర్గాల సంక్షేమంకోసం ప్రవేశపెట్టిన చట్టాలు చుట్టబండలైనాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో చట్టాలను అమలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించింది. నిర్బంధ ఉచిత విద్య అందిస్తే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలింపబడి సామాజిక న్యాయం జరుగుతుంది. ఈ దిశగా ఆశించిన మేరకు చర్యలులేవు. దేశంలోని యూని వర్సిటీల్లో విద్యాసంస్థల్లో అరాచక శక్తుల స్వైర విహారం, ఘర్షణలు అలజడులు, దాడులు నిత్యకృత్యమైనాయి. దేశంలో 2014లో దళితుల మీద దాదాపు 43వేల దాడులు జరిగాయి. దళిత బహుజనుల సామాజిక ఆర్థిక పరిస్థితులు హీనంగా ఉన్నాయి. భారతదేశంలో రాజ్యాంగం మార్చాలన్న వాదనలు వినిపిస్తున్నాయి. కానీ ఇదిసరికాదు. సవరణలు ఇప్పటికే జరిగాయి. రాజ్యాంగం మార్చాలనడం మూర్ఖత్వం. అసలు ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా పాలిస్తే భారతదేశం ఇప్పటికే ప్రపంచస్థాయి అభివృద్ధిలో ప్రథమస్థానంలో ఉండేది. ప్రస్తుతం రాజ్యాంగం ప్రమాదంలో వుంది. అసమాన వేతనాల వ్యవస్థ అమలులో వుండడం శ్రమ దోపిడి, శ్రమకు తగినప్రతిఫలం లేకపోవడంవల్ల తీవ్ర అసమానతలు రాజ్యమేలుతున్నాయి. వ్యవసాయరంగం అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు స్థిర ఆదా యాలు లేనిస్థితినెలకొన్నది. సామాన్యుని ఆర్థిక సాధికారిత, యువజన సాధికారిత, మహిళలపట్ల గౌరవం మహిళా సాధికారిత మహిళా కార్మికుల హక్కులరక్షణ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి. సామాజిక అంతరాలు తగ్గించ డం కొనుగోలుశక్తిని పెంచడం, చిన్నమధ్యతరహా పరిశ్రమల స్థాపన నిర్వహణతో యువతకు మహిళలకు సముచితమైన ఉపాధిని కల్పించడం. సామాజికసంప్రదింపుల సంస్కృతి నెలకొల్పేందుకు న్యాయమైన సమతుల్యమైన విధానాలను రూపొందించాలి. సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా జరిగే పోరాటాలను ఉధృతంచేయాలి. ప్రపంచీకరణ తోఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ఉపాధి అవకాశాలను కల్పించాలి. అందరికీ సామాజిక న్యాయం అందించే కృషి జరిగినపుడు మాత్రమే ఆర్థికవ్యవస్థలో సంతులిత సమానాభివృద్ధి సాధ్యమై రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయం లక్ష్యం నెరవేరుతుంది. ●

# త్రిభాషా సూత్రం..కేంద్రంతో 'తమిళ' రగడ

కిరణ్ ఫిషర్

భారతదేశమంటేనే భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం. వివిధరకాల ఆచారాలు, సంప్రదాయాలు,సంస్కృతులు, ఉన్నా పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న భాషా ప్రయుక్తరాష్ట్రాలకు కూడా అంతే ప్రాధాన్యతఉంది. తాజాగా దేశంలో భాష యుద్ధం మొదలయ్యింది. జాతీయ విద్యా విధానం 2020లో త్రిభాష సూత్రాన్ని తీసుకువచ్చింది. అయితే హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో హిందీ ఇంగ్లీష్ మరల వేరే సౌత్ రీజినల్ భాష నేర్చుకోవాలి. అదేవిధంగా నాన్ హిందీ రాష్ట్రాల్లో కూడా ప్రథమ భాషగా మాతృ భాష రెండో భాషగా ఇంగ్లీష్, మూడో భాషగా తప్పకుండా 'హిందీ' నేర్చుకోవాలన్నది నిబంధన. హిందీ భాష మేము నేర్చుకోము, మీరు బలవంతంగా హిందీని మాపైరుద్దడం సరికాదు అని తమిళపాలకుల వాదన. వాస్తవానికి తమిళనాడులో భాష యుద్ధం ఇప్పుడే మొదలైందికాదు. 1937 లోనే రాజగోపాలా చారి హిందుస్థానీ భాష పెట్టాలని అన్నారు దానికి అప్పట్లోనే 1937-38 జస్టిస్ పెరియార్ రామస్వామి నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అప్పట్లోనే భాషపై తిరుగుబాటు చేపట్టారు. తరువాత కాలంలో 1965 ప్రాంతంలో కూడా మళ్లీ భాషా యుద్ధం తెరపైకి వచ్చింది. అక్కడ ఆగిపోయిన తిరుగుబాటు 1968 వరకు కొనసాగింది. అయితే, అధికార భాషకు సంబంధించిన రూల్స్ 1976లో కేంద్రం తమిళనాడును మినహాయించింది. 1976 రూల్స్ మొత్తం దేశవ్యాప్తంగా అమల్లో ఉంది. అయితే ఇటీవల కాలంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం ద్వారా త్రిభాషా సూత్రాన్ని పక్కాగా అమలు చేయాలని చెప్తుంది. అయితే దీనికి కేంద్ర విద్యామంత్రి కౌంటర్ ఇస్తూ సర్వశిక్ష అభియాన్ పథకం కింద సుమారు 2152 కోట్ల రూపాయలు విడుదల కావా ల్సిన డబ్బులు, నేటి విద్యా విధానంకు లింక్ పెట్టి డబ్బులు ఆపేస్తామని చెప్పారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడగానే, ఒకే నేషన్ ఒకే ఓటు, ఒకే నేషన్ ఒకే భాష, ఒకే నేషన్ ఒకే టాక్స్, ఒకే నేషన్ ఒకే రిలీజియన్, వంటి విధానం చూస్తున్నాం. అంటే ఇవన్నీ గమనిస్తే ఒక రకంగా కేంద్రం రాష్ట్రాల అస్తిత్వాన్ని దెబ్బతీసే యోచనలో ఉన్నట్టు మనకి స్పష్టంగా కనిపిస్తుంది. ఒకే రకంగా హిందీ భాషను




బలవంతంగా రుద్దడం అని మనకు తెలుస్తుంది. అయితే బిజెపి ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో హిందీ భాషను బలవంతంగా రుద్దుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. 2019-20 బడ్జెట్‌లో తమిళనాడు రాష్ట్రంలో కేంద్రీయ విద్యాలయాల్లో హిందీ టీచర్ల కోసం సుమారు 50 కోట్ల రూపాయలు కేటాయించింది, అదే తమిళ భాషకి సున్నా? నాన్ హిందీ రాష్ట్రాల్లో హిందీని ప్రమోట్ చేస్తున్నారు అని తమిళనాడు ప్రభుత్వం కరాఖండిగా తేల్చి చెప్పేసింది. తమిళనాడు అక్షరాస్యత చూస్తే 82 శాతం పైనే ఉంటుంది. జాతీయ అక్షరాస్యత కేవలం 77 శాతం వరకూ ఉంటుంది. ఎంతో మంది మేధావులు, సైంటిస్టులు, న్యాయమూర్తులు, గొప్పగొప్ప వాళ్లు అందరూ మాతృ భాష, ఇంగ్లీష్ నేర్చుకొని వచ్చిన వాళ్లే! నేడు హిందీ మాకు అవసరం లేదు అని తమిళనాడు తేల్చి చెప్పేస్తుంది. స్వాతంత్ర్యం రాక పూర్వమే వాస్తవానికి భాష ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడాలని వాదన ఉండే. అయితే భాషాపరంగా చూస్తే,1956 మొట్టమొదటి సారిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది, తరువాత రోజుల్లో కన్నడ, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, 1960 లో మహారాష్ట్ర నుండి గుజరాత్, 1966 హర్యానా నుండి పంజాబ్‌లు ఏర్పడ్డాయి, మా భాష మా రాష్ట్రం అంటూ పోరాటం చేసి మరి ఏర్పాటు చేసుకున్న రాష్ట్రాలు అవి. అలాంటి భాషపై మరో భాషను రుద్దాలని చూస్తే తిరుగుబాటు చేయడం కొత్తేమీకాదు. వాస్తవానికి దేశం యావత్తు ఒకే భాష ఉండాలన్న హిందీ భాష ఎక్కువగా మాట్లాడే జనం ఉన్నా, జరుగుతుంది ఇదే. హిందీనీ దక్షిణాది రాష్ట్రాలలో కూడా రుద్దాలని చూస్తున్నది కేంద్ర ప్రభుత్వం. అయితే భాష అనేది నేర్చుకునే వారికి ఇచ్చికంగా ఉండాలి. ఉదాహరణకు మన తెలుగు రాష్ట్రంలో చూస్తే హైదరాబాద్‌లో తెలుగువారు కూడా అత్యధికంగా హిందీ మాట్లాడటం మనం చూస్తూ ఉంటాము. బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ నుండి వలస వచ్చి ఇక్కడ స్థిరపడిన కూడా వాళ్ల ద్రావిడ భాషలు అయిన, తెలుగు, తమిళ, మలయాళీ, వంటివి నేర్చుకోరు. కానీ మనంమాత్రం అన్నీ నేర్చుకోవాలి? తెలుగు రాష్ట్రంలో ఉండి కూడా తెలుగు నేర్చుకోరు? తెలుగు రాదు కాబట్టి మనమే హిందీ నేర్చుకొని వాళ్లతో మాట్లాడటం చేస్తున్నాము. నిజానికి బలవంతంగా ఏ భాషను అయినా వేరే వారిపై రుద్దటం సమంజసం కాదు అని చెప్పొచ్చు. అవసరం వస్తే పొరుగు భాష నేర్చుకోవడం పెద్దవిషయం ఏమీ కాదు. నేడు ఆధునిక కాలంలో స్మార్ట్ కాలంలో క్షణాల్లో అన్ని భాషలు నేర్చుకోవచ్చు. ●

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కఠిన చర్యలు తీసుకోండి

**: కమీషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మార్చి 6, (ప్రభాతవార్త)**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన శాఖాధిపతులు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రజారోగ్యం సిబ్బందితో కలిసి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు తీసుకోవడమే కాక పూర్తిగా నిషిధించేటట్లు చర్యలు తీసుకోవాలని, స్పెషల్ ఆఫీసర్లు తమ వార్డు పరిధిలో విస్తృతంగా పర్యటించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మినా, కొనినా, వాడిన వారిపై కఠిన, చట్టపరమైన శిక్షలను విధించాలని, శాఖాధిపతులందరూ పర్యవేక్షించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై కఠినంగా వ్యవహరించాలని, ప్రజలకు, అమ్మేవారికి ప్రచారమాధ్యమాల ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై సమాచారం అందించినా, ఇంకా ప్లాస్టిక్ వినియోగం కనబడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వ్యాపారం చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. షాపుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మితే వాటిని సీజ్ చేసి చట్టరీత్యా భారీ జరిమానా విధించమని, పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని వారికి తెలియపర్చాలన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కోసం పోలీసు సిబ్బందికి శిక్షణ

**విజయవాడ క్రైం, మార్చి 6, (ప్రభాతవార్త)**



సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డిసిపి కెజివి సరిత పర్యవేక్షణలో సిటీ ట్రైనింగ్ సెంటర్ ఏసిపి బి.ఉమామహేశ్వరరెడ్డి వారి సిబ్బందితో కలిసి నగరంలోని పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రతి రోజు ఏఆర్ గ్రౌండ్ లోని సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ అంశాలపై శిక్షణనిచ్చారు. ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు మూడు రోజులపాటు న్యూ క్రిమినల్ లా-2023 ప్రకారం ఇంపార్టెంట్ ఇన్వెస్టిగేషన్ ఎఫ్ఐఆర్ టు ఛార్జిషీటు వరకు తీసుకోవాల్సిన చర్యల గురించి అన్ని పోలీస్ స్టేషన్‌లలోని 65 మంది సిబ్బందికి క్షుణ్ణంగా వివరించున్నారు. శిక్షణ అనంతరం సిబ్బందికి శిక్షణనిచ్చిన అంశంపై పరీక్షను నిర్వహించి శిక్షణ తీసుకున్న సిబ్బంది ఏ విధంగా పరిశీలించి చెందారో గుర్తిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఏసిపీలు కె.లతాకుమారి, ప్రవంతరాయ్‌ల ఆధ్వర్యంలో ఉమెన్ హెల్ప్ డెస్క్ గురించి 39 మంది సిబ్బందికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితు మహిళలతో ఏ విధంగా వ్యవహరించాలి, వారికి ఏ విధంగా సహకరించాలనే విషయంపై శిక్షణిచ్చారు. ఈ నెల 4న ప్రతిసోమవారం సిపి కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుదారులతో ఏ విధంగా వారి సమస్యను చట్ట పరిధిలో త్వరగా పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి 50 మంది సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా అడి ఓమన్ డిసిపి సరిత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి వివిధ కారణాల చేత సిబ్బందికి ఇన్‌సర్వీస్‌లను నిర్వహించలేకపోయామన్నారు. ఇప్పుడు సిపి రాజశేఖరబాబు ప్రత్యేక చొరవ తీసుకొని కమీషనరేట్ పరిధి లోని పోలీసు సిబ్బంది అందరూ పోలీసు విధుల్లో బాగంగా ప్రతి ఒక్క అంశంపై పూర్తి అవగాహన కల్గి ఉండాలని ఈ శిక్షణలను ఇస్తున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ శిక్షణ ఇచ్చే ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని ఏదైనా అనుమానాలుంటే వెంటనే అధికారులనడిగి తెలుసుకొని నివృత్తి చేసుకొని పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులు ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరారు.

## 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా మున్సిపల్ టీచర్స్ భవిష్యత్తు ఏమిటి ?

**- ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు**

**గుంటూరు విద్య, మార్చి 6, (ప్రభాతవార్త)**


1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా మున్సిపల్ టీచర్స్ భవిష్యత్తు ఏమిటి అంటూ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్ల సమస్యపై ఆయన మాట్లాడుతూ ప్రెసిడెంటల్ ఆర్డర్ ప్రకారం మున్సిపల్ కౌన్సిల్‌కి ఉన్న ఉద్యోగ నియామక అధికారం తొలగించబడింది. 1991లో మున్సిపల్ కౌన్సిల్ నివాసం ఉంటున్న అభ్యర్థులకే మున్సిపల్ టీచర్స్ రాత పరీక్షకు అనుమతి ఉంది, ఉండేది. ఆ తర్వాత 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం జిల్లా యూనిట్‌గా డిఎస్సీ రావడం వల్ల మల్టిపుల్ (ఒక జిల్లాలో ఉన్న అనేక మున్సిపల్ కౌన్సిల్స్ అధికారం) కమిటీ నియామకం అధికారం రద్దు జరిగింది. కేవలం డిస్ట్రిక్ట్ కలెక్టర్ చైర్మన్‌గా ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి. అందువల్లనే జిల్లాలో ఎక్కడ అర్హతలున్నా ఉపాధ్యాయ అభ్యర్థి అయిన మున్సిపల్ టీచర్స్ గా నియామకం సాధించారు. అందువల్లనే చాలా మంది పల్లెల నుంచి పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగం సాధించారు. ఇది చట్టబద్దం.

ఒక ఉద్యోగి జిల్లా యూనిట్‌గా నియామకం జరిగితే, అతని పదోన్నతి, బదిలీ కూడా జిల్లా యూనిట్‌గానే జరగాలి. అలా కావాలని కోరడం వల్లనే మున్సిపల్ టీచర్స్ సర్వీసు రూల్స్ 2016లో విడుదల జరిగాయి. కానీ ఆ రోజున మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ లో పనిచేస్తున్న కార్పొరేషన్ టీచర్స్ మోసం చేయడం వల్లనే మనకు 4రకాల సర్వీసు రూల్స్ విడుదల జరిగాయి. అందువల్లనే ఇంకా సర్వీసు రూల్స్ సమస్య జిల్లా యూనిట్‌గా కార్పొరేషన్ కలిపి సర్వీసు రూల్స్ విడుదల చేయాలని డిమాండ్‌తో ఫెడరేషన్ పనిచేస్తుంది. జిల్లా పరిషత్తు ఉపాధ్యాయ సంఘాలకు పనిచేసే మున్సిపల్ ఉపాధ్యాయులు సర్వీసు రూల్స్ వల్ల మున్సిపల్ టీచర్స్ నష్టపోయారని ప్రచారంచేయడం వారి మనుగడ కోసమే తప్ప వాస్తవం కాదు. ఎందుకంటే పల్లెల్లో నివసించే వారికి ఉద్యోగం రావడానికి 1975ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వల్ల అనే విషయం మరువకూడదు. 2000సంవత్సరం వరకు ప్రశాంతంగా జరిగేమున్సిపల్ టీచర్స్ సర్వీసులోకి పల్లెల్లో నుండి రిక్రూట్‌మెంట్ పొందిన డిఎస్సీ 2000 ఉపాధ్యాయులు తమ స్వగ్రామానికి దగ్గరకు బదిలీల్లో వెళ్ళాలనే డిమాండ్ తోనే సర్వీసు రూల్స్ అనే అంశం, తనతోపాటు రిక్రూట్‌మెంట్ కాబడిన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు అనేక రకాల పదోన్నతులు పొందడం, మున్సిపల్ టీచర్స్ పదోన్నతి లేక 24సంవత్సరాల కాలమైన ఆదేశాలేకుండడం వల్ల మున్సిపల్ టీచర్స్ కి ఉన్నత పదోన్నతులు అనే అంశం కూడా ముందుకు వచ్చింది. 2007లో మున్సిపల్ టీచర్స్ కోసం సర్వీసు రూల్స్ జిల్లా పరిషత్తు ఉపాధ్యాయ సంఘాలు, యుఎల్‌టి ప్రాతిపదికన బదిలీలు, పదోన్నతులు అంటూ బుక్‌లెట్స్ కూడా అచ్చు వేయించడం జరిగింది. ఆదేవిధానాన్ని 2016లోకూడా యుఎల్‌టి యూనిట్ అనే అంశంతోనే సర్వీసు రూల్స్ విడుదల జరిగాయి. కానీ 2017, 2018లో స్కూల్ యూనిట్ గానే బదిలీలు జిల్లా యూనిట్‌గా జరిగాయి. ప్రస్తుతం బదిలీల చట్టంలో ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ప్రాతినిధ్యం మేరకు వార్డు లేదా హెబిటేషన్ బదులు స్కూల్ టు స్కూల్ బదిలీలకు ఉన్నతాధికారులు నుంచి సానుకూల స్పందన లభించింది. దీన్ని కూడా చెడగొట్టడానికి కొన్ని జిల్లా పరిషత్ ఉపాధ్యాయ సంఘాలు ప్రాతినిధ్యం చేయడం గమనార్హం. అయినా మేం బానిసలుగాని బ్రతుకుతాం, అంటే మాత్రం ఎవరు ఏం చేయగలరు, జాలి పడటం తప్ప.

ఇప్పటికైనా వక్రీకర్తలను కోల్పోకుండా ఆలోచించండి. పిఎంటిఎఫ్ ఏపి వల్ల పదోన్నతులు పోలేదు. 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వల్ల మారుమూల కుగ్రామంలో ఉన్న మీకు పట్టణంలోఉద్యోగం వచ్చింది. మరల మీరు మీ గ్రామాలకు దగ్గరగా వెళ్ళాలని ఆలోచన, కొందరికి ఉన్నత పదవులుకావాలనే ఆలోచనే సర్వీసు రూల్స్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల ద్వారానే సాధ్యం. మున్సిపల్ టీచర్స్ కి ప్రధానోపాధ్యాయుల తదుపరి పదోన్నతులు రాకుండా చేస్తున్న జిల్లా పరిషత్ ఉపాధ్యాయ సంఘాలకు బానిసత్వం చేసేవారు ఆలోచించుకోండి. మీరు ఎంత దుర్మార్గం చేస్తున్నారో, ఆదేమంటే మేం మా సంఘాలు మీటింగ్‌ల్లో అడుగుతున్నాం అంటారు. ఏం సాధించారు. మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ ఫైల్ ఆఖరుదశకు వచ్చినాక మరలా రాష్ట్రం మొత్తానికి 4రకాల సర్వీసు రూల్స్ ఇంప్లిమెంట్ చేస్తుంటే ఏం చేస్తున్నారు? పిఎంటిఎఫ్ ఏపి ప్రశ్నిస్తున్నది ఏడవడం తప్ప? ఆలోచించండి. 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం మల్టిపుల్ కౌన్సిల్ ఉపసంహరణ జరిగాయి, ఇంకా మల్టిపుల్ సర్వీసు రూల్స్ కూడా ఉపసంహరణ జరగాలి, అందుకోసమే పిఎంటిఎఫ్ ఏపి పోరాడుతుందని సోమరౌతు శ్రీనివాసరావు తెలిపారు.

## కోర్టు భవనాలను పరిశీలించిన జిల్లా జడ్జి

**పొన్నూరు, మార్చి 6, (ప్రభాతవార్త)**



స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు భవనాలను, వసతి గృహాల సముదాయాన్ని జిల్లా జడ్జి వైవిఎస్‌బిజి పార్థసారథి గురువారం సందర్శించి పరిశీలించారు. స్థానిక కోర్టు భవనాలను శిథిలావస్థకు చేరడంతో వాటిని పరిశీలించి నూతన భవనాల నిర్మాణం కోసం ఉన్నతాధికారులకు నివేదించేందుకు ఆయన పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. జడ్జి వెంట స్థానిక కోర్టు సూపరింటెండెంట్ మల్లంపాటి హరిష్‌బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల జయరాజు, న్యాయవాదులు షేక్ బాజిసాహెబ్, మల్లెల ఈరేసు, తదితరులున్నారు.

# అమరావతి వార్త

## భక్తిశ్రద్ధలతో ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవం

**పొన్నూరు, మార్చి 6,(ప్రభాతవార్త**

మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి దేవాలయాలనికి నూతన ధ్వజస్థంభ ప్రతిష్టా మహోత్సవం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. అనువంశిక అర్చకస్వామి గంజాం విజితేంద్ర నేతృత్వంలో అందుకు సంబంధించిన కార్యక్రమాలు జరిగాయి. ప్రతిష్ఠాపనాచార్య అగ్నిహోత్రం వెంకట శేషాచార్యులు యాజ్ఞీకత్వంలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి కార్యక్రమాన్ని వీక్షించారు. శ్రీ స్వామివారు, అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొని ఆశీస్సులు అందుకొన్నారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. గ్రామస్థులు కమిటీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# భూముల రీసర్వేను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్,మార్చి 6,(ప్రభాతవార్త**

గ్రామాల్లో నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం భూములను భూయజమానుల సమక్షంలో రీసర్వే సక్రమంగా చేయాలని తప్పులకు తావులేకుండా భూరికార్డులు రూపొందించేందుకు క్షేత్రస్థాయిలో రెవన్యూ సర్వే అధికారులు చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటీర్మిడియట్ పరీక్షలను, మందపాడు గ్రామంలో పంట పొలాల రీసర్వేను గుంటూరు జివింసి పరిధిలో సచివాలయ ఉద్యోగుల ఇంటింటికి వెళ్ళి నిర్వహిస్తున్న సర్వేలను పరిశీలించారు. సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న విధానం, విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరు కలెక్టర్ పరిశీలించారు. మందపాడు గ్రామంలో జరుగుతున్న రీసర్వేను కలెక్టర్ పరిశీలించారు. భూ రికార్డుల్లో భూ యజమానుల వివరాలుపూర్తిస్థాయిలో నమోదు చేయాలని, భూముల క్లాసిఫికేషన్ యజమానుల పేర్లు అక్షర దోషాలు లేకుండా తప్పులకు అవకాశం లేకుండా నమోదు సమయంలోనే అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం గుంటూరు నగరపాలక సంస్థలో 79వ సచివాలయ పరిధిలో లక్ష్మీనగర్‌లో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ,: హోమ్ టు వర్క్, సిటిజన్ మా ్యపింగ్ మిస్సింగ్ సర్వేలను కలెక్టర్ పరిశీంచారు. శనివారం నాటికి సచివాలయ పరిదిలో సర్వేలన్నీ నూరు శాతం పూర్తయ్యేల అధికారులు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, ఇంటర్మీడియట్ ఆర్ఐఒ జుబేర్, ఏడి ల్యాండ్ రికార్డ్స్ సర్వే పవన్‌కుమార్, మేడికొండూరు తహసీల్ధార్ హరిబాబు, గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సర్వే ఇన్‌స్పెక్టర్ కిషోర్ బాబు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే మల్లికార్జునరావు, మేడికొండూరు మండల సర్వేయర్ కె.సాంబశివరావు, మందపాడు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈవో కె.విజయభాస్కర్‌రెడ్డి, గ్రామవార్డు సచివాలయం సెక్రటరీ శ్రీనివాసులు, డిఎల్‌డిఓవై పిచ్చిరెడ్డి, గ్రామవార్డు సచివాలయ కోఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయుట నిషిద్ధం

**- నగర ప్రజలు సహకరించాలి -కమీషనర్**

**తాడేపల్లి, మార్చి 6, ప్రభాతవార్త**



స్థానిక పారిశుద్య సమస్యల పరిష్కార చర్యల్లో భాగంగా నగరపాలక సంస్థలో మంగళగిరి లోని గాలిగోపురం వద్ద పరిశుభ్రత పరిశీలించిన అనంతరం తాడేపల్లి నగర పాలకసంస్థ కార్యాలయంవద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు, పారిశుద్య కార్మికుల పనితీరు పనివేళలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాడేపల్లి ప్రాంతంలో పర్యటించిన ఆయన మురుగునీటి కాల్వలను గమనించి డ్రెయిన్ ఏర్పాటుకు గాను ప్రాంతాన్ని పరిశీలన చేసి తగుచర్యలు చేపట్టి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. నగరంలో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలూ పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తాడేపల్లిలోని రజక కమ్యూనిటీ హాలును పరిశీలంచి త్వరలో మిగిలిన పనులు కూడా పూర్తి చేసి ఉపయోగంలోకి తెచ్చు విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. అనంతరం నులకపేట నందు గల అన్న క్యాంటిన్‌ను పరిశీలించి పరిశుభ్రత, అల్పాహారం టోకన్ల పంపిణీ తీరును పరిశీలించారు.

## మహిళా భద్రతపై విద్యార్థినులకు అవగాహన

**మాచర్ల, మార్చి 6, ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు పోలీసు స్టేషన్ పట్ల అవగాహన కల్పించారు. మహిళా భద్రత గురించి పట్టణ ఎస్సై సంధ్యారాణి వివరించారు. తల్లిదండ్రులు, టీచర్లు విద్యార్థుల జీవితాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తారని, వారిని గౌరవించాలన్నారు. వారు దండిస్తే విద్యార్థుల క్షేమం కోసమేనన్నారు. పోకిరీగాళ్ల మాటలకు, ఆకర్షణలకు గురై జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు. పోలీసు స్టేషన్లో విధులు నిర్వహించే ఉద్యోగుల పాత్ర, అందుబాటులో ఉండే వస్తువులు, లాకప్ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది, రైటర్ తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా జిల్లా మహిళా ఉద్యోగాల ఆటల పోటీలు

**- ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పి**

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త**



పల్నాడు జిల్లాలో వివిధ ప్రభుత్వా శాఖలలో విధులు నిర్వహించే మహిళ ఉద్యోగులకు గురువారం స్దానిక పోలీస్ పెరెడ్ గ్రౌండ్‌లో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్పీ కె శ్రీనివాసరావులు పోటీలను ప్రారంభించారు. వారు వాలీబాల్‌తో పాటు క్రీడా పోటీలలో పాల్గొన్నారు. కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి వచ్చిన మహిళా ఉద్యోగులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొనటం సంతోషమన్నారు. వాలీబాల్, టెన్నికాయిట్ వంటి వాటితో పాటు మ్యూజికల్ ఛైర్స్, స్పూన్ రన్నింగ్ రేస్, కళ్ల గంతల వంటి సరదా ఆటలు నిర్వహించటం జరిగిందన్నారు. ఆ పోటీలలో విజేతలకు బహుమతులను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అందిస్తామని తెలిపారు. నిత్యం విధులలో బిజీగా ఉండే మహిళా ఉద్యోగులు తమ కోసం సరదాగా ఒక రోజు పోటీలలో గడపటం జరిగిందన్నారు. వేసవిని



దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్నం నుంచి చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహింమన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో క్రీడల పోటీల ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. ఉద్యోగులకు ఎండ నుండి ఉపశమనం కొరకు షామియానాలు, తెల్లని టోపిలు అందించి ప్రోత్సాహం అందించామని కలెక్టర్ అరుణ్ బాబు ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే, డిఆర్‌వో మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాలిఫోర్నియాబాదంతో అసలైన హోలీ వేడుకలు

**విజయవాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కాలిఫోర్నియా బాదంతో అసలైన హోలీ వేడుకలను జరుపుకోవాలని సోహాఆలిఖాన్, శ్రియశరన్, డా గీతికా మిట్టల్ గుప్తా, డా రితికా సమద్దర్, పీలా కృష్ణస్వామి, రోహిణి పాటిల్, డా మధుమిత కృష్ణన్ వంటి ప్రముఖులు పేర్కొన్నారు. సంప్రదాయక స్వీట్లుగా, స్నాక్స్ గా ఏ రూపంలో వాడినా కాలిఫోర్నియా బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, జింక్ తదితర 15 పోషకాలు ఆరోగ్యాన్నందిస్తాయన్నారు.

# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఉత్పత్తులను మరింతగా పెంచాలి

**- జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

**బాపట్ల, మార్చి 6, ప్రభాతవార్త**



సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఉత్పత్తులను మరింతగా పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వార్షిక ప్రణాళికపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటమురళీ మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగం లేకుండా పంటలు సాగు చేయాలని కలెక్టర్ అన్నారు. సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తేనే ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించగలమన్నారు. హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాల కొరతను పూర్తిగా అధిగమించడం సంతోషదాయకమని ఆయన తెలిపారు. తదనంతరం ఎరువులు, పురుగు మందులు వాడకం పెరగడం, నూతన వంగడాలతో ఉత్పత్తుల దిగబడి పెంచినప్పటికీ ప్రజల ఆరోగ్యానికి భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం, రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగంతో క్యాన్సర్ వంటి రోగాలకు ప్రజలు గురవుతున్నారని వివరించారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలంటే సంప్రదాయ వ్యవసాయానికి అనుకూలంగా రైతులు నడుంబిగించాల్సి ఉందని స్పష్టం చేశారు. రైతులే స్వయంగా విత్తనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే జీవామృతం వంటి సేంద్రియ ఎరువులను తయారు చేసుకుని వినియోగించుకోవాలన్నారు. 2025వ సంవత్సరంలో ఒక లక్ష 7 వేల 165 ఎకరాలలో సేంద్రియ పద్ధతిలోనే పంటలు సాగు చేయాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు ప్రకటించారు. 62 వేల 97 మంది రైతులను సేంద్రియ వ్యవసాయ పద్ధతిలోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేయాల్సిన బాద్యత వహించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కొరకు సమన్వయంతో అధికారులు పనిచేయాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. సేంద్రియ వ్యవసాయంపై గ్రామాలలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే కొన్ని పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నట్లు వివరించారు. ఈ సంవత్సరంలో వరి, శనగ, మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, పండ్ల తోటల సాగు విస్తృతంగా వ్యాప్తి చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళా రైతులందరికీ చైతన్య కార్యక్రమాలతో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని 362 గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి, మహిళ రైతులతో చర్చించాలన్నారు. సిఎన్ఎఫ్ కింద పనిచేస్తున్న 385 మంది ఐసిపిఆర్, యూనిట్ ఇన్చార్జిలు, మాస్టర్ ట్రైనర్లను క్షేత్రస్థాయిలోకి పంపాలన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పూర్తిగా తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాటి వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈనెల 30వ తేదీలోగా ఖరీఫ్ వంటల సాగుపై గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సేంద్రియ ఉత్పత్తులను పెంచడమే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలన్నారు. ఇందుకోసం డి ఆర్ డి ఏ అధికారులు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయం కల్పించాలన్నారు. డ్వామా ద్వారా వ్యవసాయ కూలీలను చైతన్య పరచాలన్నారు. ఉద్యాన పంటల వైపు రైతులు మొగ్గు చూపేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పంటలు సాగు సమయంలోనూ, ఎరువుల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించడం, దిగుబడి సమయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాల్సి ఉందన్నారు. పంట చేతికి వచ్చిన తదుపరి రైతులకు మంచి ధర లభించేలా మార్కెట్ సౌకర్యం కల్పించాలని, ఇమార్కెటింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత వ్యక్తులతో రైతులను అనుసంధానించాలన్నారు. అనుబంధ శాఖలంతా సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామకృష్ణ, సేంద్రియ వ్యవసాయం ఏపీ సీఎన్ఎఫ్ డిపిఎం వాణిశ్రీ, అదనపు మోహన్ కుమార్, ఉద్యాన శాఖ ఏడి జెన్నమ్మ, డ్వామా పిడి విజయలక్ష్మి, డిఆర్డిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఆటల పోటీలు

**నరసరావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ఆటల పోటీలను నిర్వహించారు. ఎంపిడివో కృష్ణకుమారి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సం మార్చి 8ని పురస్కరించుకుని పోటీలు జరుగుతున్నట్లు తెలిపారు. మ్యూజికల్ ఛైర్స్, లెమన్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, స్కిక్కిరింగ్, పింకీ పాంకీ తదితర ఆటలను నిర్వహించటం జరిగిందన్నారు. మండలంలోని మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పోటీలలో పాల్గొని విజయవంతం చేయటం జరిగిందన్నారు. విజేతాలకు మార్చి8న నిర్వహించే మహిళ దినోత్సవ వేడుకలలో బహుమతులు అందిస్తామని ఎంపిడివో టి.వికృష్ణకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి నాగనంద్, ఎస్‌బిఎం ఎంఆర్‌సి అయ్యపరెడ్డి, ఎవో పేరిరెడ్డి, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏఎం ఫార్మశీ కళాశాలలో రక్తదాన శిబిరం

**నరసరావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**




మండలంలోని ఎంఏఎం ఫార్మశీ కళాశాలలో రక్తదాన శిబిరం గురువారం విద్యా సంస్థల ఛైర్మన్ ఎంఆర్ శేషగిరారావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య పర్యవేక్షణలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేషనల్ ఫార్మసీ ఎడ్యుకేషన్ డే సందర్భంగా కళాశాల్లో తమ విద్యార్దులు రక్తదానం చేయటం జరిగిందన్నారు. భారతదేశంలో ఫార్మసీ విద్యను స్దాపించటంలో ప్రొఫెసర్ మహాదేవ లాల్ ష్రాఫ్ చేసిన కృషిని గుర్తించి వారి జన్మదినం సందర్భంగా మార్చి6న ప్రభుత్వం జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవంగా ప్రకటించటం జరిగిందన్నారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమన్నారు. తమ విద్యార్దులు మొత్తం 40యూనిట్లు రక్తదానం చేసారని ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్యలు తెలిపారు. రక్తదానం చేసిన విద్యార్దులకు సర్టిఫికేట్‌లను అందించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డా.కె ఏడుకొండలు, బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డా.రామేశ్వరి, ప్రోగాం ఆఫీసర్ కార్తీక్, కో-ఆర్డినేటర్ బి.రవితేజ పాల్గొన్నారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్దులకు వర్క్‌షాప్

**నరసరావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**



తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ వర్క్‌షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్యుబోటిక్స్ సంస్థ వారిచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ హ్యుమనాయిడ్ రోబోట్స్ అనే అంశంపై ఐదు రోజుల పాటు వర్క్‌షాప్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా వ్యవహరించిన పి సురేంద్రబాబు మాట్లాడుతూ భవిషత్‌లో రోబోట్‌లు అన్ని రంగాలలో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రాక్టికల్ విషయాలలో గట్టి పునాది ఉంటే ఉన్నత స్దాయికి చేరుకోవచ్చని రోబోటిక్స్ ప్రాధన్యతను వివరించారు. కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్దుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి టి జగదీష్, కో-ఆర్టినేటర్ కాంతికుమార్, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్లు

**నరసరావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**



పల్నాడు జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావును గురువారం అనంతపురం శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లాకు కేటాయించిన 12మంది ఎస్ఐలు ఎస్పీని కలిసి సత్కారించారు. వారిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖలోకి కొత్తగా అడుగుపెడుతున్న ఎస్ఐలకు అభినందనలు తెలిపారు. విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా, అంకిత భావంతో , క్రమశిక్షణతో ఉండలన్నారు. ప్రజలకు సేవలందించటంలో నిజాయితీ, పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. బేసిక్ పోలీసింగ్ విధానం గురించి పూర్తి స్దాయిలో ప్రతి అంశాన్ని క్షుణంగా తెలుసుకోవలన్నారు. జిల్లాకు రిపోర్టు చేసిన ఎస్ఐల చదువు, వారి కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో తెలుసుకున్న సాంకేతిక అంశాలు వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ కె శ్రీనివాసరావు వారికి సూచించారు.

## పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోండి: హౌసింగ్ శాఖ

**మాచర్ల, మార్చి 6, ప్రభాతవార్త:**



మాచర్ల పట్టణం, మాచర్ల మండల పరిధిలోని గ్రామాల్లో పక్కా గృహాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మాచర్ల హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు. స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలు పక్కాగృహాల కోసం మార్చి 31వ తేదీలోగా ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈ ఆర్.బాలాజీనాయక్, హౌసింగ్ ఏఈ ఎస్.మరియదాసు, డీఈఓ ఫణీంద్ర, సిబ్బంది అలీ, తేజ, మహేంద్ర, జితేంద్ర ఉన్నారు.

## నేటి నుంచి సాగరమాత మహోత్సవాలు


### - వేలాదిగా తరలిరానున్న భక్తులు

**విజయపురిసౌత్, మార్చి 6, ప్రభాతవార్త**





మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని కృష్ణానది తీరాన వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం సాగరమాత దేవాలయ మహోత్సవాలు నేటి నుంచి మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా సాగరమాత ఆలయం రాష్ట్రంలోనే విశిష్ట కలిగిన దేవాలయంగా పేరుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి తరలి వస్తుంటారు. నాగార్జునసాగర్ జలాశయం ఒడ్డున వెలిసిన మేరీమాత, సాగరమాత పేరుతో క్రైస్తవులతోపాటు హిందువులు, ముస్లింలు తదితర అన్ని మతాల వారి నీరాజనాలను అందుకుంటోంది. భారతీయ సంప్రదాయ రీతులలో నిర్మించిన తొలి క్రైస్తవ మందిరంగా సాగరమాత ఆలయం పేరుగాంచింది. ధూప, దీప, నైవేద్యాలు, తలనీలాలు, మొక్కులు చెల్లించుకునే కార్యక్రమాలన్నీ పూర్తిగా హిందూ పద్దతిలో జరిగే క్రైస్తవ ఆలయం ఇది. ఈ మందిరానికి 1977 అక్టోబరు 10న అప్పటి గుంటూరు మండల పీఠాధిపతి కాగితపు మరియదాసు ప్రారంభోత్సవం చేశారు. దీని నిర్మాణానికి మరియదాసుతోపాటు ముమ్మిడి ఇగ్నేషియస్, తనుగుంట్ల బాలశౌరి విశేషమైన కృషి చేశారు. ఉత్సవాల నేపథ్యంలో విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో మార్చి 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సాగరమాత పుణ్యక్షేత్రంలో దివ్య సత్ప్రసాదన, నిత్య ఆరాధనలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయి. సాగరమాత తిరునాళ్ల సందర్భంగా మాచర్ల ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం పలువు పందిళ్లు, తాగునీరు, వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయపురిసౌత్ పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.



## బాల్య వివాహాలు చేయరాదు

**కొల్లూరు, మార్చి 6, ప్రభాతవార్త**



తల్లిదండ్రులు బాలికలకు యుక్త వయస్సు వచ్చే వరకు వివాహాలు చేయరాదని కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ అన్నారు. గురువారం ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో విజయలక్ష్మీ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయటం వల్ల ఆరోగ్యం క్షీణిసుందని అనారోగ్య సమస్యలు పెరుగుతాయని బాల్య వివాహాలు చేసుకున్న వారికి పుట్టిన బిడ్డలు కూడా బలహీనంగా పుడతారని, ఇలా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు. 18సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోవడం వల్ల ఆడపిల్లలకు వచ్చే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## మహిళాభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యం

**కొల్లూరు, మార్చి 6, ప్రభాతవార్త**



మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని, మహిళాభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని రేపల్లె పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ కె.ఏడుకొండలు అన్నారు. గురువారం కొల్లూరు పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొల్లూరు బ్రాంచ్ అధికారి పి.సాయిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగి వేడుకలలో ఏడుకొండలు మాట్లాడుతూ మహిళలు మానసికంగ ఎంతో శక్తివంతులని, గృహంలో గాని, ఉద్యోగంలో కానీ, వ్యాపార రంగంలో గాని, బాధ్యతలను చక్కగా నిర్వహిస్తారన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోస్ట్ మ్యాన్‌లు డి.రవికుమార్, సిహెచ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ప్రారంభమైన శ్రీజనార్ధనస్వామి బ్రహ్మోత్సవాలు

**కొల్లిపర,మార్చి 6, ప్రభాతవార్త**



మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు. స్వామివార్లకు తులసీదళాలతో విశేష అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. దివ్యరధోత్సవం నిర్వహించి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేయటం జరిగింది. గ్రామ పురవీధులలో స్వామివారిని ఊరేగిస్తుంటే మహిళలు హారతులు పట్టారు. పసుపు, కుంకుమ, గాజులను అమ్మవారికి సమర్పించారు. భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు. ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది. పోగుల రామలింగేశ్వరశర్మ-సుకన్య, కల్వకొల్లు వీరభద్రేశ్వరశర్మ-సీతామమాలక్ష్మీ, చిలుకూరి వెంకటేశ్వశర్మ-శారదా భవాని దంపతులు, యోగానంద పృధ్విభార్గవ్, సీతారామాచార్యులు, నాగరాజుశర్మ స్వామి వారికి వివిధ అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి విష్వక్సేన, పుణ్యాహవచన వంటి పూజలు చేసిన అనంతరం స్వామి వారిని పెండ్లి కుమారుడుని చేసి ప్రత్యేక అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు మంత్ర పుష్పంతో పాటు తీర్ధ ప్రసాదాలు అందజేసారు. కార్యక్రమాల్లో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు ప్రభుత్వం సాయం త్వరితగతిన అందజేయాలి


**తెనాలి, మార్చి 6, ప్రభాతవార్త**



దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై రైతు సంఘం నాయకులు సబ్ కలెక్టర్ సంజనాసింహాను కలిసారు. గురువారం సబ్ కలెక్టర్ సంజనాసింహాను కలిసిన రైతు సంఘం నాయకులు పసుపు రైతులకు నష్టపరిహారంపై ప్రభుత్వ హామీని త్వరితగతిన నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 380మంది పసుపు రైతులకు పరిహారం అందాల్సి ఉందని, ప్రభుత్వం ఆమోదించిన పరిహారం మెత్తాన్ని ఒకే విడతలో చెల్లించాలని కోరామని, సబ్ కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, గద్దె శ్రీహరి, పోతురాజు కోటేశ్వరరావు, పేర్ని రవి, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, గుళ్ళపల్లి సుబ్బారావు, యర్రు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## జాతీయ స్ధాయి ఎడ్లబల ప్రదర్శనకు వేదికగా వ్యవసాయ మార్కెట్ యార్డు

**తెనాలి, మార్చి 6, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంత రైతాంగానికి ఈ వేసవిలో ఆటవిడుపుగా జాతీయ స్ధాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు తెనాలిలో నిర్వహించే కార్యాచరణకు వేద మంత్రాల నడుమ భూమి పూజ ఘనంగా నిర్వహించారు. స్దానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణం వేదికగా ఈనెల 29నుండి, ఏప్రియల్ 4వ తేది వరకు డెల్టా ప్రాంత రైతాంగానికి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పంచేతీరుగా ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ జాతీయ స్ధాయి ఎడ్ల ప్రదర్శన పోటీలకు గురువారం మార్కెట్ యార్డు ప్రాంగణంలో, భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు విష్ణుబొట్ల సత్యనారాయణ ఘనాపాటి ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ పూజ విధులు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ మంగమూరి హరిప్రసాద్ మాట్లాడుతూ ఎడ్ల బల ప్రదర్శన పోటీల కార్యాచరణను వివరించారు. కృష్ణా, ప్రకాశం జిల్లాల నుండి బల ప్రదర్శనకు ఎడ్లు వస్తాయని, పోటీలలో ఆసక్తిని పెంచే, ఆవుల పాల పోటీలు, అందాల పోటీలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. టిడిపి అధికార ప్రతినిధి రావి కృష్ణమోహన్ మాట్లాడుతూ పశుపోషణ పట్ల ఆసక్తిని పెంచే విధంగా, ఎడ్లబల ప్రదర్శన పోటీలు గత 9సంవత్సరాలుగా నిర్వహిస్తున్న తీరును వివరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేళ ప్రారంభమయ్యే కార్యక్రమాలు తమ నాయకుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవమైన ఏప్రియల్ 4వ తేది వరకు పోటీలు కొనసాగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సుంకర హరికృష్ణ, రమ్య, రమాదేవి, కుదరవల్లి శ్రీనివాసరావు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌పై పార్టీలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందే దిలీప్

**పొన్నూరు, మార్చి 6,ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా డిలిమిటేషన్‌పై చర్చలు ఊపందుకున్న వేళ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పార్టీలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందే దిలీప్ అన్నారు. 2026జనాభా లెక్కల ప్రాతిపదికన జరగనున్న పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షణాది రాష్ట్రాలకు గొడ్డలిపెట్టుగా పరిణమించబోతున్న నేపథ్యంలో దిలీప్ మాట్లాడుతూ అనైతిక రాష్ట్ర విభజన వల్ల విభజన అనంతరం విభజన హామీల అమలులో కేంద్రానికి చిత్తశుద్ధి లేకోవడం వల్ల ఇప్పటికే రాష్ట్రం అనేక రకాలుగా నష్టపోయిందన్నారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరున అతిపెద్ద ఉపద్రవం రాబోతుందని, జనాభా ప్రాతిపదికన జరుపబోతున్న ఈ డిలిమిటేషన్ అనైతికమన్నారు. దీనిపై రాష్ట్రంలో పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం దీనిపై ఉన్నతస్థాయి కమిటి వేసి అభ్యంతరాలను కేంద్రానికి తెలియజేయాలన్నారు. విభజనకు గురైన రాష్టానికి మేలు జరిగేవిధంగా చూడాలన్నారు. అవసరమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి అసెంబ్లీలో తీర్మానాలు చేయించి కేంద్రానికి డిలిమిటేషన్‌తో జరగనున్న నష్టాన్ని నిర్మొహమాటంగా తెలియజేసి, నష్టనివారణ జరిగేలా ఒత్తిడి పెంచాలన్నారు. ఈ సందర్భంగా పునర్విభజన దేశ విభజనకు నాంది కాకూడదన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో శ్రీమేధ కెరీర్ డిగ్రీ కాలేజి విద్యార్ధుల ప్రతిభ

**గుంటూరు విద్య,మార్చి 6,ప్రభాతవార్త**




ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 2024-2025డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో శ్రీమేధ అండ్ కేరీర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ టాపర్లుగా నిలిచినట్లు సంస్థ డైరెక్టర్లు శేషసాయిబాబు, సిఏ నందకిషోర్ తెలియజేశారు. బికాం జనరల్ విభాగంలో పాలక్‌జైన్ 550 మార్కులకు గాను 493మార్కులు, ఫలక్‌జైన్ 483, కె.దినేష్ 467, జి.దివ్య తేజస్వీ 465, సిహెచ్ ఆకాష్ 462 మార్కులు సాధించినట్లు తెలిపారు. బికామ్ కంప్యూరట్స్ విభాగంలో ఎస్.ఆదిత్య వర్ధన్ 550మార్కులకు గాను 438మార్కులు, లక్షిత జైన్ 424, ఎస్.ధనుష్‌కుమార్ రెడ్డి 411, ఎస్.అంకమ్మరావు 408, జి.ఆనంద్ 400మార్కులు సాధించినట్లు తెలిపారు. రెగ్యులర్‌గా క్లాసుల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ, ల్యాబ్ ప్రాక్టీస్ కారణంగా ఈ టాప్ మార్కులు సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ ఘనత సాధించడానికి దోహదమైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధులను అభినందించారు.

## ఇంటర్ ప్రధమ సంవత్సర పరీక్షకు 34,934మంది హాజరు

**గుంటూరు విద్య,మార్చి 6,ప్రభాతవార్త**

గుంటూరు జిల్లా వా ్యప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ ప్రదమ సంవత్సర పరీక్షకు 35892మందికి గాను 34934మంది హాజరయ్యారు. 958మంద గైర్హాజరయ్యారు. గురువారం జరిగిన ఈ పరీక్షకు జనరల్ కోర్సులకు 34547మందికి గాను, 33724మంది హాజరయ్యారు. 823మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1345 మందికిగాను 1210మంది హాజరయ్యారు. 135మంది గైరా ్హజరయ్యారు. మొత్తంగా అన్నీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడా కూడా మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐఓ జి.కె.జుబేర్ తెలిపారు. నాలుగు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ జరిపినట్లు ఆర్ఐఓ వెల్లడించారు.

## 8న ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల 40వ వార్షికోత్సవ వేడుకలు

### - అతిధులుగా సినీ గేయ రచయిత డాక్టర్ కె.చంద్రబోస్,ఇన్ఫోసిస్ డి.ఎం.సురేష్ నర్రా

**గుంటూరు విద్య,మార్చి 6,ప్రభాతవార్త**



ఈనెల 8వ తేదిన తమ కళాశాల 40వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్ధులు దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో కీలక హోదాల్లో సేవలందిస్తున్నారని, విద్యార్ధుల ప్రతిభతోపాటు కళాశాల విద్యారంగంలోజాతీయ స్థాయిలో మెరుగైన రా ్యంకులను సాధించడం గర్వకారణమని, కళాశాల 40ఏళ్ళ విద్యా ప్రయాణాన్ని విజయవంతంగా ఒకమరపురాని మైలురాయిని చేరుకుందని పేర్కొన్నారు. వేడుకలకు ముఖ్యఅతిధులుగా ఇనోఫిసిస్ డిఎమ్ సురేష్ నర్రా, విశిష్ట అతిధిగా తెలుగుసినీ గేయరచయిత, నేపథ్య గాయకులు మరియు ఆస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ కె.చంద్రబోస్ పాల్గొననున్నారని కళాశాల్లో అర్హులైన 317మంది విద్యార్థులకు, ఒక్కో విద్యార్థికి రూ.20వేలుచొప్పున మొత్తం రూ.63.40లక్షల పూర్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ లను అతిధుల చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులు జానపద, సాంస్కృతిక, నృత్య నాట్యప్రదర్శన ను వెస్ట్రన్ డ్యాన్స్ మిమిక్రి, వివిధ సందేశాత్మక నాటక ప్రదర్శనలతో అలరించనున్నారని కార్యక్రమాల్లో సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ లతో పాటుగా కళాశాల పాలకమండలి సభ్యులు, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి, అనుబంధ కళాశాలల పాలకవర్గ సభ్యులు పాల్గొననున్నారని పేర్కొన్నారు.

## ఆర్ధిక నేరాల కేసుల్లో బాధితులందరికి సత్వర న్యాయం చేయాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,మార్చి 6,ప్రభాతవార్త :**



ఏపిలో ఆర్ధిక నేరాలకు పాల్పడిన మోసగాళ్ళ విషయంలో విచారణ వేగం చేసి బాధితులందరికి సత్వర న్యాయం జరిగేలా చూడాలని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొని జీరోఅవర్ లో ఆర్థిక నేరాల అంశాన్ని లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య మధ్య తరగతి ప్రజలు తమ పిల్లల ఉన్నత విద్యకోసం, ఇంటి నిర్మాణం, వివాహాల కోసం తమ డబ్బును మోసగాళ్ళ చేతిలో చిట్టీలు, స్కీంల రూపంలో పెట్టి మోసపోతున్నారని దీని వలన ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, కొన్నిసార్లు బలవన్మరణానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటీవల రాష్ట్రంలో కొన్ని చిట్‌ఫండ్ కంపెనీలు బోర్డు తిపే ్యయడం, చేబదులుగా రుణం తీసుకొని ఐపి పెట్టమే కాకుండా అన్నం పెట్టే అన్నదాత వద్ద దాన్యం, మిర్చి, కొనుగోలు చేసే వ్యాపారులు కూడా డబ్బులు చెల్లించకుండా ఉడాయించడం లాంటి ఘటనలు సర్వసాధారణం అయిందన్నారు. దీనికి అడ్డుకట్ట వేయడానికి ప్రతి పోలీస్టేషన్‌లో ఆర్ధికనేరాల కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి, దీనివల్ల నేరగాళ్ళను రిమాండ్‌కు పంపడమే కాక, వారి ఆస్తులను జప్తు చేయడం ద్వారా బాధితులందరికీ భరోసా ఇచ్చేలా అందరికీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఒకసమిష్టి నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే గల్లా మాధవి కోరారు.

## సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ బారికేడ్స్

### - అందజేసిన కిమ్స్ శిఖర హాస్పటల్

**గుంటూరు క్రైమ్,మార్చి 6,ప్రభాతవార్త**



ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజా శ్రేయస్సులో భాగంగా పోలీసు శాఖకు కిమ్స్ శిఖర హాస్పటల్ ఆధ్వర్యంలో 200ట్రాఫిక్ బారికేడ్స్‌ను ఓల్డ్ గుంటూరు ట్రాఫిక్ పోలీసులకు అప్పగించారు. కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పటల్స్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బోల్లినేని, కిమ్స్ శిఖ హాస్పటల్ సిఈఓ సుధాకర్ బారికేడ్స్‌ను ట్రాఫిక్ డిఎస్పీ రమేష్, ట్రాఫిక్ సిఐ అశోక్ నేతృత్వంలో అందజేశారు. మల్టి స్పెషాల్టి హాస్పటల్‌గా సేవలందిస్తున్న కిమ్స్ శిఖరహాస్పటల్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అద్విక్ బొల్లినేని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయమని ట్రాఫిక్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 9వ తేదిన నవగ్రహ దివ్యానుగ్రహ హోమార్చన

**బాపట్ల, మార్చి 6, ప్రభాతవార్త:**



పట్టణంలోని టౌన్ హాల్‌లో ఈ నెల 9వ తేది శ్రీ ఆంజనేయ మూల మంత్రోక్త నవ కుండాత్మక నవగ్రహ దివ్యానుగ్రహ హోమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్ననట్లు శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నేమలికంటి హనుమంతరావు మాట్లాడుతూ సర్వ మానవాళి శ్రేయస్సును ఆకాంక్షిస్తూ.. మానవ జీవితం మనము జన్మించిన నక్షత్రం, ద్వాదశ రాశులలో, ద్వాదశ లగ్నాలతో ముడిపడి జీవన ఆయుః ప్రమాణాలు ఆధారపడి ఉంటాయన్నది జగమెరిగ సత్యం అన్నారు.. పుట్టగానే బాలరిష్ట దోషాల నుండి మొదలుకొని జాతకచక్రాన్ని అనుసరించి ఎప్పటికప్పుడు ఆయా గ్రహాల శాంతులతో, ఆయా గ్రహాల అధిదేవతలను అర్చిస్తూ, పూజిస్తూ హోమాలు, జపాలు, దానాలు తర్పణలు పూజలతో ఆయా గ్రహాలను శాంతింపజేస్తూ.. జీవనము సాగిస్తూ ఉంటామని ఆయన తెలిపారు. బాపట్ల పట్టణంలో మొదటిసారి శ్రీ ఆంజనేయ మూల మంత్రోక్త, నవకుండాత్మక నవగ్రహ దివ్యాను గ్రహ హోమార్చన సమస్త దోష పరిహారార్ధం సర్వకార్యానుకులత కోసం నవగ్రహ సంపూర్ణ పూజ, రుద్రాభిషేకం, జపం, తర్పణ, దానం, హోమము, అధిదేవతల గాయత్రీ మూలమంత్రంతో హోమా ర్చన జరుగుతుందన్నారు. ఆపదలనుండి, సర్వకార్య విజయాన్ని, సమస్త దోషాలనుంచి విముక్తి కలిగించే శక్తీమంతుడు ఆంజనేయుడు.. నవగ్రహాలను సంపూర్ణంగా అర్చించి ఆపదుద్దారక ఆంజనే యుని దివ్యానుగ్రహము పొందాలని ఆయన కోరారు. కార్యక్రమం లో పాల్గొనాలని పాల్గొనదల చిన భక్తులు మేదూరి అప్పలాచార్యులు 9346478011 రొంపిచర్ల కేశవాచార్యులు 738644 4371 నెమలికంటి హనుమంతరావు 9701489906 నెంబర్‌లలో సంప్రదించాలన్నారు.

## గీతాంజలి స్కూల్ నందు కల్చరల్ ఫెస్ట్ వేడుకలు

**వినుకొండ, మార్చి 6, ప్రభాతవార్త**



స్థానిక గీతాంజలి స్కూల్, నెక్స్ట్ జెన్‌కిడ్స్ నందు కల్చరల్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి స్కూల్స్ వ్యవస్థాపకులైన ఎండ్లూరి శేషగిరిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ చిన్నారులకు ఫెస్ట్ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి, కరస్పాండెంట్ వై. కిషోర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా పువ్వాడ అమ్మవారి తిరునాళ్ళ


**నూజెండ్ల, మార్చి 6, ప్రభాతవార్త**



మండలంలోని పువ్వాడ గ్రామంలో అమ్మవారి తిరునాళ్ళ గురువారం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన కొండలరాయునిపాలెం, కొత్తకొత్త పాలెం, పాత కొత్తపాలెం తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఐనవోలు ఎస్సై కృష్ణారావు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉపాధి పథకం మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**నూజెండ్ల, మార్చి 6, ప్రభాతవార్త**



ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా పల్లపు గురవారావు, ఉపాధ్యక్షులుగా బొడ్డపాటి నాగార్జున, కార్యదర్శి కొత్తపల్లి తిరుపతిరావును ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని ఉపాధి హామీ పథకం సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు అభినందించారు.

## తహశీల్దార్‌కు షోకాజ్ నోటీసులు

**శావల్యాపురం, మార్చి 6, ప్రభాతవార్త**

మండల తహశీల్దార్ సుజాతకు ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం, పలు ఫిర్యాదుల నేపథ్యంలో జనవరి నెలలో నర్సరావుపేట ఆర్డీవో విచారణ చేశారు. విచారణ నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులు తహశీల్దార్ సుజాతకు షోకాజ్ నోటీసులు జారీ చేసి 15 రోజులల్లో వివరణ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం తహశీల్దార్ వ్యక్తిగత సెలవుల్లో ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనాలు అధికం

**నూజెండ్ల, మార్చి 6, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయశాఖ, అనుబంధ శాఖలు సెర్ప్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయశాఖలతో మండల లెవెల్ కన్వర్జేన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు జయరామిరెడ్డి, ఎవో సుగుణాబేగం, ఏపిఓ ఆంజనేయరాజు, సెర్ప్ ఏపీఎం రామాంజనేయులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి. సుజాత, ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకుడు సైదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జయరామి రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తన పొలంలో పీఎండిఎస్ నవధాన్య విత్తనాలు చల్లాలని సూచించడం జరిగింది. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకోవాలని పాటించాలని చెప్పారు. సమావేశంలో సీసీలు కొండలు, హనుమంతరావు, సుబ్బారావు, వెంకట్రావు, రాజశేఖర్, బ్రహ్మయ్య, డివిజన్ మాస్టర్ ట్రైనర్ తిరుపతిరావు, ప్రకాశరావు, శివలక్ష్మి, లక్ష్మీదుర్గ, హనుమంతరావు, లక్ష్మీనాయకు, నాగరాజు, కోటేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కఠోర నియమ నిష్టలతో ముస్లీంల రంజాన్ ఉపవాసాలు

**ఎ కొండూరు, మార్చి 6, ప్రభాతవార్త**

ముస్లీం సోదరులు ఎంతో పరమ పవిత్రంగా భావించే వరాలు కురిపించే రంజాన్ నెల ఆదివారం ప్రారంభం కావడం ముస్లీం సోదరులు పురుషులు మహిళలు యువకులు ఎంతో నియమనిష్టలతో కఠోరంగా 30 రోజా ఉపవాస వ్రతాలు పాటిస్తున్నారు. రంజాన్ నెలవంక దర్శనం నుండి ప్రారంభమైన ప్రత్యేక సహారి ఇఫ్తార్‌లతో కళకళలాడుతూ ప్రత్యేక తరావీ నమాజ్‌లు లాగే ఉపవాస రోజా వ్రతాలు తిరిగి షవ్వాల్ నెలవంక కనపడ్డ తర్వాత రోజులు ఉపసంహరించుకొని ఈద్గాల వద్ద ప్రత్యేక ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ నిర్వహిస్తారు. తిరువూరు నియోజకవర ంలోని తిరువూరు ఎ కొండూరు విసన్నపేట గంపలూడెం మండలాల్లో మస్జీద్‌లలో ప్రత్యేక ఖురాన్ పండితుల ఆధ్వర్యంలో రాత్రిపూట 20 రకాతుల ప్రత్యేక తరావీ నమాజ్ నిర్వహిస్తారు. ఈ మాసంలో పవిత్ర గ్రంథం ఖురాన్ షరీఫ్ అవతరించడంతో ఈ రంజాన్ నెలకు ప్రత్యక ప్రాముఖ్యం ఉంది. ఈ నెలలో ముస్లీంలు పేద ముస్లీంలకు దానదర్మాలు విరివిగా చేస్తూ ఎక్కువ పుణ్యకార్యాలు సాధించుకుంటార. ఈ నెలలో 5 ప్రత్యేక రాత్రులు ఉన్నాయి. ఆ రాత్రుల్లో 27వ తేదీ రాత్రిని లైలతుల్ ఖాదర్ లేక షబేఖాదర్ అనే రాత్రి తెల్లవారు మస్జీద్‌లలో జాగారం చేస్తూ ఖురాన్ పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు ఖురాన్ పఠనం పూర్తి చేస్తారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో మస్జీద్‌లలో ఉపవాసం రోజా పాటిస్తున్న దీక్షా పరులకు ఇఫ్తార్‌లో ప్రత్యేక గంజి తయారీ చేయిస్తూ ఉపవాస విరమణ ప్రతిరోజు సాయంత్రం గంజి ఇంకా ఇతర పౌష్టికాహారం పంపిణీ చేస్తుంటారు. మస్జీద్ కమిటీల వారు ఈ సందర్భంగా మస్జీద్‌లను సర్వాంగసుందరంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ నెల రోజులు ఆయా మస్జీద్‌లలో ఉపవాస దీక్షాపరులతో ఆధ్యాత్మిక ధార్మిక చింతనలతో పవిత్ర ఖురాన్ పఠనం చేస్తూ అనంత కృపాశీలుడు అయిన అల్లాపేరుతో పాపాల క్షమాపణ కోరుకుంటూ ప్రత్యేక (దువా) వేడుకోలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక చింతనలతో సమయాన్ని వెచ్చిస్తుంటారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు

**నందిగామ, మార్చి 6, ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం నందిగామ ఐసిడిఎస్ కార్యాలయంలో నందిగామ మండల అంగనవాడి వర్కర్లు ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి సిడిపిఓ కృష్ణకుమారి ఆధ్వర్యంలో కష్టపడి జీవితంలో ఎదిగిన తల్లుల సన్మాన కార్యక్రమంలో భాగంగా విశ్రాంతి ఐసిడిఎస్ సూపర్వైజర్ నీరుకొండ దుర్గాదేవి ఘనంగా సత్కరించారు. గతంలో దుర్గాదేవి అంగనవాడి కార్యకర్తగా సూపర్వైజర్‌గా పనిచేస్తూ రిటైర్మెంట్ అయ్యారని ఈ సందర్భంగా ఇన్చార్జి సిడిపిఓ కృష్ణకుమారి తెలిపారు. ఆమె కుమార్తె కుమారుల చిన్న వయసులోనే భర్త మరణించిన పిల్లల జీవితాలకు ఆమె కష్టపడి చదివించి ప్రయోజకుల్ని చేశారని సీడిపిఓ కృష్ణకుమారికి తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు కరుణకుమారి వెంకట రావమ్మ తారాబీ అంగనవాడీవర్కర్లు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణం..

**నందిగామ, మార్చి 6, ప్రభాతవార్త**



రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు చే దాదాపు 300 సంవత్సరాల క్రితం పునర్నిర్మాణమైన శ్రీ సుఖ శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నాలుగు మూలలు ఉన్న శ్రీ రామేశ్వర, శ్రీ సోమేశ్వర, శ్రీ భీమేశ్వర మరియు శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి ఉపాలయాలు జీర్ణోద్ధ రణలో భాగంగా పునర్నిర్మాణ కార్యక్రమానికి గురువారం ఆలయ వంశపారంపర ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపనలు జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం పునఃనిర్మాణమైన శ్రీ సుఖ శ్యామలమ్మ సాహిత్య శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో నేను పాలుపంచుకోవటం నిజంగా శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఏచూరి రాము తదితర ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధల మధ్య 48వ గుడారాల పండుగ ప్రారంభం

**గుంటూరు విద్య,మార్చి 6,ప్రభాతవార్త**



బ్రదర్ ఏసన్న దీవెనలతో నెలకొల్పబడిన హోసన్న మిని స్ట్రీస్ ఆధ్వర ్యంలో 48వ గుడారాల పండుగ లేమల్లె గ్రామంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమయ్యాయి. మినిస్ట్రీస్ ప్రముఖ దైవజనులు బ్రదర్ జాన్‌వెస్లీ,అబ్రహం.పాస్టర్ రమేష్‌కుమార్ ల దైవాశీస్సులతోప్రారంభమైన ఈ గుడారాల పండుగ ఈనెల 9వ తేది వరకు కొనసాగనుందని తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది క్రైస్తవ భక్తులు పెద్దఎత్తున గుడారాల పండుగకు విచ్చేశారు. దేవుని వాగ్ధాన నేరవేర్పుగా ఈ



పండుగలు జరగనున్నాయి.ఈ సందర్భంగా దైవజనులు పాస్టర్ అబ్రహం జాన్ వెస్లీలు మాట్లాడుతూ నిత్యమైనప కృపతో నీకు వాత్సల్యాన్ని చూపుతానని దేవుడు ఇచ్చాన వాగ్ధానాలు నెరవేర్పుగా ఈ పండుగలు జరుగుతున్నాయన్నారు.గుడారాల పండుగ లేమల్లెలో 1977నుంచి 1992వరకు 15సంవత్సరాల పాటు గుడారాల పండుగ జరిగినవిషయాన్ని గుర్తుచేశారు.32సంవత్సరాల పాటు గోరంట్లలో గుడారాలు పండుగ జరిగాయి.జాషువా,మోజెస్ అమృత హస్తా మీదుగా 48వ గుడారాల పండుగను ప్రారంభించారు.ప్రపంచంలోనే పలు దేశాల నుంచి దైవజనులు గూడారాల పండుగకు హాజరయ్యారు.దేవుని స్తుతి ఆరాధనలతో గుడారాల పండుగ ప్రాంగణం దేవుని మహిమ మహాత్యాంతో నిండిపోయింది.దైవజనుల ప్రార్ధనలతో క్రైస్తవ విశ్వాసులతో భక్తి ప్రపత్తులు మరింతగా బలపడ్డాయి.తొలిరోజు గుడారాల పండుగ ఆశాంతం ఆధ్యాత్మిక దీవెనలతో పరిపూర్తిగా విశ్వాసులతో నింపబడ్డాయి.

## అంగరంగ వైభవంగా మహాశాంతి అభిషేకం

**గుంటూరు కల్చరల్,మార్చి 6,ప్రభాతవార్త**





స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ సమేత మహాకుంభాభిషేక మహోత్సవాల సందర్భంగా ఉదయం కలశారాధన చేసి ఆలయ శిఖరానికి చేరి విశేషపూజలతో కలశ స్థపన చేశారు.శ్రీపదా ్మవతి శ్రీగోదాదేవి శ్రీవేంకటేశ్వర స్వామి గరుడాల్వార్లకు మహాశాంతి అభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మూల విరాట్లకు 1000లీటర్ల పాలు, 500లీటర్ల పెరుగు,100కొబ ్బరి బొండాలు,పలు రకాల సుగంధద్రవ్యాలతో అంగరంగ వైభవంగా అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు,అలంకరణ చేశారు కమలానంద



భారతీస్వామి,పరమాత్మ నందగిరి స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ బాషణం చేశారు.బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతుల ఆద్వర్యంలో పద్మావతి కళా ్యణ మండపం ప్రాంగణంలో చండీహోమ ం అత ్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## విజయవాడలో ఈనెల9న జీ తెలుగు డ్రామా జూనియర్స్ ఆడిషన్స్

**అమరావతి, మార్చి 6, ప్రభాతవార్త**

ఈనెల 9న జీ తెలుగు డ్రామా జూనియర్ ఆడిషన్స్ 8వ సెషన్ విజయవాడ ఐలాపురం హోటల్లో నిర్వహిస్తున్నట్లు జీ తెలుగు ప్రతినిథులు ప్రకటించారు. 4 నుండి 12 వయస్సున్న పిల్లలు పాటలు, నటన, డైలాగ్ డెలివరి, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ ప్రదర్శనలతో బుల్లితెరపై తమ చాతుర్యాన్ని ప్రదర్శించే అవకాశం అందిస్తామన్నారు.

## ఎపిక్‌ను రుచితో కెఎఫ్‌సి బోన్లెస్ రేంజ్

**విజయవాడ, మార్చి 6, ప్రభాతవార్త**

కెఎఫ్‌సి క్రిస్పీ, ఫింగర్ లికిన్ గుడ్ బోన్లెస్ రేంజ్ ద్వారా చికెన్‌లవర్స్‌కు రెండు బోన్లెస్ ఎంపికలందిస్తున్నామని కెఎఫ్‌సి ప్రతినిథులు వెల్లడించారు. క్రిస్పీ చికెన్ పాప్‌కార్న్ ప్రతి బైట్‌లోనూ రుచిని ఆస్వాధించాలన్నారు.

## కెన్‌స్టార్ నుండి బిఎల్డీసి మ్యాక్స్ కూలర్

**విజయవాడ, మార్చి 6, ప్రభాతవార్త**

ప్రస్తుత వేసవి తాపాన్ని అధిగమించడానికి బిఎల్డీసి మ్యాక్స్ కూలర్‌ను భారతమార్కెట్లో ఆవిష్కరిస్తున్నామని కెన్‌స్టార్ సిఇఓ సునీల్‌జైన్ ప్రకటించారు. ఎయిర్ కూలర్ల శ్రేణిలో 60శాతం కరెంట్ ఆదా, అల్ట్రా క్వైట్ లతో పాటు అత్యుత్తమ సామర్ధ్యం, ఎక్కువ జీవితకాలం, మెరుగైన విశ్వసనీయతతో రూపొందించిన ఈ కూలర్‌కు రమ్యకృష్ణ బ్రాండ్ అంబాసిడర్‌గా వుంటారన్నారు.

## శామ్‌కో మ్యూచువల్ ఫండ్‌నుండి లార్జ్‌క్యాప్ ఎన్ఎఫ్ఓ

**విజయవాడ, మార్చి 6, ప్రభాతవార్త**

లార్జ్ క్యాప్ స్టాక్స్‌లో ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ శామ్‌కో లార్జ్ ఫండ్ కి సంబంధించిన న్యూ ఫండ్ ఆఫర్ను ఫండ్ నిర్వహకులు విరాజ్ గాంధీ, నిరాలీ భన్సాలీ, ఉమేశ్‌కుమార్ మెహతా, ధవళ్ ఘన్‌శ్యాం ధనాని లు ప్రకటించారు. మార్చి 5 నుండి 19 వరకు ఈ ఎన్ఎఫ్ఓ సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో వుంటుందన్నారు.

## సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ బారికేడ్స్

### - అందజేసిన కిమ్స్ శిఖర హాస్పటల్

**గుంటూరు క్రైమ్,మార్చి 6,ప్రభాతవార్త :**

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజా శ్రేయస్సులో భాగంగా పోలీసు శాఖకు కిమ్స్ శిఖర హాస్పటల్ ఆధ్వర్యంలో 200ట్రాఫిక్ బారికేడ్స్‌ను ఓల్డ్ గుంటూరు ట్రాఫిక్ పోలీసులకు అప్పగించారు.కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పటల్స్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని,కిమ్స్ శిఖ హాస్పటల్ సిఈఓ సుధాకర్ బారికేడ్స్‌ను ట్రాఫిక్ డిఎస్పీ రమేష్,ట్రాఫిక్ సిఐ అశోక్ నేతృత్వంలో అందజేశారు.మల్టి స్పెషాల్టి హాస్పటల్‌గా సేవలందిస్తున్న కిమ్స్ శిఖరహాస్పటల్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అద్విక్ బొల్లినేని తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయమని ట్రాఫిక్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బోడే వెంకటరామ్ దంపతులను దీవించిన సియం చంద్రబాబు

**పెనమలూరు, మార్చి 6,ప్రభాతవార్త**



పెనమలూరు శాశనసభ్యులు బోడేప్రసాద్ తనయుడు బోడేవెంకటరామ్, రీతిక వివాహం సందర్భంగా నూతనవధూ వరులను ఆశీర్వదించడానికి రాష్ట్రముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు పోరంకిలో బోడేప్రసాద్ నివాసానికి విచ్చేసారు.పటిష్ఠమైన పోలీసు అధికారులు భారీగా బందోబస్తును ఏర్పాటు చేసారు. సి.ఎం.ఉదయం11 గంటల ప్రాంతంలో బోడేనివాసానికి వచ్చి వధూవరులను దీవించి కటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే బోడేప్రసాద్ దంపతులు చంద్రబాబు నాయుడుకు చిన్నారులతో కూచిపూడి నృత్యస్వాగత కుసుమాంజలి పలికారు. మంత్రులు కొల్లు రవీంద్ర, పార్ధసారథిలు స్వాగతం పలికారు.అధిక సమయం కార్యకర్తలతో ముచ్చటించారు. ప్రతి ఒక్కరిని పలుకరించారు. అనంతరం సాంస్రృతిక కార్యక్రమాలను తిలకించి చిన్నారులను అభినందించారు.

## 180000 వేల రూపాయల ఆటోరిఫ్రిక్టో పరికరాన్ని చొరవతో అందజేసిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**నందిగామ, మార్చి 6, ప్రభాతవార్త**



దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ నందు కంటికి సంబంధించి సుమారు లక్ష ఎనబది వేల రూపాయల ఆటో రిఫ్రేక్టో మీటర్ ట్రయల్ బాక్స్ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సౌజన్యంతో చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు కంటి విభాగం డాక్టర్స్ స్వప్నలత శేషు కుమారికి ఈ సందర్భంగా హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ ఈ సదుపాయాన్ని నియోజకవర్గ ప్రజలతో పాటు చుట్టు పక్కల ప్రజలు వినియోగించుకోవాలని ఛైర్మన్ అన్నారు. ప్రజల సేవాయర్థం ఇంతటి పరికరాన్ని అందించిన నందిగామ నియోజవకర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకి కమిటీ చైర్మన్ తో పాటు డాక్టర్స్ సిబ్బంది కృతజ్ఞతలను తెలియజేయడం జరిగినది.

## వీరులపాడులో మొక్కజొన్న లారీ బోల్తా

**వీరులపాడు మార్చి 6 ప్రభాతవార్త:**

వీరులపాడు మండలం తోటమాల మూలమలుపు వద్ద మొక్కజొన్నతో వెళుతున్న లారీ అదుపుతప్పి పల్టి కొట్టింది సేకరించిన సమాచారం మేరకు ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం పాక్షికంగా ధ్వంసమైంది. లారీలోని డ్రైవర్ క్లీనర్ ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. తరచూ మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. అధికారులు స్పందించి రోడ్డు ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ పార్వతీ సాహిత సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మనోహర్

**నందిగామ, మార్చి 6, ప్రభాతవార్త**



పల్లెల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర పౌర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతి సహిత సంగమేశ్వరస్వామి ఆలయంలో నూతన దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలకు నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో తన చిరకాల మిత్రుడు గ్రామానికి చెందిన నందిగామ మల్లికార్జున శర్మ ఆహ్వానంపై మంత్రి మనోహర్ కేతవీరునిపాడు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. తన మిత్రుడైన మల్లికార్జున శర్మ దశాబ్దాల కాలంగా పిలుస్తున్న ఈనాటికి స్వామివారి అనుగ్రహంతో తాను ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మంత్రి మనోహర్‌కు ఆలయ అర్చక స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో పార్వతీ సహిత సంగమేశ్వరస్వామిప్రత్యేక పూజలు అనంతరం పురోహితులు ఆశీర్వచనం చేసిస్వామి వారి శేష వస్త్రం ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ విలేకరులతో మాట్లాడుతూ కేతవీరునిపాడు గ్రామంలో పురాతన శివాలయంలో ని పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి ఉత్సవమూర్తులు భిన్నము కావడంతో తన మిత్రుడు మల్లికార్జున శర్మ ఆహ్వానంపై ఈరోజు నూతన పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు మూడు రోజులుగా జరుగుతున్న పూజా కార్యక్రమంలో పాల్గొనటం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని గ్రామంలో స్వామివారి ఉత్సవ మూర్తుల పూజా కార్యక్రమాల్లో తో పండుగ వాతావరణం నెలకొని ఉన్నదని, గ్రామాలు అభివృద్ధి మరోపక్క సంక్షేమంతో పాటు యువతకు ఉపాధి కల్పన కల్పించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నంతో పాటు ఉపాధి కల్పన కల్పించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నంతోపాటు యువత ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా మన రాష్ట్రంలో పెట్టుబడులు పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంత్రి నాదెళ్ల మనోహర్‌కు ఎన్టీఆర్ జిల్లా హౌసింగ్ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కు భద్రత కల్పించాలని ఔట్సోర్సింగ్ యూనియన్ సభ్యులు పలువురు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పవర్ పవన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా దోబూచులాటలో ఉపవాస దీక్షాపరుల పరేషాన్

**ఎ కొండూరు, మార్చి 6, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరా దోబూచులాట వల్ల ముఖ్యంగా ఈ రంజాన్ మాసంలో ఉపవాస వ్రతాలు (రోజా) పాటిస్తున్న ముస్లీం సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని ఎ కొండూరు కంభంపాడు కృష్ణారావుపాలెం చీమలపాడు తదితర గ్రామాల్లో ముస్లీం సోదర సోదరీమణులు 10ఏళ్ల లోపు పిల్లలు ఉపవాస వ్రతాలు తెల్లవారుజామున 4 గంటల సమయమంలో సహరీ ప్రారంభం సాయంత్రం 6.20 గంటలకు ఇఫ్తార్ ఉపవాస విరమణ సుమారు ఉదయం నుండి సాయంత్రంవరకు 14 గంటలపాటు అన్నపానీయాలు ముట్టకుండా కఠోర నియమ నిష్టలతో రోజా పాటిస్తున్నారు. మగవారు మస్జీద్‌లలో ఉండి ఖురాన్ పఠనం మహిళలు ఇళ్ళలో ఉండి ఉపవాస వ్రతంతో ఖురాన్ పఠనం నమాజ్ (ప్రార్ధనలు) చేస్తున్నారు. ఈ సమయాల్లో కంభంపాడు చీమలపాడు ఎ కొండూరు విద్యుత్ సబ్ స్టేషన్ అధికారుల నిర్వాకంతో విద్యుత్ సరఫరా దోబూచులాడుతోంది. పగలనక రేయనక (పగలు, రాత్రి) తేడా లేకుండా గంటల కొద్ది విద్యుత్ సరఫరాలో కోత వల్ల అసౌకర్యానికి గురవుతున్నారు. ఇకనైనా ఈ రంజాన్ నెల మార్చి 31వరకు విద్యుత్ సరఫరాలో దోబూచులాట లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి తమ ఇబ్బందులు తొలగించాలని మండల ప్రాంత ముస్లీం మత పెద్దలు ఉపవాస దీక్షాపరులు మస్జీద్ కమిటీలు ముతవల్లీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మస్జీద్‌ల రిపేర్లకు నిధులు మంజూరు చేయాలని సిఎంకు ముస్లీ పెద్దల వినతి

**ఎ కొండూరు, మార్చి 6, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లీంల పక్షపాతి కావడం వల్ల పవిత్ర రంజాన్ మాసంలో రాష్ఠంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోని మస్జీద్‌ల రిపేర్ల కొరకు నిధులు విడుదల చేసి పుణ్యం కట్టుకోవాల్సిందిగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు ఎ కొండూరు విస్సన్నపేట గంపలగూడెం మండలంలోని ముస్లీం మత పెద్దలు విజ్ఞప్తి చేశారు. గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో మస్జీద్‌ల రిపేర్ల కొరకు ఒక్కో మస్జీద్‌కు రూ.25వేలు మంజూరు చేశారని, కాని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వంలో ఈ రిపేర్లకు నిధులు గాని రంజాన్ తోఫా గాని అందించలేదని దీనివల్ల అనేక మండల్లాలోని గ్రామాల్లో మస్జీద్‌లు అబివృద్ధికి నోచుకోలేక అధ్వాన్నంగా ఉన్నాయి. ఈ మస్జీద్‌లు రిపేర్లతో పాటు రంజాన్ బక్రీద్ పర్వదినాల్లో ప్రత్యేక ఈద్ నమాజ్‌లు జరిపే ఈద్గాలకు కూడా రిపేర్లకు రంగులు సున్న వాటికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని అలాగే రంజాన్ తోఫా అందించి పేద ముస్లీంలు రంజాన్ పండుగ ధనికులతో పాటు ఆనందంగా సంతోషంగా జరుపుకునే విధంగా సిఎం చంద్రబాబు కృషి చేసి ఆదుకోవాలని ముస్లీం మతపెద్దలు ముతవల్లీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 1వ వార్డులో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్ మండవ కృష్ణకుమారి

**నందిగామ, మార్చి 6, ప్రభాతవార్త**



ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాలతో పట్టణం లోని 1వ వార్డుల్లో ఛైర్మన్ కమిషనర్‌తో పాటు పంచాయతీ సిబ్బందితో పర్యటించారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీటి కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు వార్డు సచివాలయ సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండాలన వీధుల వెంట చెత్త సేకరణను ప్రతిరోజు తప్పనిసరిగా చేయాలని అన్నారు. మురుగు కాలవలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంటుతూ వాటిపై దోమలు ఉండకుండా బ్లీచింగ్ చెల్లించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఛైర్మన్ ఆదేశాలను జారీ చేయడం జరిగినది.అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగృహం లో విశ్రాంతి తీసుకుంటున్న తెదేపా నాయకులు కాసర్లకొండలరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ ఆనంద్ చాకిరి శ్రీనివాసరావు సీతారామయ్య సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 'పౌరుషం' సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది

## ప్రీ రిలీజ్ ఈవెంట్ లో దర్శకుడు షెరాజ్ మెహ్దీ..



షెరాజ్ మెహ్దీ దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా 'పౌరుషం ది మ్యాన్‌హుడ్'. యుటివి హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్‌ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో సుమన్ తల్వార్, మేకా రామ కృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, జ్యోతి రెడ్డి, శైలజ తివారీ, అనంత్, కనిక, జబర్దస్త్ కెవ్వు కార్తీక్, జబర్దస్త్ హీనా, జబర్దస్త్ కట్టప్ప, బాల గంగాధర్, వైజాగ్ షరీఫ్, లక్ష్మి, రవి వర్మ వంటి వారు నటిస్తున్నారు. చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, సంగీతం షెరాజ్ మెహ్దీ అందించారు. డివి ప్రభు ఎడిటర్ గా పనిచేస్తున్నారు. 'పౌరుషం ది మ్యాన్‌హుడ్ సినిమా మార్చ్ 7న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నేడు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్లో హీరో, దర్శకుడు, సంగీత దర్శకుడు షెరాజ్ మెహ్దీ మాట్లాడుతూ, ఇది నా మనసులోంచి వచ్చిన కథ. ఈ సినిమాలో సీన్స్, యాక్షన్స్, ఎమోషన్స్ నిద్రలో లేపి అడిగినా చెప్తాను. అంత బాగా తెలుసు. ఇంతకు ముందు 8 సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా చేసాను. ఇది తొమ్మిదో సినిమా. నిర్మాతలు నాకు ఫుల్ సపోర్ట్ ఇచ్చారు. నిర్మాత అశోక్ సర్ కి థ్యాంక్యూ. నేను ఇవ్వాళ సినిమా తీయగలిగాను అంటే అశోక్ సర్ వల్లే. ఇది నేను నా కళ్లతో చూసిన కథ. ఒకరి వల్ల మంచి వాళ్లు ఎలా సఫర్ అవుతారు అనే మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. అలాగే కమర్షియల్ సినిమా కూడా. సినిమాలో రొమాంటిక్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్ని ఉన్నాయి. హీరోయిన్ కనికా చాలా డిసిప్లీన్ అమ్మాయి. చాలా బాగా నటించింది. నటి మధి చిన్న ఏజ్‌లోనే స్టార్ స్టేటస్ తెచ్చు కుంది. రవి వర్మ, సుమన్ తల్వార్, జబర్దస్త్ నటీనటులు అందరు నటీనటులు ఈ సినిమా కోసం కష్టపడ్డారు. ఈ సినిమా ప్రతి అమ్మాయికి అంకితం. మార్చ్ 8 ఉమెన్స్ డే. ఒకరోజు ముందే ఇది రిలీజవుతుంది. ప్రపంచంలో ఆడ వాళ్లు లేకుండా మగవాళ్లులేరు. వాళ్ల సపోర్ట్‌తో మనంముందుకెళ్లాలి అని ఒక బ్యూటిఫుల్ కాన్సెప్ట్ పౌరుషం సినిమా. పౌరుషంగా ఉంటుంది. ఇది అందరూ థియేటర్‌కి వెళ్లి చూడాలి అని అన్నారు. నిర్మాత అశోక్ ఖుల్లార్ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చింది. మంచి కంటెంట్ ఇస్తున్నాం. మార్చ్ 7న గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం. అందరూ థియేటర్స్‌కి వచ్చి ఈ సినిమా చూడండి అని అన్నారు.

నటుడు గంగాధర్ మాట్లాడుతూ, ఈ సినిమాలో హీరోయిన్ అన్నయ్య పాత్రలో నటించాను. సుమన్ గారికి కొడుకుగా నటించాను. ఆమని గారు ఇందులో మంచి మెసేజ్ ఇచ్చారు. పిల్లలు ఎలా ఉండాలి చెప్పారు. ఫ్యామిలీ సెంటిమెంట్ సినిమా అన్నారు. కానీ హీరో శివ తాండవం చేశారు. ఇందులో సైన్స్, దేవుడు వేరు కాదు రెండూ ఒకటే అనే పాయింట్ ఉంటుంది. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు తెలిపారు. నటి కుష్బూ జైన్. ఈ సినిమాలో నేను ఒక చిన్న పాత్ర చేశాను. ఇంత మంచి సినిమాలో ఒక మంచి పాత్ర చేసినందుకు సంతోషంగా ఉంది. ఇది ఒక ఫ్యామిలీ డ్రామా సినిమా. ఫ్యామిలీ ఆడియన్స్ చూడాలి. అందరూ థియేటర్‌కి వెళ్లి చూడండి అని అన్నారు. హీరోయిన్ కనిక మాట్లాడుతూ నన్ను ఈ సినిమాకు క్యాస్టింగ్ చేసిన అరుణ్ కుమార్‌కి ధన్యవాదాలు. ఈ సినిమాలో నాకు ఛాన్స్ వచ్చిన్నందుకు సంతోషంగా ఉంది. ఈ సినిమాలో ఫ్యామిలీ డ్రామాతో పాటు యాక్షన్ కూడా ఉంది. మమ్మల్ని సపోర్ట్ చేయండన్నారు.

# 'మిస్టర్ రెడ్డి' టీజర్ లాంచ్



టీఎన్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద గోల్డ్ మ్యాన్ రాజా (టి. నరసింహారావుటీఎన్ఆర్) నటిస్తూ, నిర్మించిన చిత్రం 'మిస్టర్ రెడ్డి'. ఈ చిత్రానికి వెంకట్ వోలాద్రి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో టీఎన్ఆర్‌తో పాటుగా మహాదేవ్, అనుపమ ప్రకాష్, దీప్తి, భాస్కర్, మల్లికార్జున్, శంకర్ మహతి, రాధిక, ఏకే మణి, ఫణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. చిన్నతనంలో విడిపోయిన ప్రేమ జంట.. పెద్దయ్యాక మళ్లీ ఎదురు పడితే.. మళ్లీ ఆ ప్రేమ కోసం ప్రయత్నిస్తే ఎలా ఉంటుంది? అనే కాన్సెప్ట్‌తో మిస్టర్ రెడ్డి చిత్రాన్ని తెరకెక్కించారని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్, పట్నం సునీతా రెడ్డి, నల్లగొండ గద్దర్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. టీజర్ లాంచ్ అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ, 'మిస్టర్ రెడ్డి' టీం చాలా ఎనర్జీతో కనిపిస్తోంది. హీరో, నిర్మాత నరసింహా రెడ్డి చాలా యాక్టివ్‌గా, ఎనర్జిటిక్‌గా ఉన్నారు. మిస్టర్ రెడ్డి సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయాలిఅని అన్నారు. పట్నం సునీతా రెడ్డి మాట్లాడుతూ, 'మిస్టర్ రెడ్డి' లాంటి చిత్రాలు ఎక్కువగా సక్సెస్ అవ్వాలి. చిన్న చిత్రాలే ఇప్పుడు ఎక్కువగా విజయాన్ని అందుకుంటున్నాయి. 'మిస్టర్ రెడ్డి' సినిమా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అనిఅన్నారు. నల్లగొండ గద్దర్ మాట్లాడుతూ, నరసింహారెడ్డి నాకుచిన్నతనం నుంచీ పరిచయం. రంగారెడ్డి నుంచి హీరోగా, నిర్మాతగా ఎదగడం చూస్తే ఆనందంగాఉంది. ఈ సినిమా పెద్ద హిట్‌అవ్వాలి అని అన్నారు. హీరో గోల్డ్ మ్యాన్ రాజా మాట్లాడుతూ, మా టీజర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. మా సినిమా త్వరలోనే రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. దర్శకుడు వెంకట్ వోలాద్రి మాట్లాడుతూ, ఈ సినిమాను మేం అంతా చాలా కష్టపడి చేశాం. మా లాంటి కొత్త వారు చేసిన ఈ ప్రయత్నాన్ని అందరూ ఎంకరేజ్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.మహాదేవ్ మాట్లాడుతూ, ఇంత మంచి టీంతో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. అనుపమ ప్రకాష్ మాట్లాడుతూ, 'మిస్టర్ రెడ్డి' లాంటి మంచి చిత్రంలో నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్.ఇలాంటి సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయాలి అని అన్నారు.

# జాన్వీ కపూర్ పుట్టిన రోజు సందర్భంగా ఆర్‌సి16 టీం నుంచి స్పెషల్ పోస్టర్..



అందాల తార జాన్వీకపూర్, గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్‌తో కలిసి ఆర్‌సి 16లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. నేడు (మార్చి 6) జాన్వీకపూర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్‌సి 16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీకపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు.

జాన్వీకపూర్ ఫస్ట్ లుక్ వచ్చినప్పుడు అందరూ మెస్మరైజ్ అవుతారని టీం అంచనాలు పెంచేసింది. నవంబర్ 2024లో మైసూర్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీకపూర్ పాల్గొనబోతున్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.

ఈ చిత్రంలో కరుణాడ చక్రవర్తి, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకటసతీష్ కిలారు ఆర్‌సి 16ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

## 'సంతాన ప్రాప్తిరస్తు' టీజర్ రిలీజ్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు.దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ ను స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేశారు. 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా టీజర్ చూసి సందీప్ రెడ్డి వంగా హిలేరియస్‌గా ఎంజాయ్ చేశారు. సందీప్‌రెడ్డివంగా మాట్లాడుతూ, టీజర్ ప్రామిసింగ్‌గా ఉంది, 'సంతాన ప్రాప్తిరస్తు' మంచి ఎంటర్ టైనింగ్ మూవీలా అనిపిస్తోంది. అన్ని సీన్స్ నవ్వించాయి. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పనిచేసే హీరో విక్రాంత్ మీద వర్క్ ప్రెజర్ ఎక్కువే ఉంటుంది. సాఫ్ట్‌వేర్ ఫీల్డ్‌లో యూత్ లైఫ్‌కు విక్రాంత్ ఒక ఎగ్జాంపుల్‌గా కనిపిస్తాడు. అందమైన అమ్మాయి కల్యాణి(చాందినీ చౌదరి)ని ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. విక్రాంత్ స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటం ఈ కొత్త జంట పేరెంట్స్ కాలేకపోతారు. స్పెర్మ్ కౌంట్ పెంచుకునేందుకు వైద్యుల సలహాలు, డైట్ ఫాలో అవుతూ వందరోజుల్లో తన భార్యను ప్రెగ్నెంట్ చేయాలని ప్రయత్నాలు మొదలుపెడతాడు హీరో. ఈ ప్రయత్నంలో తను సక్సెస్ అయ్యాడా లేదా అనేది టీజర్‌లో ఆసక్తి కలిగించింది.

## ఆర్‌సి 16 కోసం .. శివరాజ్‌కుమార్ లుక్ టెస్ట్ పూర్తి



త్వరలో సెట్స్‌లోకి ఎంట్రీ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సంచలన దర్శకుడు బుచ్చి బాబు కలిసి ఆర్‌సి 16 (వర్కింగ్ టైటిల్)ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. ఇక కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటించనున్నారు. ఇటీవలే చిత్రబృందం శివన్న లుక్ టెస్ట్‌ని పూర్తి చేసింది. ఇక త్వరలోనే శివన్న షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఉండే శివ రాజ్‌కుమార్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించబోతోన్నారు.

ఆర్‌సి 16 షూటింగ్ గత ఏడాది ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత నవంబర్‌లో మైసూర్‌లో ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఇక ఈ మధ్యే టీం హైదరాబాద్‌లో కీలక షెడ్యూల్‌ను ఫినిష్ చేసింది. ఈ చిత్రంలో జగపతిబాబు, బాలీవుడ్ నటుడు మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

ఆస్కార్ విన్నింగ్ మ్యూజికల్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమా కోసం సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నాయి.




# 'కింగ్స్టన్' లాంటి ప్రాజెక్ట్ మరొకటి వస్తుందో లేదో చెప్పలేను

### హీరోయిన్ దివ్యభారతి ఇంటర్వ్యూ



హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా 'కింగ్స్టన్'. తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ప్యారల్ యూనివర్స్ పిక్చర్స్, జీ స్టూడియోస్ సంస్థలపై రూపొందింది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్. బ్యాచిలర్ తర్వాత జీవీ ప్రకాష్‌కుమార్ సరసన ఆవిడ మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా టాలీవుడ్ మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు

**హాయ్ దివ్యభారతి! ఎలా ఉన్నారు?**

నేను చాలా బావున్నాను అండీ. 'కింగ్స్టన్' పబ్లిసిటీ కోసం హైదరాబాద్ రావడం సంతోషంగా ఉంది.

**లాస్ట్ ఇయర్ మహారాజాలో మీరు కనిపించింది కాసేపే అయినా మంచి ఇంపాక్ట్ చూపించారు!**

థాంక్యూ.ఆ సినిమా తెలుగులోనూ మంచి విజయం సాధించింది. తమిళంలో నా పాత్రకు ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఇక్కడ నుంచి ఎన్నో ప్రశంసలు రావడం సంతోషంగా ఉంది.

**బ్యాచిలర్‌తో జీవీ ప్రకాష్‌కుమార్‌తో మీ పెయిర్‌కి మంచి పేరు వచ్చింది. మళ్ళీ ఈ సినిమాతో కాంబినేషన్ రిపీట్ అవుతోంది.**

అవును. 'బ్యాచిలర్' మంచి హిట్. అది తెలుగులో విడుదల చేస్తారని అనుకోలేదు. తెలుగులో రిలీజ్ చేశాక మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇది ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్‌కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా కింగ్స్టన్‌లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్‌కుమార్ చాలా కష్టపడ్డారు.

**కింగ్స్టన్‌లో యాక్షన్ సీన్లు చేసేటప్పుడు గాయాలు అయ్యాయని జీవీ ప్రకాష్ తెలిపారు. మరి మీకు?**

నాకు ఎటువంటి గాయాలు కాలేదు. మా యాక్షన్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ యాక్షన్ సీన్స్ కోసం కొంత ప్రిపేర్ అయ్యాను. సాధారణంగా హీరోయిన్లకు యాక్షన్ సీన్లు చేసే అవకాశం రాదు కదా! చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను.

**కింగ్స్టన్‌లో మీ క్యారెక్టర్ గురించి చెబుతారా?**

బ్యాచిలర్‌లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... కింగ్స్టన్‌లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరంలోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరోగాళ్ ఫ్రెండ్ రోల్. ఊరిని కాపాడటం కోసం హీరో ప్రయత్నిస్తే హీరోయిన్ ఎలాసాయం చేసింది? అతనితో సముద్రంలో ఎందుకు వెళ్ళింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**కింగ్స్టన్‌ను ఫ్రాంచైజీగా సినిమా తీస్తామని, మరో మూడు కథలు ఉన్నాయని చెప్పారు జీవీ ప్రకాష్. అందులో మీరోల్ ఉంటుందా?**

ఉంటుంది. తర్వాత పార్టుల్లో కూడా నా రోల్ కూడా కంటిన్యూ అవుతుంది.

**తెలుగు ఇంత బాగా మాట్లాడుతున్నారు. ఎక్కడ నేర్చుకున్నారు?**

తెలుగులో నేను ఒక సినిమా చేశా. సుడిగాలి సుధీర్ హీరోగా చేసిన గోట్ విడుదలకు రెడీ అవుతోంది. పైగా, నా అసిస్టెంట్ తెలుగు వ్యక్తి. అతని దగ్గర నేను తెలుగులో మాట్లాడతా.


## చియాన్ విక్రమ్ 'వీర ధీర సూరన్' పార్ట్ 2 మార్చి 27న తెలుగులో రిలీజ్

**చియాన్ విక్రమ్** మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్‌ప్యాక్డ్ మూవీ వీరధీర సూరన్ పార్ట్ 2. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్‌కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు.

పిక్చర్స్ రియా శిబు నిర్మించిన.వీర ధీర సూరన్ పార్ట్ 2 ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండ. రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు, ఈ చిత్రం మార్చి 27, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్. చియాన్ విక్రమ్‌దర్శకుడు అరుణ్ కుమార్‌నిర్మాత రియా శిబుల అద్భుతమైన అద్భుతమైన కొలాబరేషన్ లో వస్తున్న వీర ధీర సూరన్ పార్ట్ 2 పై ట్రేడ్ వర్గాలు, ప్రేక్షకులలో చాలా అంచనాలు వున్నాయి.



## 14నుంచి సోనీ లివ్‌లో అఖిల్ అక్కినేని 'ఏజెంట్' స్ట్రీమింగ్



గూఢచారి థ్రిల్లర్ చిత్రాలను అభిమానించే ప్రేక్షకులు ఇప్పుడు హై యాక్షన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను సొంతం చేసుకోవటానికి సిద్ధంకండి. డైరెక్టర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఖిల్ అక్కినేని హీరోగా నటించిన ఏజెంట్ మూవీ సోనీ లివ్‌లో ఉత్కంఠను పెంచే ఈ స్పై థ్రిల్లర్ మార్చి 14 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రికీ అనే టాలెంటెడ్ రా ఏజెంట్‌కు ఓ క్లిష్టమైన మిషన్‌ను పూర్తి చేయాల్సిన బాధ్యతను అప్పగిస్తారు. ది డెవిల్ అనే పిలవబడే రా చీఫ్ కల్నల్ మహాదేవ్ ఈ పనిని రికీకి అప్పగిస్తాడు. ఈ క్రమంలో రికీ రహస్యంగా ఈ పనిని పూర్తి చేసే పనిలో ఉంటాడు. మరో వైపు ధర్మ అలియాస్ గాడ్ అనే మాజీ రా ఏజెంట్ భారతదేశాన్ని నాశనం చేయటానికి పథకం వేస్తాడు. మిషన్ అనుకోని మలుపులు తీసుకుంటుంది. దీంతో ఏం జరుగుతుందో చూడాలనుకుంటున్న ప్రేక్షకుల అంచనాలు ఆకాశాన్నంటుతాయి. మమ్ముట్టి, డినో మోరియా, సాక్షి వైద్య, డెంజిల్ స్మిత్, విక్రమ్‌జీత్ విర్క్ తదితరులు నటించారు. వీరు తమ నటనతో సినిమాను మరింత ఆసక్తికరంగా మలిచారు. ప్రముఖ రచయిత వక్కంతం వంశీ అందించిన కథకు దర్శకుడు సురేందర్ రెడ్డి సినిమాకు స్క్రీన్‌ప్లేను కూడా రచించారు. ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా బ్యానర్స్‌పై రామబ్రహ్మం సుంకర, అజయ్ సుంకర, పతి దీపా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు.

7-3Pg5.qxd:7-3Pg5.qxd 01/01/01 7:23 AM Page 1



# ట్రావెల్ ఏజెంట్ల నిర్వాకంపై ఇడి నిఘా

## 11 మంది అక్రమవలసదారులకు నోటీసులు



**చండీఘుర్, మార్చి 6:** డంకీరూటులో అమెరికాకు వెళ్లి అక్కడ వలస ఇబ్బందులు ఎదుర్కొని భారత్‌కు అమెరికా ప్రత్యేకవిమానంలో వచ్చిన 11 మంది అక్రమవలసదారులకు ఇడి అధికారులు నోటీసులుజారీచేసారు. మొత్తం 11 మంది అక్రమ వలసదారులు ఇటీవలే అమెరికానుంచి భారత్‌కు వచ్చినసంగతి తెలిసిందే. ట్రావెల్ ఏజెన్సీలపై విచారణ జరిపేందుకుగాను ఇడి అధికారులు ముందు ఈ 11 మంది అభ్యర్థులకు నోటీసులు జారీచేసారు. ఒకరు హర్యానా వాసి కాగా మిగిలిన పది మంది పంజాబ్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ఇడి జలంధర్ కార్యాలయంలో వీరందరికి భిన్నమైన తేదీలిచ్చి విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీచేసారు. ఇడి వీరిపై పిఎంఎల్ఎ కింద విచారణ చేసేందుకు నిర్ణయించింది. ఇడి ఇప్పటికే 15 కేసులను విశ్లేషించింది. అంతేకాకుండా 11 మంది వలసదారుల చిరునామాలను కూడా తీసుకుని వారినుంచి మొత్తం సమాచారం రాబట్టాలని నిర్ణయించింది. 15 కేసులు ఇప్పటికే పంజాబ్ పోలీసులు నమోదుచేసారు. అయితే పోలీసుల నుంచి ఈ వివరాలు ఎంతమాత్రం తీసుకోకుండా ఇడి నేరుగా విచారణచేపట్టిందని సమాచారం. డంకీ రూట్ అంటేనే ట్రావెల్ ఏజెంట్లు నిర్వహించే అత్యంత గోప్యత కలిగిన అక్రమరూటు. విమానయానం, అడవులు, నదులు దాటుకని మెక్సికో చేరి అక్కడినుంచి అమెరికాలోకి ప్రవేశించేందుకు వీలు కలుగుతోంది. రాష్ట్రప్రభుత్వ అధికారులు వీరినుంచి ప్రాథమిక డేటా సేకరించారు. అమృత్‌సర్ ఎయిర్‌పోర్టులో వీరందరినీప్రశ్నించిన తర్వాత ట్రావెల్ ఏజెంట్లు వీరినుంచి మొత్తం రూ.44 కోట్లు వసూలుచేసినట్లు తేలింది. ప్రతి ఒక్కరూ సగటున 40 నుంచి 50 లక్షల రూపాయలు అమెరికా చేరేందుకు ఖర్చుచేసారని వీరంతా డంకీ రూటులోనే వెళ్లినట్లు తేలింది. మొత్తం 345 మంది అక్రమ వలసదారులను అమెరికా తమ సైనిక విమానంలో నేరుగా భారత్‌కు అప్పగించింది. వీరిలో 131 మంది పంజాబ్‌కు చెందినవారే, నాలుగు బ్యాచ్‌లుగా వీరు అమెరికా నుంచి వచ్చేసారు. అక్రమ వసలపై అమెరికా ఉక్కుపాదం నమోదుచేసినప్పటినుంచి ఇలాంటి వారికి కష్టాలు ఎదురయ్యాయి.

మొదటి విమానం ఫిబ్రవరి ఐదో తేదీ ల్యాండ్ అయింది. 104 మంది ఉంటే వారిలో 31 మంది పంజాబ్‌కు చెందినవారే. రెండో విమానం ఫిబ్రవరి 15వ తేదీ 116 మందితో భారత్‌కు వచ్చింది. వారిలో 65 మంది పంజాబ్‌కు చెందినవారే కావడం గమనార్హం. ఆ మరుసటి రోజే మరో విమానం 112 మందితో వచ్చింది. వారిలోకూడా 31 మందిపంజాబ్‌కు చెందిన వారున్నారు.

చివరిబ్యాచ్‌లో 12మంది వలసదారులు వచ్చారు. ఫిబ్రవరి 23వ తేదీ వచ్చిన వీరు పనామానుంచి టర్కిష్ ఎయిర్‌లైన్స్ విమానంలో వచ్చారు. గడచిన మూడేళ్లలో పంజాబ్‌లో మొత్తం 3225 ఎఫ్‌ఐఆర్‌లు ట్రావెల్ ఏజంట్లపై నమోదయ్యాయి. 1100 కేసులు నమోదయ్యాయి. పంజాబ్ మానవ అక్రమరవాణా నిరోధక చట్టం కింద వీరిపై కేసులు నమోదుచేసారు.



## వలసదారుల తరలింపునకు
# యుద్ధ విమానాలు వద్దు
### ఆ భారీ ఖర్చు తగదంటున్న యుఎస్ అధికారులు

**వాషింగ్టన్, మార్చి 6:** అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వారిని ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు పంపుతున్నారు. సైనిక విమానాల్లో వారిని తరలిస్తుండడంతో అగ్రరాజ్యానికి ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. ఈ భారీ ఖర్చులను గమనించిన అధికారులు.. రాబోయే రోజుల్లో యుద్ధ విమానాలను పంపించడానికి నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారని అమెరికా మీడియా సంస్థల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ బహిష్కరణ ఆపరేషన్‌లో యుద్ధవిమానాలు ఉపయోగించడం అత్యంత ఖరీదులో కూడుకున్నదని ట్రంప్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. డిపోర్టేషన్‌కోసం ప్రస్తుతం ఎలాంటి విమానాలు షెడ్యూలు చేయలేదని రక్షణశాఖ అధికారులు తెలిపారు. మార్చి ఒకటికే ఒక విమానం షెడ్యూలు అయిందని వెల్లడించారు. ప్రస్తుతం ఈ తరలింపునకు ఇచ్చిన విరామం పొడిగించవచ్చని లేక శాశ్వతంగా చేయొచ్చని చెప్పారు.

బహిష్కరణ ఆపరేషన్‌లో భాగంగా ఇటీవల గ్వాటెమాలా, పెరూ, హోండూరస్ తదితర దేశాలకు అమెరికా వందల మంది అక్రమ వలసదారులను తరలించింది. గ్వాటెమాలాకు పంపించేందుకు ఒక్కో వ్యక్తికి 4,675 డాలర్లు ఖర్చయినట్లు అంచనా. సాధారణ టికెట్ 853 డాలర్లతో పోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. ఇక ఐసిఇ ఛార్టర్డ్ విమానాల కన్నా సైనిక విమానాలే ఖరీదనవి. ఈ ఛార్టర్డ్ విమానాలపై గంటకు 17,000 డాలర్లు చొప్పున ఒక్కక్కరిపై 630 డాలర్ల వ్యయం అవుతుంది. అదే సి-17 అయితే గంటకు 28,500 డాలర్ల వ్యయం పడుతుంది. ఈ లెక్కలు మొత్తం అమెరికా నుంచి గ్వాటెమాలకు మాత్రమే. అదే భారత్ వరకు అయితే వ్యయం భారీగా పెరిగిపోతోంది. కమర్షియల్ విమానాల మాదిరిగా కాకుండా సైనిక విమానాలు భిన్నమైన మార్గాల్లో వెళ్తుంటాయి. ఇతర దేశాల్లో గగనతల నిబంధనలు, మిలిటరీ బేస్‌లో ఇంధనం నింపుకోవడం ఇతరత్రా కారణాలతో వీటి ప్రయాణ మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే, భారత వలసదారుల విమానం అమెరికా నుంచి బయల్దేరిన తొలి విమానం దాదాపు 43 గంటల తర్వాత అమృతసర్‌లో దిగింది.

ఈ గణాంకాలనుబట్టి విమానం తిరుగు ప్రయాణాన్నికూడా కలుపుకుంటే..వలసదారుల తరలింపునకు మొత్తంగా 1 మిలియన్ డాలర్ల పైనే ఖర్చుఅయినట్లు సదరు కథనాలు వివరించాయి. అంటే, ఒక్కో వలసదారుడిపై 10వేల డాలర్లకు(రూ.8.74లక్షలు)పైనే అమెరికా వెచ్చించినట్టయ్యింది. భారత వలసదారులను అమెరికా ఇప్పటికి పలు విమానాల్లో తరలించింది.



షార్‌లో ముంబై ఐఐటి రామసుబ్రహ్మణ్యన్‌ను సత్కరిస్తున్న రాజరాజన్

## శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ఎన్నో విజయాలు
### ముంబై ఐఐటి ప్రొఫెసర్ కె.రామసుబ్రహ్మణ్యన్

**శ్రీహరికోట (తడ), మార్చి 6 ప్రభాతవార్త:** శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ఎన్నో విజయాలు సాధించిందని, భవిష్యత్తులోను భావితరాలకు ఉపయోగపడే పరిశోధనలు మనకు సాధ్యమేనని ముంబై ఐఐటి ప్రొఫెసర్ కె.రామ సుబ్రహ్మణ్యన్ పేర్కొన్నారు. గురువారం సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లో జాతీయ సైన్స్ డే ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. స్థానిక బ్రహ్మ ప్రకాష్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రామ సుబ్రహ్మణ్యన్ ది లాస్ట్ ప్రెజర్ ఆఫ్ ఇండియన్ సైన్స్ అనే టాపిక్ గురించి ప్రసంగించారు. భారతదేశం పురాతన కాలం నుంచి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించిందని గుర్తు చేశారు. షార్‌డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదట సివి రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రొఫెసర్ రామ సుబ్రహ్మణ్యన్‌ను డైరెక్టర్ ఘనంగాసన్మానించారు. కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డిమాట్లాడుతూ సైన్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు.

## చత్తీస్‌గఢ్‌లో వింతవ్యాధితో 13 మంది మృతి!

**చత్తీస్‌గఢ్, మార్చి 6:** గుర్తుతెలియని వ్యాధితో చత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని ఓ గ్రామంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారంటూ వస్తోన్న వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. ఒక నెలలోనే ఆ మరణాలు సంభవించినట్లు వాటి సారాంశం. ఈ వార్త తెలియగానే వైద్యవిభాగం అప్రమత్తమైంది. ప్రభావిత గ్రామం ధనికోర్తాలో వైద్య సేవలు అందిస్తోంది. భాధితుల్లో ఛాతినొప్పి, విడవకుండా దగ్గువంటి లక్షణాలు కనిపించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నారు. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఆ గ్రామంలో దాదాపు ప్రతిఇంటిలోని వ్యక్తులకు ఈ వ్యాధి లక్షణాలు కనిస్తున్నట్లు వెల్లడించాయి. ఈ మిస్టరీ వ్యాధిపై వార్తలపై సుక్మా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కపిల్‌దేవ్ కశ్యప్ మీడియాతో మాట్లాడారు.

కొద్దిరోజులుగా అయిదుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వారిలో ముగ్గురు వృద్ధాప్య సమస్యలతో చనిపోయారు. మిగతా ఇద్దరి మృతికిగల కారణాలను పరిశీలి స్తున్నాం అని చెప్పారు. ఇప్పటివరకు గుర్తించిన దాని ప్రకారం వాతావరణంలో మార్పులు, మహువా పంట సేకరణ కారణాలు కావొచ్చని చెప్పారు. ఈ పంట సేకరణ నిమిత్తం గ్రామ స్తులు రోజంతా అటవీ ప్రాంతంలోనే ఉంటారు. దాంతో వారు డీహైడ్రేషన్‌కు గురై, అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు.

## సౌదీ అరేబియాలో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

**దుబాయి, మార్చి 6:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష విధించారు. వేరువేరు హత్యకేసుల్లో దోషులుగా తేలడంతో ఇద్దరు వ్యక్తులకు ఉరిశిక్ష అమలుచేసారు. భారత విదేశాంగశాఖగురువారం ఈసమా చారం ప్రకటించింది. నిందితులు కేరళకు చెందిన మహ్మద్‌రినాష్ అరంగిలోట్టు, మురళీధరన్ పెరుమ్‌తట్ట వలప్పిల్‌గా వెల్లడించింది. ఒక యుఎఇ వాసిని హత్యచేసిన కేసులో మహ్మద్ రినాష్ దోషిగా తేలాడు. ఇక మురళీ ధరన్‌కు ఒక భారతీయుడిని హత్యచేసిన కేసులో శిక్ష పడింది. ఇద్దరికీ మరణశిక్ష విదిస్తూ యుఎఇలోని అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ కాసెషన్ తీర్పు వెలువరించింది. శిక్ష అమలుపై యుఎఇ అధికారులు భారత రాయబార కార్యాలయానికి సమాచారం అందించారు.

# మానాన్నవల్లే రెండుసార్లు కుర్చీని కాపాడుకున్నావ్!

### నితీశ్‌పై మండిపడిన ఆర్జేడిచీఫ్ తేజస్వియాదవ్



**పాట్నా, మార్చి 6:** అసెంబ్లీ సాక్షిగా జెడియు, ఆర్జేడి అదినేతలమధ్య జరుగుతున్న చర్చల్లోని రచ్చ బీహార్ రాజకీయాలను ప్రభావితంచేస్తోంది. దీనికితోడు ఈఏడాది చివరిలోపు ఎన్నికలకు వస్తుండటంతో స్థానిక రాజకీయపార్టీల్లో వేడి ఇప్పటినుంచే ప్రారంభం అయింది. బీహార్ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఆర్జేడి సమావేశాల్లో జెడియు అధినేత సీఎం నితీష్ కుమార్‌ను ఇరుకున పెట్టేందుకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. మీ తండ్రిని నేను రెండుసార్లు సిఎం చేసానని నితీశ్‌చేసిన వ్యాఖ్యలపై తేజస్వి మండిపడ్డారు. నాతండ్రివల్లనే నితీష్‌కుమార్ రెండుసార్లు సిఎం పదవిని కాపాడుకోగలిగారని, ప్రభుత్వం రద్దుచేసి మళ్లీ ముఖ్యమంత్రి కాగలిగారని గుర్తుకురాదా అని ప్రశ్నించారు. వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ లబ్ధికోసం పాకులాడుతున్నారని తేజస్వి అన్నారు. తన తండ్రి లాలూప్రసాద్ రెండుసార్లు ఎమ్మెల్యేగాను, ఎంపిగా కూడా వచ్చారని, నితీష్ కుమార్ అధికారంలోకి వచ్చేముందే ఆయన రాజకీయాల్లో కీలకంగా నిలిచారన్నారు. కేంద్ర మంత్రిగాను, రాష్ట్రముఖ్యమంత్రిగాను పనిచేసిన తనతండ్రి అనేక మంది ప్రధానుల కెరీర్‌ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఇపుడు ఆవిషయాలన్నీ ప్రత్యేకించి చెప్పనవసరం లేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో నితీశ్‌కుమార్ లాలూ ప్రసాద్ రాజకీయ కెరీర్‌ను తీర్చిదిద్దడంలో తానే కీలకంగా వ్యవహరించారని, నీకు ఏమీ తెలియదు. నువ్వొక చిన్న పిల్లాడివి అంటూ తేజస్విని ఉద్దేశించి వ్యాఖ్యలుచేసారు.

లాలూప్రసాద్, రబ్రీదేవి హయాంలను నితీశ్‌కుమార్ తన హయాంతో పోల్చుకోవడంతో తేజస్వి జోక్యంచేసుకుని వాస్తవాలు కప్పిపెడుతున్నారని ఆరోపించారు. తన ప్రభుత్వ ప్రగతిని వివరించేందుకు అసెంబ్లీలో సిఎం నితీశ్ ఏకరువుపెడుతుండగా తేజస్వి అడ్డుతగిలారు. 2005కు ముందు బీహార్‌ప్రజలు బయట తిరిగేందుకే భయపడేవారని, రోడ్లు లేవని, విద్యుత్ లేదని, తాను ఒక కేంద్రమంత్రిగాను, ఎంపిగా కూడా కేంద్రంలో పనిచేసానని అనేక ప్రాంతాలకు రాష్ట్రంలో కాలినడకన వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఆర్జేడి హయాంలో మతపరమైన ఘర్షణలను కూడా ప్రస్తావిస్తూ మా పరిధిలో కఠినమైన కార్యాచరణ అమలుచేసామన్నారు. తేజస్వి వెంటనే స్పందిస్తూ నూరుశాతం డొమిసైల్‌పాలసీని బీహార్‌లో అమలుచేసామని, యూత్ కమిషన్‌ను ఏర్పాటుచేసి యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేసామన్నారు.

## పాక్, అఫ్ఘానీయులపై అమెరికా ట్రావెల్ బ్యాన్!

**వాషింగ్టన్, మార్చి 6:** దేశీయంగా ఉద్యోగాల కోత, విదేశాలపై సుంకాల విధింపుతో దూకుడుగా వ్యవహరిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. పలు దేశాల నుంచి వచ్చే వారిపైనా నిషేధం విధించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా పాకిస్థాన్, అఫానిస్థాన్‌లపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం. భద్రతా కారణాల దృష్ట్యా ట్రంప్ యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకోనుందని, వచ్చే వారమే ఇది అమలులోకి రానున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడైన సమయంలో కొన్ని ముస్లిం దేశాల పౌరులను అమెరికాలోకి అనుమతించడంపై నిషేధం విధించారు. అనేక పరిశీలనల తర్వాత 2018లో అక్కడి సుప్రీంకోర్టు కూడా ఆ నిర్ణయాన్ని సమర్థించింది. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జో బైడెన్ సర్కార్.. ట్రంప్ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసింది. అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అనేక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. ఇందులో అమెరికాలోకి ప్రవేశించే విదేశీయుల నుంచి జాతీయ భద్రతా ముప్పు పొంచి వుందా అన్న విషయాన్ని ముందే గుర్తించే కార్యనిర్వాహక ఆదేశంపైనా సంతకం చేశారు. దీని ప్రకారం.. పాక్షికంగా లేదా పూర్తిగా ప్రయాణ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను రూపొందించి మార్చి 12లోగా సమర్పించాలని కేబినెట్ సభ్యులను ఆదేశించారు. ఇందులో భాగంగా పూర్తిగా నిషేధం కోసం సిఫారసు చేసిన జాబితాలో అఫ్గానిస్థాన్ ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ జాబితాలో పాకిస్థాన్‌ను కూడా చేర్చనున్నట్లు సమాచారం. అఫ్ఘాన్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ఉన్న అమెరికా సేనల కోసం పనిచేసిన స్థానికులపై తాలిబన్లు ప్రతీకారం తీర్చుకోనున్నారనే భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వేలాది మంది అఫ్ఘాన్ పౌరులు అమెరికాలో శరణార్థులు లేదా ప్రత్యేక వలసవాదుల కింద వీసా పొందారు. ఒకవేళ నిషేధం అమల్లోకి వస్తే వీరందరిపై తీవ్ర ప్రభావం చూపనుందని తెలుస్తోంది.

## పునర్విభజనతో పెరగనున్న సెంట్రల్ ఇండియా సీట్లు

### అందుకే కుటుంబ నియంత్రణలో వెనుకంజ: ఎంపి మనీశ్‌తివారి



**న్యూఢిల్లీ, మార్చి 6:** వన్‌ఓట్ వన్‌వాల్యూ సిద్ధాంతం అమలవుతుందన్న అంచనాలతో మధ్య భారతావని రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించడంలో వెనుకంజ వేస్తున్నాయని, జనాభా తగ్గితే తమకు నియోజకవర్గాలు తగ్గుతాయన్న భావన ఆరాష్ట్రాల్లో మొదలయిందని కాంగ్రెస్ నాయకుడు మనిశ్ తివారి అన్నారు. లోక్‌సభ ఎంపి అయిన తివారి మాట్లాడుతూ తమిళనాడులో జరిగిన అఖిలపక్ష సమావేశం జనాభా ఆధారిత పునర్విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన అంశాన్ని గుర్తుచేసారు. 1971నాటి జనాభా ఆధారంగా మాత్రమే జరగాలని తమిళనాడు డిమాండ్‌చేసిన అంశాన్ని గుర్తుచేస్తూ ఇపుడు సెంట్రల్ ఇండియా రాష్ట్రాలన్నీ కూడా కుటుంబ నియంత్రణ అమలుచేయకుండా జనాభా పెరుగుదలకు విపరీత కృషిచేస్తున్నాయని సెటైర్లు వేసారు. వన్ ఓట్ వన్ వాల్యూకింద అమలు చేస్తే దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు తగ్గిపోతాయని, కేవలం సెంట్రల్ ఇండియా రాష్ట్రాలు మాత్రమే లబ్ధిపొందుతాయని ఆయన అన్నారు. వన్ సిటిజన్ వన్ ఓట్ అండ్ వన్ వాల్యూ ప్రాతిపదికన అమలుచేస్తే లోక్‌సభ, రాజ్యసభల్లోకూడా సీట్లు దక్షిణాదికి తగ్గుతాయన్న వానదల్లో వాస్తవంలేకపోలేదని అన్నారు. పంజాబ్, హర్యానాల్లో పునర్విభజన తర్వాత 18 సీట్లుగా మారతాయి. ప్రస్తుతం పంజాబ్‌లో 18, హర్యానాలో 10 సీట్లు అవుతాయన్నారు. ఈప్రాతిపదికన లోక్‌సభస్థానాలు రెండు రాష్ట్రాలు కూడా తగ్గుతాయని అన్నారు. ఇదేతీరులో హిమాచల్‌లో ప్రస్తుతం ఉన్న సీట్లు అలాగే ఉంటాయని చెప్పలేమని, జమ్ము కాశ్మీర్‌లో ఉన్న ఆరుస్థానాలు తొమ్మిదికి పెరుగుతాయని చండీఘర్ నుంచి ఎంపి అయిన మనీశ్ తివారి అన్నారు. ఏరాష్ట్రానికి అన్యాయం జరక్కుండా చూడాలంటే ఒక కొత్త ఫార్ములాను పునర్విభజనకోసం తీసుకురవాలని ఆయన సూచించారు.1971 జనాభా లెక్కల ఆధారంగా రాబోయే 30 ఏళ్లపాటు నియోజకవర్గాల పునిర్విభజనకు ప్రామాణికంగా తీసుకోవాలని జెపిసి కమిటీలో కోరారు.

## హెచ్1బి వీసాదారులకు పొంచి ఉన్న ముప్పు!

**వాషింగ్టన్, మార్చి 6:** అక్రమవలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ యంత్రాంగం కఠిన కార్యాచరణ అమలుచేస్తుండటం, వీసా గడువుముగిసిన వారిపైనా చర్యలు తప్పవన్న హెచ్చరికలతో ఇపుడు హెచ్‌వన్‌బి వీసాదారులకు ఆందోళన పెరిగింది. లక్షమందికిపైగా భారతీయులు అమెరికా బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. డిపెండెంట్ వీసాతో తల్లితండ్రులతోకలిసి వెళ్లగా వీరి వయసు 21 ఏళ్లు నిండటమే ఇందుకు ముప్పుగా మారింది. హెచ్‌వన్‌బి వీసాదారులు పిల్లలు డిపెండెంట్ హెచ్4 వీసాకింద అమెరికాకువెళ్లవచ్చు. మైనర్‌గా వెళ్లిన వీరికి 21 ఏళ్లు నిండేవరకూ ఈ వీసా పనిచేస్తుంది. అనంతరం కొత్త వీసా పునరుద్ధరణకు రెండేళ్ల గవువు ఉంటుంది. ఇలా డిపెండెంట్ వీసా గడువు ముగింపు స్థితికి చేరిన భారతీయ చిన్నారులు సుమారు 1.34 లక్షలుగా ఉన్నారని అంచనా. వీసా గడువు ముగిస్తే వారు ఉన్నతచదువులకోసం ఎఫ్1 వీసా పొందే అవకాశం ఉన్నా అనేక సవాళ్లు, సమస్యలున్నాయి. అంతర్జాతీయ విద్యార్థులకింద నమోదయితే స్కాలర్‌షిప్ సహా ఇతర ప్రభుత్వ సాయానికి దూరం అవుతామనే ఆందోళన వారిలో ఉంది. అయితే వీసా పునరుద్ధరణకు ఉన్న రెండేళ్ల సడలింపు నిబంధనపై న్యాయస్థానాలు వ్యక్తంచేసిన అభిప్రాయాలు తాజా ఆందోళనకు కారణం అవుతున్నాయి. ఇప్పటివరకూ డిపెండెంట్ చిన్నారులు సహా సరైన పత్రాలులేని వలసదారులకు డిఎసిఎ నిబంధన రక్షణగా ఉండేది. డిఫర్డ్ యాక్షన్ ఫర్‌చైల్డ్‌హుడ్ అరైవల్స్ నిబంధనకింద మినహాయింపులుండేవి. డిఎసిఎ రక్షణ చట్టవిరుద్ధమని వర్క్‌పర్మిట్‌పొందలేరని టెక్సాస్‌కోర్టు తీర్పు వెల్లడించడంతో ఇపుడు వీరందరికి గడ్డుసమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈనిబంధన లేకపోతే భారతీయ చిన్నారుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందనే ఆందోళన ఉంది. దీనికితోడు వీరి తల్లితండ్రులు గ్రీన్‌కార్డుకోసం దరఖాస్తుచేసుకోగా నిరీక్షణ సమయం అనేక సంవత్సరాలు ఉండటం మరో సమస్యగా మారింది.

## జార్ఖండ్ ప్రతిపక్షనేతగా బాబూలాల్ మరాండి



**రాంచి, మార్చి 6:** సుదీర్ఘ తరజ్జనబర్జనల అనంతరం జార్ఖండ్ అసెంబ్లీలోప్రతిపక్ష నాయకుడిగా బాబూలాల్ మరాండి ఎంపకయ్యారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా ఉన్న బాబూలాల్ బిజెపి కేంద్రకార్యాలయంలో ఆపార్టీ శాసనసభా పక్షనాయకునిగా ఎంపకియ్యారు. కేంద్రపరిశీలకులు ఎం లక్ష్మణ్, భూపేంద్ర యాదవ్‌లు సమక్షంలో జరిగిన సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలు మరాండిని శాసనసభాపక్షనేతగా ఎన్నుకున్నారు. జార్ఖండ్ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగాఉన్న మరాండి 2000వ సంవత్స రంలో ఆవిర్భావంనుంచి కీలకంగా వ్యవహరించారు. అంతేకాకుండా రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగాపనిచేసారు. కోడెర్మా లోక్‌సభ స్థానం నుంచి 1998లో ఎంపిగా కూడా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రిగా దిగిపోయిన తర్వాత బిజెపిని 2006లో వీడివెళ్లారు. సొంతపార్టీ ఏర్పాటు చేసారు. జార్ఖండ్ వికాస్‌మోర్చా (ప్రజాతాంత్రిక్) ఏర్పాటుచేసారు. ఆ తర్వాత మళ్లీ 2020లో బిజెపిలోచేరి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగారు. ఆయనకున్న విశేషానుభవం రీత్యా మరాండినే శాసనసభా పక్షనేతగా ఎంపిక చేసింది. ఈ ఏడాదిజనవరి ఐదున సుప్రీంకోర్టు నుంచి వెలువడిన మార్గదర్శకాల తర్వాత ఈ నియామకం జరిగింది. సుప్రీం వారంరోజుల్లోపు ప్రతిపక్షనేతను ఎంపికచేసి కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. గడువు జనవరి 12గా విధించింది. అయితే పార్టీ నెలన్నర రోజుల పాటు జాప్యంచేయడం ఆతర్వాత పార్టీనేతను ఎంపిక చేయడంజరిగింది. మరాండికి ఈ పదవి కొత్తేమీ కాదు. గత అసెంబ్లీలోకూడా ఆయన ఎల్వోపీగా పనిచేసారు. పార్టీఫిరాయింపుల నేపథ్యంలో ఆయన్ను గుర్తించడంలేదని స్పీకర్ తిరస్కరించారు. ఫలితంగా ప్రతిపక్ష నేత లేకుండానే జార్ఖండ్ అసెంబ్లీ కొనసాగింది. జెవిఎంను బిజెపితో విలీనం చేసిన ఐదేళ్ల తర్వాత అమర్ కుమార్ బౌరిని ప్రతిపక్షనేతగా నియమించారు. ఇపుడు అన్నీ క్లియర్ అయి మరాండిప్రతిపక్ష నేతగా సత్వరమే బాధ్యతలు తీసుకోనున్నారు.

## భారత్‌కు అప్పగిస్తే చిత్రహింస పెట్టి చంపేస్తారు
### ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవూర్ రాణా



**న్యూయార్క్, మార్చి 6:** ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవూర్ రాణా.. అమెరికా సుప్రీం కోర్టులో అభ్యర్థన పెట్టుకున్నాడు. భారత్‌కు తనను అప్పగించవద్దు అనికోరాడు. రాణా అప్పగింతకు ట్రంప్ సర్కారు ఇటీవల పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. అయితే ఇండియాకు తనను అప్పగిస్తే, ఆ దేశం తనను చిత్రహింస పెడుతుందని తన అభ్యర్థన లేఖలో అమెరికా సుప్రీంకోర్టుకు తెలిపాడు. అప్పగింతపై తక్షణమే స్టేవిధించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని రాణా కోరాడు. ఉగ్రదాడి కేసులో ఇండియాలో విచారణ చేపడితే, తాను ఎక్కువ కాలం జీవించలేనని రాణా తన అభ్యర్థనలో వెల్లడించారు. ఒకవేళ స్టే ఇవ్వకుంటే, దీనిపై సమీక్ష ఉండదని, అమెరికా కోర్టులు తమ పరిధిని కోల్పోతాయని, ఇక రాణా సజీవంగా ఉండలేడని సుప్రీంకోర్టు పిటిషన్‌లో తెలిపాడు. పాకిస్థాన్ మూలాలు ఉన్న ముస్లింను కాబట్టి.. ఒకవేళ భారత్‌కు అప్పగిస్తే, తనను ఆ దేశం వేధిస్తుందన్నాడు. గతంలో పాక్ ఆర్మీలో పని చేశానని, 2008 ముంబై దాడులతో లింకుందని ఆరోపిస్తున్నారని, తన ఆరోగ్యం దృష్ట్యా భారత్‌కు తనను అప్పగించవద్దు అని ఆయన కోరాడు. 2023 మానవ హక్కుల నివేదిక ప్రకారం.. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం మైనారిటీలను వ్యవస్థీకృతంగా వివక్షకు గురిచేస్తున్నదని, అక్కడ ప్రభుత్వం చాలా నిరంకుశంగా మారిందని, ఒకవేళ భారత్‌కు అప్పగిస్తే తనకు చిత్రహింస జరుగుతుందని తన అభ్యర్థనలో రాణా పేర్కొన్నాడు. పాకిస్థానీ అమెరికా ఉగ్రవాది డేవిడ్ కోల్మన్ హెడ్లీకి సన్నిహితుడు తహవూర్ రాణా. 2008, నవంబరు 26న ముంబైలో జరిగిన పేలుళ్లలో హెడ్లీ ప్రధాన నిందితుడు. రాణాకు పాక్‌లోని లష్కరే తోయిబా, ఐఎస్ఐ ఉగ్ర సంస్థలతో లింకు ఉన్నది.

## ఉదయనిధి స్టాలిన్‌పై కొత్తకేసులేవీ నమోదుచేయొద్దు
### సుప్రీం తాజా ఆదేశాలు

**చెన్నై, మార్చి 6:** డిఎంకెనేత తమిళనాడు డిప్యూటి సిఎం ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు ఊరట నిచ్చింది. సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకుగాను కొత్తకేసులు ఏవీ నమోదుచేయవద్దని సర్వోన్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు జారీచేసింది.కాగా సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్‌చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆయనవ్యాఖ్యలపై హిందూ సంఘాలు పలువురు తీవ్రంగా తప్పుపట్టారు. ఇక ఆయన వ్యాఖ్యలపై దేశవ్యాప్తగా పలు రాష్ట్రాల్లోఅనేక ఎఫ్‌ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. తాజాగా బీహార్‌లో ఇదే అంవంపై మరోకేసు నమోదయింది. దీనితో ఉదయనిధి స్టాలిన్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదయిన బహుళ ఎఫ్‌ఐఆర్‌లను ఏకీకృతం చేయాలనికోరుతూ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ లతోకూడిన ధర్మాసనం గురువారం విచారణ చేసింది.

సనాతన ధర్మం అంశంలో కోర్టు అనుమతి లేకుండా ఉదయనిధి స్టాలిన్‌పై కొత్తకేసులు ఏవీ నమోదుచేయవద్దని ఆదేశించింది. 2023లో చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మ డెంగ్యూ మలేరియా లాంటిదని, నిర్మూలించాల్సిందేనని వ్యాఖ్యలు చేసారు. దీనితో స్టాలిన్ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి.

## పోలవరంపై మాట్లాడే నైతిక హక్కు వైకాంగ్రెస్‌పార్టీకి లేదు

**విజయవాడ మార్చి 06 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పై మాట్లాడే నైతికత, వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు ఉచ్చరించే హక్కు వైకాంగ్రెస్‌పార్టీకి లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యానించారు.. ఐదేళ్ల అధికారం ఇస్తే పోలవరం విషయంలో గాడిదలు కాశారా? అని "ఎక్స్"లో వైకాంగ్రెస్‌పార్టీ నేతలపై షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండగాతట్టెడు మట్టి అయినా తీశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు అంగీకరించింది మీరు కాదా? ప్రధానికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్ల మేరకే నిధులు విడుదల చేయాలని అడగలేదా? పోలవరం అథారిటీ ఇచ్చిన నివేదిక ప్రాజెక్టుపై మీ నిర్లక్ష్యానికి నిదర్శన కాదా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు పై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్దాలు చెబుతోంది. ఎత్తు తగ్గించి 194 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం నుంచి 114 టీఎంసీలకు పరిమితం చేశారు. ఎత్తు తగ్గింపు అవాస్తవమైతే కేంద్రంతో వెంటనే అధికార ప్రకటన చేయించాలి. అఖిల పక్షానికి నిజాలు చెప్పాలి అని షర్మిల డిమాండు చేశారు.

## రాష్ట్రం సుందర ప్రదేశాల నిలయం, పర్యాటకం ఆకర్షణీయం

### మంత్రి కందుల దుర్గేష్



:రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారాన్ని తెలిపే పుస్తకాలను మంత్రి దుర్గేష్‌విదేశీ ప్రతినిధులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టాలని ఐటీబీ బెర్లిన్ 2025 సదస్సులో రాష్ట్ర టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ కోరారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయం అందిస్తామని హామీపెట్టుబడులకు ఇదే సరైన సమయమని తెలిపి నూతన ఆవిష్కరణలను పారిశ్రామిక వేత్తలకు స్పష్టంగా మంత్రి దుర్గేష్‌వివరింయాకె, నూతన పర్యాటక పాలసీ, రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారాన్ని తెలిపే పుస్తకాలను విదేశీ ప్రతినిధులకు మంత్రి దుర్గేష్ పంపిణీ చేసారు.. మంత్రి కందుల దుర్గేష్ జర్మనీ పర్యటనలో భాగంగా మూడవ రోజున పలువురు విదేశీపెట్టుబడుదారులను కలిసి,రాష్ట్రంలో టూరిస్ట్ అవకాశాలను వెల్లడించారు. భారతదేశంలో మరే రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో జల, రోడ్డు,వాయు రవాణా సౌకర్యాలతో పాటు అందమైన సహజ సిద్ధ ప్రకృతి ప్రదేశాలు అందుబాటులో ఉన్నా యని మంత్రి దుర్గేష్ అన్నారు.మూడో రోజు జర్మనీ పర్యటనలో భాగంగా గురువారం బెర్లిన్ సదస్సులో ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్ వద్ద మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట వివిధ దేశాల ప్రతినిధులకు రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. నూతన పర్యాటక పాలసీ, రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారాన్ని తెలిపే పుస్తకాలను విదేశీ ప్రతినిధులకు పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ లో మడ అడవులు, సుదీర్ఘ సముద్ర తీరం, చారిత్రాత్మక ప్రదేశాలు, కోటలు, దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, చల్లని ప్రదేశాలు, సజీవ నదులు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, ప్రఖ్యాతి పొందిన బౌద్ధారామాలు సహా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలు చాలా ఉన్నాయని మంత్రి దుర్గేష్ పారిశ్రామికవేత్తలకు తెలిపారు. అంతేగాక సంస్కృతీ సాంప్రదాయాలకు తమ ప్రాంతంలో పెద్దపీట వేస్తామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో లగ్జరీ రిసార్ట్స్, వెల్ నెస్ సెంటర్స్, బహుళ అంతస్తు హోటళ్లు, విభిన్న పర్యాటకానికి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మోలిక వసతులకు పెద్దపీట వేయాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని చెబుతూ నూతన పర్యాటక పాలసీ విధి విధానాలు, ఇన్వెస్టర్లకు అందించే రాయితీల వివరాలు వెల్లడించి ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆహ్వానించారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు ఇక రుచికరమైన మసాల'వడ'

### - అన్నప్రసాదంలో అదనంగా వడ్డింపు

### - రోజుకు 35వేల వడలు తయారీ



**తిరుమల,మార్చి 6ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండలవాడ గోవిందా...ఆపద మొక్కులవాడ గోవిందా అంటూ తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా రుచికరంగా, శుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదంలో ఇప్పుడు మసాలవడ కూడా అదనంగా వడ్డిస్తున్నారు. ఈ నూతన విధానాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి మాతృశ్రీతరిగొండ వెంగమాంబ అన్నప్రసాదభవనంలో లాంఛనంగా ప్రారంభించారు. ఇప్పటికే ఉదయం 10.30గంటల నుండి రాత్రి 11.30గంటల వరకు భక్తులకు రుచిగా ఉచిత అన్నప్రసాదం వడ్డిస్తున్న విషయం విదితమే. ఏ దేవుని దర్శనానంతరం భక్తులు ఆకలి లేకుండా భోజనం స్వీకరించేలా టిటిడి అధికారులు చూస్తున్నారు. ఇందుకోసం దాతలు విరాళాలుగా ఇచ్చిన 2వేల కోట్ల రూపాయలు విరాళాలతో అన్నప్రసాదం నిర్వహిస్తున్నారు. కొన్నేళ్ళతరబడి వడ్డిస్తున్న ఉచిత అన్నప్రసాదంలో ఇప్పుడు తాజాగా మసాల వడ కూడా మెనూగా చేరింది. గత ఏడాది తిరుమలలో టిటిడి నూతన ధర్మకర్తలమండలి కొలువుదీరింది. టిటిడి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అప్పట్లోనే భక్తులకు అన్నప్రసాదంలో అదనంగా ఒక పదార్థం వడ్డించాలని ఆలోచన కలిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళగా ఆయన అంగీకారంతో మసాల వడ వడ్డింపు ప్రారంభించడం జరిగిందన్నారు. భక్తులకు వడ్డించే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం,కరింపాకు, కొత్తిమీర,పుదీన,సోంపును ఉపయోగిస్తారన్నారు. వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో ఇకపై ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు 35వేల వడలను తయారుచేసి భక్తులకు వడ్డించనున్నట్లు ఛైర్మన్ నాయుడు తెలిపారు. ఈ సంఖ్యను మరింత పెంచి రానున్న రోజుల్లో రుచికరంగా భోజనం అందిస్తామని చెప్పారు. తొలిరోజు స్వయంగా ఛైర్మన్ నాయుడు వడలను భక్తులకు వడ్డించడం విశేషం. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, డిప్యూటీ ఇఒలు లోకనాథం, రాజేంద్ర, క్యాటరింగ్ అధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రేపటితో హంద్రీనీవా ప్రధాన కాలువకు నీళ్లు బంద్

### - కాలువ లైనింగ్ పనులపై రైతుల్లో అనుమానాలు

### - భూ గర్భ జలాలు తగ్గుతాయని భయాందోళనలు

**అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగునీటి, తాగునీరు సౌకర్యాలను కల్పిస్తున్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు ఈ నెల 8వ తేది నుంచి అంటే శనివారం నుంచి నీళ్ల నిలుపుదల చేయనున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మాల్యాల వద్ద ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా కాలువకు నీరు విడుదల చేయడం అధికారులు నిలుపుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో హంద్రీనీవా ప్రధాన కాలువలో లైనింగ్ పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి హంద్రీనీవా ప్రధాన కాలువను లైనింగ్ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 216.3 కిలోమీటర్ నుంచి 400 కిలోమీటర్ల వరకు ప్రధాన కాలువ లైనింగ్ పనులను చేపట్టనున్నారు. 236 కోట్లతో లైనింగ్ పనులను చేపడుతున్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు అటు, ఇటు ముళ్లకంపలు తీసివేయడం, రహదారులను బాగు చేసుకోవడం తదితర కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టారు. కాలువకు నీరు నిలుపుదల చేసిన వెంటనే లైనింగ్ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారులు యోచిస్తున్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి జిల్లా సరిహద్దు వరకు లైనింగ్ పనులు చేయనున్నారు. 216.3 కిలోమీటర్ నుంచి 400 కిలోమీటర్ల వరకు చేపట్టబోయే లైనింగ్ పనులకు సంబంధించి 5 రీచ్‌లుగా విభజించారు. ఇందులో మూడు రీచ్‌లను విశాఖపట్నంకు చెందిన ఆర్‌వీఆర్ అనే సంస్థ టెండర్లలో చేజిక్కించుకుంది. రెండు రీచ్‌లను బెంగుళూరుకు చెందిన వివిఎస్‌ఆర్ సంస్థ చేజిక్కించుకుంది. ఈ రెండు సంస్థలు లైనింగ్ పనులను చురుగ్గా చేపట్టాలన్న యోచనలో ఉన్నారు. ఏడాదిలోగా లైనింగ్ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యాలుగా నిర్దేశించినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులు చురుగ్గా చేపట్టాలన్న ఆలోచనలో గుత్తేదారులు ఉన్నారు. ఈ మేరకు హంద్రీనీవా అధికారులు కూడా కసరత్తు చురుగ్గా చేపడుతున్నారు. కాగా హంద్రీనీవా లైనింగ్ పనుల వల్ల భూ గర్భ జలాలు అడుగంటుతాయని, తద్వారా హంద్రీనీవా కాలువకు అటు ఇటు ఉన్న ప్రాంత రైతులు నష్టపోతారని ప్రతిపక్షాలు ఆందోళనలు, నిరసనలు చేస్తూ వస్తున్నాయి, రైతులతో సమావేశాలు కూడా వైసిపి, సిపిఐ, సిపిఎం నేతలు నిర్వహిస్తూనే ఉన్నారు. లైనింగ్ పనులు చేపడితే శ్రీ సత్యసాయి జిల్లాలో పెద్ద నష్టం జరుగుతుందని, భూ గర్భ జలాలు అడుగంటడంతో బోర్లలోకి నీరు రావడం తగ్గిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులకు సంబంధించి హంద్రీనీవా ప్రధాన కాలువ వెళ్లే ప్రాంతాల్లో రైతుల్లో అనుమానాలు, భయాందోళనలు ఉన్నాయి. రాబోయే రోజుల్లో లైనింగ్ పనులు పూర్తి అయితే తమ ప్రాంతంలోని బోర్లలో నీరు తగ్గుతుందేమో, ఇప్పుడున్న తరహాలో నీటిని వాడుకోవడానికి వీలుండదేమోనని ఆందోళనలు ఎక్కువగా ఉన్నాయి.

## కౌలు రైతులకూ అన్నదాతా సుఖీభవ అమలు

### మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ మార్చి6 ప్రభాతవార్త ప్రతినిధి:** కౌలు రైతులకూ అన్నదాతా సుఖీభవ పథకం కింద లబ్ధి చేకూర్చే విషయమై కేంద్రంతో సంప్రదింపులు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో 90% మంది కౌలు రైతులు ఉన్నారని, వారికీ సాయం అందించాలని కేంద్రాన్ని కోరామన్నారు. సీసీఆర్‌సీ కార్డులు లేకుండానే ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నవారికి సాయం అందించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ వరదల్లో నష్టపోయిన కౌలు రైతులకు రూ.273 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని గుర్తుచేశారు. రైతులకు అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద ఏటా రూ.20 వేల చొప్పున సాయాన్ని మే నుంచి అందిస్తామని మంత్రి ప్రకటించారు. 2025-26 బడ్జెట్‌లో ఈ పథకంఅమలుకు రూ.9400 కోట్లు ప్రతిపాదించామని చెప్పారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న డేటా ఆధారంగా 43 లక్షల మంది రైతులకు ఈ పథకం కింద కేంద్రం సాయం అందిస్తుందని ఇంకా అర్హత ఉన్నవారు 9 నుంచి 10 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వం గుర్తించిందని వెల్లడించారు.

## అంగప్రదక్షణ ఆన్‌లైన్‌లో టోకెన్లు ఇవ్వండి : స్థానికుల విజ్ఞప్తి

**తిరుమల,మార్చి 6పభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు...అనాధరక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిశనివారం వేకువజామున స్థానికులు అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు ఆఫ్‌లైన్‌లో జారీచేసే టోకెన్ల విధానం మళ్ళీ తికమకపెడుతోంది. ఇప్పటికే టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్తమవుతోంది. గతంలో అంగప్రదక్షణకు రోజువారీగా ఆఫ్‌లైన్‌లో జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లను మూడేళ్ళనుండి టిటిడి ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తోంది. ఈ టోకెన్లు అందుకున్న చాలావరకు భక్తులు అంగప్రదక్షణుక రావడంలేదనేది సమాచారం. అయితే ఆన్‌లైన్‌లో విడుదల చేసినా స్థానికుల కోసం గతంలోని టిటిడి ధర్మకర్తలమండళ్ళ ఛైర్మన్లు , టిటిడి అధికారులు ఒక్కశనివారం రోజుమాత్రం 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతి,తిరుమల,రేణిగుంటవాసులకు తిరుమలలోని జెఇఒ కార్యాలయంలో అందజేసేవారు. చాలావరకు స్థానిక భక్తులు భక్తితో అంగప్రదక్షణ చేసి తమ మొక్కులు చెల్లించుకున్నామనే అభిప్రాయం వ్యక్తం చేసేవారు. అయితే ఆ ఒక్కరోజు శనవారం అంగప్రదక్షణ టోకెన్లు కూడా గత ఐదారునెలలుగా ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తుండటంతో స్థానికులు అందుకోలేని పరిస్థితితో అంతర్మథనం చెందుతున్నారు.గతంలో శనివారంరోజు 250 టోకెన్లను మాత్రం లక్కీడిప్‌కు టిటిడి అధికారులు మార్పుచేశారు. కానీ ఈ విధానంలో గందరగోళంగా మారడంతో మళ్ళీ ఆన్‌లైన్‌లోనే ఉంచేశారు. ఇప్పటికే ఈ అంశంపై స్థానికులు టిటిడి అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు.అయినా ఫలితం లేకపోతోంది. శనివారం ఒక్కరోజుమాత్రం స్థానికులు తిరుమల వేంకటేశ్వరస్వామికి పూర్వీకుల నుండి చేసుకుంటున్న సేవలకుగాను తరతరాలుగా శనివారం అంగప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకోవడం పరిపాటిగా వస్తోంది. దీంతో శనివారం ఒక్కరోజు మాత్రం పూర్తిగా లేకున్నా 300వరకు టోకెన్లు స్థానికులకే ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా టిటిడి అధికారులు చూడాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## అలిపిరి సమీపంలో సెవెన్‌స్టార్ హోటల్

**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధి గాంచిన హిందూ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక నగరం,యాత్రాస్థలం తిరుపతికి సమీపంలో సెవెన్‌స్టార్ లగ్జరీ రిసార్ట్ నిర్మాణం దిశగా పనులు సాగుతున్నాయి. తిరుపతికి వస్తున్న 70వేలమంది యాత్రికులతోబాటు సందర్శకులు, పర్యాటకులను ఆకట్టుకునేలా తిరుపతిలో సెవెన్‌స్టార్ రిసార్ట్ హోటల్ నిర్మాణం అవసరమని మూడేళ్ళక్రితం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రకటించింది. అయితే కొన్ని కారణాలతో ముందుకు సాగలేదు. కానీ తుద కూడా అనుమతులు ఇవ్వడంతో ప్రాజెక్టు పనులు మొదలయ్యాయి. ఈ హోటల్‌కు ముంతాజ్ అని పేరు పెట్టడంతో తిరుపతిలో ఆ పేరుతో హోటల్ వద్దని హిందూ స్వామీజీలు, సంఘాలు పెద్ద ఎత్తున నిరసన తెలిపాయి. తిరుమల కొండక్రింద రిసార్టు వద్దంటూ హిందూ సంఘాలు ఆందోళన కూడా చేపట్టాయి. ఈ నేపథ్యంలో ఒబేరాయ్ హోటల్ ట్రైడెంట్ గ్రూప్ అనేపేరున సెవెన్‌స్టార్ రిసార్టు నిర్మాణం చేస్తోంది.

ఏడాదిన్నర కాలంలో ఈ పనులు పూర్తిచేసేలా ప్రతిపాదనలు ఉన్నాయి. ఇదీ పూర్తయితే రాయలసీమ జిల్లాల్లోనే తొలిసెవెన్‌స్టార్ హోటల్‌గా నిలవనుంది.

## రైల్వే డిపార్ట్‌మెంట్ సెలక్షన్స్ రద్దు

### - తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఎలాంటి సెలక్షన్ వద్దు

### - రైల్వే జీఎంలకు బోర్డు ఆదేశం

**గుంతకల్లు రైల్వే,మార్చి 6,ప్రభాతవార్త** ఇటీవల కొన్ని రైల్వే జోన్లు, డివిజన్‌లలో రైల్వే డిపార్ట్‌మెంటల్ నియామకాలలో వెలుగులోకి వస్తున్న అక్రమాలను అరికట్టేందుకు రైల్వే బోర్డు చర్యలు చేపట్టింది. ఈ నెల 4న పెండింగ్‌లోని తుది నిర్ణయానికి నోచుకోనం అనుమతించని(గ్రూప్-సిలోపు) ఎల్‌డిసిఇ/జిడిసిఇ కోటాల డిపార్ట్‌మెంట్ నియామకాల(సెలెక్షన్స్ )ను రద్దు చేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎలాంటి డిపార్ట్‌మెంట్ సెలక్షన్ చేపట్టరాదని రైల్వే బోర్డు యాజమాన్యపు సంయుక్త సంచాలకులు రాజీవ్ రంజన్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

## ఢిల్లీకి రైల్లో వెళ్లిన జగ్గారెడ్డి..

### మల్లికార్జునఖర్గేను కలిసిన విజయశాంతి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** 'ఎమ్మెల్సీ కావాలని వెంటపడి మరీ అడిగే గుణం నాది కాదు, నేను ఎమ్మెల్సీ అడుగుతలేను. నేను అడగొద్దు కూడా' అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గురువారం జగ్గారెడ్డి రైలులో ఢిల్లీకి వెళ్లారు. ఎమ్మెల్సీ పదవి కోసం ఢిల్లీకి వెళుతున్నారని ప్రచారం జరగడంతో తాను ఎలాంటి పదవులను ఆశించడం లేదని ఆయన ఖరాఖండిగా తెలిపారు. తనకు పార్టీ ఆల్రెడీ టికెట్ ఇచ్చింది. పోటీ చేసిన. పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాను. నేను మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నాను. 2017లో రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లపై స్పష్టంగా వారి దృష్టికి తీసుకెళ్లాలని గత ఆరునెలల నుండి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌గాంధీకి చెప్పాలని అనుకుంటున్నాను, అందుకే ఢిల్లీకి వెళుతున్నానని, ఎవరు కూడా ఊహా గానాలతో తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆయన కోరారు. 2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభ ఏర్పాట్ల కోసం తాను ఎంత కష్టపడ్డానో రాహుల్‌గాంధీకి చెప్పడానికి ఈ అవకాశం ఉప యోగించు కొంటున్నానని తెలి పారు. రాహుల్‌గాంధీ సభ ఆర్గనైజేషన్, ఎలాంటి పరిస్థితుల్లో సభ ఏర్పాట్లు చేశానో ఆ విషయాలన్నింటినీ రాహుల్‌గాంధీకి స్వయంగా వివరిస్తాను. ఇదిలా ఉంటే ఢిల్లీకి వెళ్లిన మాజీ ఎంపి విజయశాంతి.. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేని కలిశారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటుకోసం ఆమె ప్రయ త్నాలు చేస్తున్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి కట్టుదిట్టమైన చర్యలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ఇతర ప్రాంతాలన్నిటిలో స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని శాఖలను ఆదేశించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రకు సంబంధించి కార్యక్రమాల ఖరారుపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన కార్యదర్శులు,శాఖాధిపతులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం క్రమం తప్పకుండా స్వచ్ఛాంధ్ర దివస్ ను నిర్వహించాలని అన్ని శాఖలను ఆదేశించారు. ఇప్పటికే జనవరి,ఫిబ్రవరి మాసాల్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర దినోత్సవాలకు సంబంధించి ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ఈనెల 15వ తేదీన నిర్వహించే స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని మరింత పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని నిర్వహించడంతో పాటు ఆయా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను వెబ్ సైట్లో అప్ లోడ్ చేయాలని చెప్పారు.విజన్ 2047 కింద పరిశుభ్ర,ఆరోగ్య,హరిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిద్దేందుకు తగిన ప్రణాళికలను రూపొందించడం జరిగిందని వాటిని సక్రమంగా అమలు చేయడం ద్వారా లక్ష్య సాధనకు కృషి చేయాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.పర్యావరణానికి అత్యంత హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులు, ముఖ్యంగా ఒకసారి వినియోగించి వదిలేసే ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం తోపాటు వాటి స్థానంలో పర్యావరణ హితమైన విధానంలో గ్లాస్లు,కప్పులు,ప్లేట్లు,క్యారీ బ్యాగులు



వంటివి తయారీకి చర్యలు తీసుకోవాల్సి ఉందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.ఇందుకు గాను చేనేత జౌళి శాఖ తగిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ఎంఎస్ఎంఇ,ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ల ద్వారా వాటిని ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.ప్లాస్టిక్ వస్తువుల నిషేధంలో భాగంగా వాటిని తయారు చేసే పరిశ్రమలు,సంస్థల స్థాయిలోనే వాటి ఉత్పత్తి జరగకుండా వాణిజ్య పన్నులు,పరిశ్రమల శాఖలు దృష్టి సారించాలని సిఎస్ విజయానంద్ చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల గురించి వివరిస్తూ స్వచ్ఛాంధ్ర అనేది స్వర్ణాంధ్ర విజన్ 2047 కు 9వ పిల్లరని పేర్కొన్నారు.దీనిలో భాగంగా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని గృహాలన్నిటిలోను ప్రతి ప్రాంతంలోను పరిశుభ్రతను పాటించడం,వ్యర్థాల నిర్వహణ,రీసైక్లింగ్ కు సంబంధించి ఉత్తమ విధానాలను అవలంభించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర(శీతిశీతి)కు సంబంధించి ఇప్పటికే ప్రత్యేక రోడ్డు మ్యాప్ రూపొందించి గత జనవరి 17న జిఒ ఆర్టి సంఖ్య 24 ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు.ఈకార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా రాష్ట్ర స్థాయిలో ప్రతి శాఖలోను,జిల్లా స్థాయిలోను నోడల అధికారులను నియమించుకోవాలని చెప్పారు.అంతేగాక ఈకార్యక్రమాల పర్యవేక్షణకు కార్యదర్శి,జిల్లా స్థాయిలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు.అదే విధంగా ఈవెంట్ రోజు కార్యక్రమాల వివరాలను సాసా యాప్ లో ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని చెప్పారు.స్వచ్ఛాంధ్ర దినోత్సవ కార్యక్రమంపై జిల్లా కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సురేశ్ కుమార్ సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు కొన్ని శాఖల వారీ ఈవెంట్ డే కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ వివరించారు.మున్సిపల్ పరిపాలన శాఖకు సంబంధించి మెగా అర్బన్ క్లీన్ అప్ డ్రైవ్ కింద వివిధ నగరాలు,పట్టణాల్లో వీధులు,పార్కులు, మార్కెట్ల పరిశుభ్రం చేయడం,స్వచ్ఛ వార్డు చాలెంజ్,ప్లాస్టిక్ ఫ్రీ మార్కెట్ క్యాంపెయిన్,డ్రైన్ల క్లీనింగ్,డిసిల్టింగ్ క్యాంపెయిన్,బ్యూటిఫి కేషన్ ఆఫ్ పబ్లిక్ ప్లేసెస్,గ్రార్బేజి ఫ్రీ సిటీస్ క్యాంపెయిన్,పబ్లిక్ టాయిలెట్ మెయిన్టెన్స్ డ్రైవ్, స్ట్రీట్ వెండర్ హైజీన్ అవగాహన,వేస్టు టు వెల్తు ఎగ్జిబిషన్,స్వచ్ఛ అపార్టుమెంట్ మరియు గేటెడ్ కమ్యునిటీ కాంటెస్ట్,లేక్ మరియు కెనాల్ క్లీనప్ డ్రైవ్ వంటి కార్యక్రమాలను రూపొందించి నట్టు తెలిపారు.

## 'కల్తీనెయ్యి' పాపంలో ముగిసిన సిట్ కస్టడీ

### - ఇద్దరు నిందితులు వాంగ్మూలంతో తదుపరి ఏమిటనేది ఉత్కంఠ!

**తిరుపతి,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో కీలకంగా మారిన ఇద్దరు నిందితులు ఫొమిల్‌జైన్, అపూర్వవినయ్‌కాంత్‌చావ్డాల విచారణ ముగియడంతో కస్టడీ గురువారంతో ముగిసింది. సాయంత్రం ఆ ఇద్దరినీ సిట్ కార్యాలయం నుండి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ ఆదేశించారు. ఇదే సమయంలో నేడు(శుక్రవారం)ఆ ఇద్దరి బెయిల్ పిటిషన్లను న్యాయవాదులు కోర్టులో సమర్పించనున్నారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యికేసులో కీలకంగా ఉన్న నలుగురు నిందితుల్లో ఇద్దరినీ మూడురోజులపాటు సిబిఐ సిట్ కస్టడీకి తీసుకుని ప్రశ్నలతో విచారణ చేసింది. అయితే కొన్నివాటికి సమాధానాలు చెప్పగా మరికొన్నిటికి గుర్తులేదు, తెలియదనే సమాధానాలిచ్చినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అనేక కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దాని ఆధారంగా కల్తీనెయ్యి సరఫరాలో ప్రధాన సూత్రధారులు ఎవరనేది తేల్చనున్నారు. అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చడంలో సిట్ అధికారులు నిమగ్న మయ్యారు. గత ఐదేళ్ళలో కనీసం నెయ్యి తయారీ అర్హతలేని డైరీలు టెండర్లు దక్కించు కోవడం వెనుక టిటిడి పెద్దలు, అధికారుల పాత్ర



ఎంతనేది రాబట్టనున్నారు. గతంలో నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని డైరీల యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఆసక్తిచూపడం, కల్తీ నెయ్యేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పొద్దుతిరుగుడు, ఆలివ్,గోధుమబీన్, మొక్కజొన్న,పత్తిగింజలతో నూనె వినియోగించారనేది నిందితుల రిమాండ్ రిపోర్టులో చోటుచేసుకున్న అంశం విస్తుగొల్పింది.

## తిరుమల లోయలో మిస్టరీగా భక్తుడు మిస్సింగ్ !

### - ఎలా దూకేశాడనేది వీడని చిక్కుముడి - మతిస్థిమితం లేదంటున్న పోలీసులు

**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఓ భక్తుడు తిరుగుప్రయాణంలో మొదటిఘాట్‌లో రోడ్డుమార్గానికి అనుబంధంగా ఉన్న అక్కగార్లగుడి సమీపంలో లోయలోకి దూకేశాడనేది కొందరు భక్తుల సమాచారం. అయితే దూకేసిన ఆ భక్తుడి ఆచూకీ గురువారం రాత్రివరకు తెలియకపోవడం మరింత చిక్కుముడిగా మారింది. ఏకంగా ఆ భక్తుడు మతిస్థిమితంలేదనే వాదనను పోలీసులు వినిపిస్తున్నారు. ఇంతకీ అతని ఆచూకీ లోయలోకి దూకి ఎటుగా వెళ్ళాడనేది తిరుమల పోలీసులను, టిటిడి విజిలెన్స్‌ను, అగ్నిమాపకశాఖ సిబ్బంది ,రెస్క్యూటీమ్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బుధవారం మధ్యాహ్నం ఆ వ్యక్తి తిరుపతికి దిగుతూ అక్కగార్లగుడి సమీపంలో ఒక్కసారిగా రక్షణగోడ దూకి అడవిలోకి పరుగెత్తాడనేది కొందరు ప్రత్యక్షసాక్షుల భక్తుల వాదన. మరీ సమాచారం అందుకున్న వెంటనే బుధవారం మధ్యాహ్నం తిరుమల 2టౌన్ సిఐ రాముడు, ఏవిఎస్ఒ,అగ్నిమాపకశాఖ, అటవీశాఖ రెస్క్యూటీమ్ 15మందివరకు పెద్దత్రాళ్ళసాయంతో అదే మార్గంలో లోయలోకి దిగి మూడుగంటలపైగా గాలింపు చేపట్టారు. కానీ ఆ వ్యక్తి ఆచూకీ మాత్రం తెలియలేదు. దీంతో పోలీసులు, రెస్క్యూటీమ్ ఇదేదో మిస్టరీనేనని నిర్ధారణకు వచ్చారు. అయితే భక్తుల కథనం మేరకు ఆ భక్తుడి కదలికలను సిసికెమెరా పుటేజీలు గమనించిన పోలీసులు కొంత అనుమానంతో వివరాలు రాబట్టారు. సికింద్రాబాద్ నుండి తిరుపతికి ఈనెల 4వతేదీ రైల్లో ఎస్.సిద్దారెడ్డి(32) రైల్వేస్టేషన్‌లో దిగాడు. అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమలకు వచ్చాడు. 5వతేదీ బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నట్లు సిసి కెమెరాపుటేజీల ద్వారా కనుగొన్నారు. అయితే అతని మానసిక పరిస్థితి ఎలాంటిదనేది కూడా తెలియదు. కాలినడకన బుధవారం తిరుమల నుండి తిరుపతికి దిగుతూ మార్గమధ్యలో అక్కగార్లగుడి సమీపంలో గోడదూకి లోయలోకి వెళ్ళాడనేది పుకార్లు. దీన్ని నిజంచేయడానికి పోలీసులు చేపట్టిన గాలింపుల్లో ఆచూకీ తెలియలేదు. గురువారం మధ్యాహ్నంకు తిరుమల 2టౌన్ పోలీసులు లోయలోకి దూకిన వ్యక్తి మతిస్థిమితం లేనివాడని, మానసిక పరిస్థితి సరిగా లేదని తెలిపారు. అయితే ఆ వ్యక్తి ఆచూకీ వివరాలు తెలిస్తే తిరుమల 2టౌన్ పోలీసులనుగానీ, 9440796772 నంబర్‌కు సమాచారం అందించాలని 2టౌన్ సిఐ రాముడు కోరారు.

7-3P..7exHMNWJQE.qxd:7-3P..7exHMNWJQE.qxd 01/01/01 8:41 AM Page 1



# రంగనాయక సాగర్‌తో ఆయకట్టు స్థిరీకరణ చేయండి

**మంత్రి ఉత్తమ్‌ను కలిసిన భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** డి10 కెనాల్ నుండి తపాస్‌పల్లి రిజర్వాయర్ డి 3 కెనాల్ పరిధిలో ఉన్న ఆయకట్టు స్థిరీకరణ కొరకు మంత్రి ఉత్తమ్‌ను కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభ్యర్థించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తపాస్‌పల్లి రిజర్వాయర్ ఎగువ దూల్మిట్ట చేర్యాల మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్లే కాలువను పరిశీలించి గురువారం నీటిపారుదల మంత్రి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి అక్కడి రైతుల సమస్యలు వివరించారు. జనగామ నియోజకవర్గంలో దూల్మిట్ట, చేర్యాల మండలాల పరిధిలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, ఆకునూర్, జాలపల్లి లింగాపూర్, దూల్ మిట్ట గ్రామాల పరిధిలోని సుమారు 6000 ఎకరాలకు రంగనాయక సాగర్ డి10 కెనాల్ కింద స్థిరీకరణ చేయాలని, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అందజేసి అక్కడి రైతుల పంటలు ఎండి పోకుండా వెంటనే నీటినివిడుదల చేసేలా అధికారులతో ఫోన్‌లో మాట్లాడిం చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుల పంటలు ఎట్టి పరిస్థితుల్లో ఎండ పోనివ్వకుండా చూస్తానని హామీ ఇచ్చారు. నీటిపారుదలశాఖ మంత్రిని కలిసిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు కొండల్‌రెడ్డి, నరసింగరావు, కంచ రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ పరీక్షల్లో 4 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**97.61 శాతం విద్యార్థులు హాజరు**

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా.. గురువారం సెకండియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం జరిగిన పేపర్-2 సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా 4 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. జగిత్యా లలో 3.. నిజామాబాద్‌లో ఒక కేసు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. సెకండియర్ పరీక్షలకు రాష్ట్రంలో 97.61 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. సెకండియర్ పరీక్షలకి 4,52,028 మంది దరఖాస్తు చేసు కోగా.. వారిలో 4,40,513 మంది హాజర య్యారు. మరో 10,823 మంది (2.39శాతం) పరీక్షలకు హాజరు కాలేదు. గురువారం జరిగిన పరీక్ష లకు సెట్ ఏ పేపర్‌ను ఎంపిక చేశారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీ లకులను సంగారెడ్డి, మెదక్, జగిత్యాల, భువనగిరి, రంగారెడ్డితో పాటు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు. 4 మాల్ ప్రాక్టీస్ కేసులు మినహా రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

# ఆశా వర్కర్‌పై అత్యాచారం కేసులో నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** ఆశావర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన నింది తునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత మహిళ అయిన ఆశావర్కర్ డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఓ కామాంధుడు దౌర్జన్యం చేసి, బెదరించి అత్యాచారానికి పాల్పడిన ఘటన జరిగి వారం రోజులవుతున్నా, నిందితున్ని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయలేదని మండిపడ్డారు. తక్షణమే నిందితున్ని అరెస్టు చేసి అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా.. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

# ఆత్మస్థైర్యంతో పనిచేయడం నేర్చుకోవాలి

**రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ పరిమళ**

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** మహిళలు ఉద్యోగాల్లో పని చేస్తున్నపుడు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని తెలంగాణ ఎక్సైజ్ శాఖ డైరక్టర్ పరిమిళా నూతన్ అన్నారు. ఎక్సైజ్ ట్రెయినింగ్ అకాడమీలో కానిసేబుళ్లుగా శిక్షణ పొందుతున్న 129 మహిళ కానిస్టేబుళ్లు గురువారం తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలు చేస్తున్నప్పుడు ముందు గా తమలో ఉన్న బలం, బలహీనతలపై దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలని అన్నారు. ఉద్యోగంలోని విషయాలు ఇంటివారిపై, ఇంటి విషయాలు ఉద్యోగం చేసే చోట ప్రదర్శించకూదన్నారు. సీనియర్ ఉద్యోగలకు గౌవరం ఇవ్వాలని, తమ అనంతరం వచ్చే జూనియర్లతో గౌరవం పొందే విధంగా మసులు కోవాలన్నారు. పోలీస్ కమాండెంట్ కంట్రోల్ రూమ్‌లో ట్రాఫిక్ నియంత్రణ, షీట్ టీమ్స్ పనితీరు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, నేరాల పరిశోధనలపై కానిస్టేబుళ్లకు శిక్షణ తీసుకున్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఎక్సైజ్‌శాఖ మద్యం తయారీ, సరపరా చేసే విధానాన్ని సీసీఐ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం, ఎక్సైజ్ పోలీసులు పర్యవేక్షించే విధానాన్ని కూడ కానిస్టేబుళ్లకు ఈ సందర్భంగా ఆమె వారికి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ టెక్నికల్ కె. పుష్ప, టెక్నికల్ అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి డీఎస్పీ ఐటీ అండ్ సి సత్యనారాయణ, ఎక్సైజ్ అకాడమీ జాయింట్ డెరెక్టర్ శశిధర్‌రెడ్డి, వి.రాము పాల్గొన్నారు. ఎక్సైజ్ అకాడమీలో శిక్షణ పొందు తున్న మహిళ కానిస్టేబుళ్లకు తొలిసారిగా బేవరేజెస్, డిస్టలర్సీ కంపెనీల పరిశీలిన పోలీస్ కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌ను చూపించి వారిలో నైపుణ్యతను పెంపొందించే విధంగా చర్యలు చేపట్టినందుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్‌లను ఆమె అభినందించారు.

# ఎసిబి అధికారులకు చిక్కిన ట్రాన్స్‌కో చౌటుప్పల్ ఎడిఇ

**రూ.70 వేలు తీసుకుంటూ పట్టుబడిన వైనం**



ఎడిఈ శ్యామ్‌ప్రసాద్

**చౌటుప్పల్, మార్చి 6, ప్రభాతవార్త:** చౌటుప్పల్ ట్రాన్స్‌కో ఎడిఇ గాజుల శ్యామ్ ప్రసాద్ గురువారం తన కార్యాలయంలో రూ.70 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారు లకు పట్టుబడ్డారు. అవినీతి నిరోధక శాఖ ఉమ్మడి జిల్లా డిఎస్‌పి ఎం. జగదీష్‌చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తంగడ పల్లి రెవెన్యూ పరిధిలోని అక్రిట్ సోలార్ పరిశ్రమలో సోలార్ విద్యు త్‌ను సిక్రమైజేషన్ చేయడానికి నెట్‌మీటర్ పనులను డిఇ ఆపరేషన్స్ ద్వారా పనులు చేయించడానికి తనకు రూ.70 వేలు కావాలని నిజమాబాద్‌కు చెందిన ప్రివెన్సరీ సోలార్ కంపెనీ యజమాని నుంచి కోరి తీసుకోగా దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్లు రామారావు, వెంకట్‌రావు ఉన్నారు. అదే విధంగా కొత్తపేటలోని అతడి నివాసంపై సైతం ఇన్‌స్పెక్టర్లు దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన ఎడిఇని నాంపల్లి ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పర్చనున్నట్లు తెలిపారు.

# ప్రతి అడుగులో మహిళాశక్తికి గుర్తింపునివ్వడమే ప్రభుత్వ లక్ష్యం

**కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**




**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** దేశ మైనింగ్ రంగ భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న నారీమణుల మధ్య ఈ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం మహిళా దినోత్సవం సంద ర్భంగా గనుల రంగంలో మహిళల భాగస్వామ్యం, వివిధ రంగాల్లో మహిళల పాత్రపై హోటల్ తాజ్ వివాంటలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ రంగం మాత్రమే కాకుండా మీ క్షేత్రం ద్వారా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని చెప్పేందుకు గర్వ పడుతున్నానని అన్నారు. 2047లో వికసిత భారత కలను నెరవేర్చేందుకు బాటలు వేస్తూ ఈ దేశ ఆడబిడ్డలు చరిత్ర సృష్టిస్తున్నారు. మైనింగ్ రంగం మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో వారి ఆత్మవిశ్వాసం దేశం ముందడుగు వేసేందుకు దోహదపడు తోంద న్నారు. తాను హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడు జైసల్మేర్ సరిహద్దులో 50 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన యువతులు గన్ పట్టుకుని పహారా కాస్తుండటం చాలా గర్వంగా అనిపించిందని అన్నారు. క్యూరీలో కూడా బిఎస్ఎఫ్‌కు చెందిన మహిళా బలగాలు ఎంతో నిష్టతో డ్యూటీ చేస్తున్నారు. భారతదేశ మహిళలు దుర్గా మాతలుగా మారి దేశాన్ని రక్షించారు. లక్ష్మీ మాతలుగా మారి ఆర్థిక వ్యవస్థను కాపాడారు. సరస్వతీ మాతగా మారి దేశానికి జ్ఞానాన్ని అందజేశారు. దేశ తొలి మహిళా తత్వవేత్త మైత్రేయి. ఆమె తెలివితేటలు, జ్ఞానం చూసి అందరూ ఆశ్చర్యపడేవారు. రాజ్యాన్ని కాపాడుకునేందుకు ధీర వనిత రాణి రుద్రమదేవి ధైర్యంగా యుద్ధం చేశారు. అలాగే ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూసిన ఘనత ఆమెది. ఇలాగే శక్తి స్వరూపులైన మహిళలు మన దేశ చరిత్రను పున: లిఖించాల్సిన అవసరం ఉందన్నారు. అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు జరుపుకొంటున్నాం. అహల్యాబాయి మంచి పరిపాలనతో పాటు దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. భారత్‌లో మహిళా సాధికారత మన సంస్కృతిలో భాగమని చెప్పారు. 2047 నాటికి వికసిత భారత్ దిశగా దూసుకు పోతోందని, ఇందులో మహిళల పాత్ర 50 శాతం ఉన్నప్పుడే అసలైన అభివృద్ధి జరుగుతుందని కిషన్‌రెడ్డి అన్నారు.

**మైనింగ్‌లో మహిళలను ప్రోత్సహించాలి: మంత్రి సీతక్క**

ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాల్లో దూసుకు పోతున్నారని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంత్రి మాట్లా డుతూ మైనింగ్‌లో 8 నుంచి 10 శాతం లోపు వారి మాత్రమే వారి భాగస్వామ్యం ఉందిఅందుకే మైనింగ్ రంగంలో మహిళలను ప్రోత్సహించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రెండురోజులు పాటు ఇక్కడ నిర్వహించడం ఎంతో అనందంగా ఉంద న్నారు.

# బిఆర్ఎస్, బిజెపి చీకటి రాజకీయాలతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి

**నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి**

**హైదరాబాద్, మార్చి 6,ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన టీచర్స్, గ్రాడ్యువేట్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం బీజేపీ, బిఆర్ఎస్ చీకటి రాజకీయలతోనే కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైందని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి ఒక పత్రికా ప్రకటనలో భాష్యం చెప్పారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఎక్కడా చెక్కు చెదరలేదని వివరణ ఇచ్చుకున్నారు. గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేసిన అడ్డగోలు అవినీతి తో కేసీఆర్ కుటుంబం అనేక కేసులలో ఉంది దీంతో క్విడ్ ప్రో కో పద్ధతిన బిఆర్ఎస్ బీజేపీ లు వారి వారి లాభాల కోసం పని చేస్తున్నాయని ఆయన ఆరో పించారు..గత పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఈ ఒప్పందాలు అమలు అవుతున్నాయి అని ఆయన అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ఎన్ని కలలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా లోపాయకారి ఒప్పందం తో బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే బీజేపీ ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, సికిందరాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానాలను గెలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవక పోగా, డిపాజిట్లు పోగొట్టుకున్నారు అందులో భాగం గానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ 22 మంది ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఉన్న కూడా పోటీకి దూరంగా ఉండి బీజేపీని గెలిపించింది. ఇది తాత్కాలిక విజయమే ఈ ఎన్నికలకు రాబోయే ఎన్నికలకు ఏమి సంబంధం ఉండదు అని మల్లు రవి వివరించారు. బిజెపి ఎమ్మెల్సీ ల సంఖ్య 3 కు పెరిగిందిదీనివల్ల ప్రభుత్వానికి ఇబ్బంది ఉండదు, ప్రజలకు ఒరిగేది ఏం లేదు అని అన్నారు. ఎమ్మెల్సీ ఫలితాలు చూపించి సంబురాలు చేస్తుంటే, ఆశ్చర్యంగా ఉంది. బిఆర్ఎస్ నేతలపై ఉన్న కేసుల విషయంలో భయపెట్టి, రహస్య ఒప్పందం చేసుకున్నారుఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇతర ఎన్నికలకు సంబంధం ఉండదు. స్థానిక సంస్థల ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధం లేదురెండు సీట్లు రాగానే, బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అన్ని మేమే గెలుస్తాం అంటున్నారు. ఇప్పుడు ఎన్నికలు పెడితే 100 సీట్లల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యేల కోటాలో కచ్చితంగా సామాజిక న్యాయం ఉంటుంది. ఇన్చార్జిలు ఎవరు వచ్చినా అందరిది కాంగ్రెస్ సిద్ధాంతమే గాంధీ సిద్ధాంతాలను మీనాక్షి నటరాజన్ అనుసరిస్తున్నారు.

# స్టేట్ గెస్ట్‌హౌస్‌గా రూపుమారిన సిఎం క్యాంప్‌ఆఫీసు

**ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం**



స్టేట్‌గెస్ట్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం.

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 6, ప్రభాతవార్త:** బేగంపేటలోని ప్రజాభవన్ ఆవరణలో స్టేట్ గెస్ట్ హౌస్‌ను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం స్టేట్ గెస్ట్‌హౌస్ భవనాన్ని వారు పరిశీలించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో సిఎం క్యాంపు ఆఫీసుగా వినియోగించిన భవనాన్ని ఆధునీకరించి స్టేట్‌గెస్ట్ హౌస్‌గా మార్చామన్నారు. స్టేట్ గెస్ట్‌హౌస్‌ను అన్ని వసతులతో ఇం టిని మరిపించేలా తీర్చిదిద్దామన్నారు.

కేంద్ర ప్రభుత్వంలోని అధికారులు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే అతిధులకు. విదేశాల నుంచి వచ్చే అతిధులకు ఆతిధ్యం ఇవ్వడం కోసం ఈ స్టేట్ గెస్ట్ హౌస్ ను వినియోగంలోకి తీసు కొచ్చామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సకల సౌకర్యాలతో ఫైవ్‌స్టార్ హోటల్‌ను మరి పించేలా తీర్చిదిద్దామన్నారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే అతిధుల కోసం హోట ళ్లలో గదులు కేటాయించి ప్రజాధనం వృధా చేయ కుండా స్టేట్ గెస్ట్‌హౌస్‌ను వినియోగిస్తామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చే అతిధుల కోసం ఫైవ్‌స్టార్ హోట ల్స్‌లో వసతులు ఇచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసిందన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఎలాంటి ఖర్చులు ఆడంబరాలకు పోకుండా అవసరాలు తీర్చే దిశగా ముందుకు వెళుతుందన్నారు. ఈ సందర్భంగా విలేఖరులు బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించాలని అడగ్గా కులాలు, మతాలపేరుతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర గెస్ట్‌హౌస్ ప్రారంభోత్సవంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రభుత్వసలహాదారు హర్కర వేణు గోపాల్, ఆర్‌అండ్‌బి స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, జిఏడిసెక్రటరీ రఘునందన్‌రావు, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకటరావు, ఆర్‌అండ్‌బి సిఇ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలసల పేరిట అమెరికా దారుణం

**యుఎస్‌తో మైత్రీబంధాన్ని ప్రధాని మోడీ వీడాలి**

**సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**




గురువారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** అక్రమ వలసల పేరుతో అమెరికా దారుణంగా వ్యవహరిస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. ప్రపంచ దేశాలన్నింటికి ప్రమాదకరంగా మారు తున్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధానాలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఖండించడంతోపాటు .. ఆ దేశంతో మైత్రీ బంధాన్నీ వీడాలని డిమాండ్ చేశారు. సాఫ్ట్‌వేర్ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లింది తానే అని చెప్పుకునే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు .. అమెరికా ప్రభుత్వం అక్రమ వలస దారుల పేరుతో టెకీల పట్ల అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్న తీరుపై కనీసం మాట్లాకపోవడం అన్యాయమన్నారు. బిజెపి ప్రభుత్వానికి ఆక్సి జన్ అందిస్తున్న చంద్రబాబునాయుడు ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనం నేని సాంబశివ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాల నాగేశ్వ రావులతో కలిసి నారా యణ మీడియాతో మాట్లాడారు. అమెరికా దేశానికి ఉన్న ధన, సైనిక బలాన్ని అడ్డం పెట్టుకుని ట్రంప్ బ్లాక్‌మెయిల్ రాజకీ యాలకు పాల్ప డుతూ ప్రపంచ దేశాలను తన గుప్పెట్లో పెట్టుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే వివిధ దేశాలపై ఆంక్షాలను విధిస్తూ అక్కడి ప్రజా ప్రభుత్వాలను కూలదోస్తూ సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. భారత దేశం పట్ల సైతం ట్రంప్ నిరకుంశంగా వ్యవహరిస్తున్న తరుణంలో ప్రధానమంత్రి మోడీ దేశప్రతిష్టను పెంపొందించేదిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత అక్రమ వలసదారుల పేరుతో అక్కడ ఉన్న భారత ప్రజల పట్ల దారుణంగా వ్యవహరించడం తీవ్ర అభ్యంతకరమన్నారు. అమెరికాకి ఉపాధి కోసం వెళ్లి అక్కడ నివసిస్తున్న యువత పట్ల ట్రంప్ వ్యవహరిస్తున్న తీరుతో వారు పూర్తిగా నిరాశ నిస్పృహలకు గురువుతున్నారని నారాయణ ఆందో ళన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మాత్రం ఆ దేశంతో స్నేహసంబంధాల కోసం తహ తహలాడుతున్నారని విమర్శించారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా నగర శాంతిభద్రతలు

**ఈస్ట్‌జోన్ డిసిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



అంబర్‌పేటలో ఈస్ట్‌జోన్ డిసిపి కార్యా లయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో సిపి సివి ఆనంద్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపి విహెచ్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, డిసిపి డాక్టర్ బి.బాలస్వామి తదితరులు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా నగరంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి అంబర్‌పేటలో ఈస్ట్‌జోన్ డీసీపీ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ డిసిపి కార్యాలయం నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్క రికి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సహకరిస్తా మని హామీ ఇచ్చారు. అంబర్‌పేటలో ఫైర్ స్టేషన్ నిర్మాణం, రిజిస్ట్రేషన్ ఆఫీసుకు, ఎంఆర్ఓ ఆఫీసు భవనాలకు ప్రభుత్వ స్థలం చూపిస్తే కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలతో పోలీసుల సంబంధాలు బాగున్నాయని, హైద రా బాద్ బ్రాండ్ ఇమేజ్ ఇంకా పెంచేలా పోలీ సులు శాంతి భద్రతలను పటి ష్ఠంగా ఉంచుతున్నారని చెప్పారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటూ పోలీసు స్టేషన్‌కు సహాయం కోసం వచ్చే బాధితులకు అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా డీసీపీ బాల స్వామికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈస్ట్ జోన్ ప్రజలు సురక్షితంగా ఉన్నామనే విధంగా పని చేయాలని కోరారు. నగర పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్ మాట్లాడుతూ కొన్ని రోజుల నుంచి ప్రారంభోత్సవం కొరకు వేచివున్న తమకు ఈరోజు ప్రారంభోత్సవం జరగడం వలన చాలా సంతోషం కలిగిందన్నారు. శాంతి భద్రతలు, క్రైమ్ కంట్రోల్ అదుపులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అదే సంకల్పంతో ఎక్కడైతే శాంతిభద్రతలు ఉంటాయో ప్రజలకు రక్షణ ఉంటుందో అక్కడికి పెట్టుబడులు వస్తాయని, దానివల్ల మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందు తుందని చెప్పారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో ఎమ్మార్వో, రిజిస్ట్రేషన్, జిహెచ్ఎంసి, ఫైర్‌స్టేషన్ కార్యాలయాలు, డిగ్రీ, పిజీ కాలేజీలు లేవన్నారు. అందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి వి.హనుమంతరావు, అడిషినల్ సిపి లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్, ఐపిఎస్ అధికారులు యం.రమేశ్, జోయల్ డెవిస్, డాక్టర్ బి.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తాం

**మహిళల రక్షణ కోసం నూతన పాలసీ అవసరం**

**మహిళా సంక్షేమ మంత్రి సీతక్క**

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రధానంగా మహిళల రక్షణ కోసం ఒక నూతన పాలసీ అవసరం ఉందని మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మీడియాలో మహిళలను ప్రోత్సహించాలని చెప్పారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రాంగణంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరి గింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షే మం, వైద్యం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి విధాన పరమైన నిర్ణయాలు తీసుకునేందుకు కృషి చేస్తానని చెప్పారు. జర్నలిజంలో పని చేస్తున్న మహిళా జర్నలిస్టులు యజమానులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కుంభకోణాలను బయటికి తీయడానికి కూడా వెనుకాడని ధైర్యవంతులు ఉన్న మీడియా రంగంలో పని చేస్తున్న మహిళలకు సైతం లైంగిక వేధింపులు తప్పడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా పాత్ర కీలకం అని చెప్పారు. నిజాన్ని నిర్భయంగా బయట పెట్టేందుకు తమ ప్రభుత్వం జర్న లిస్టులకు రక్షణగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మీడియాలో మహిళలపై ఉన్న వివక్షత పోవాలన్నారు. మహిళా జర్నలిస్టులు రిపోర్టింగ్ వెళ్ళినప్పుడు కొన్ని సందర్భాల్లో ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. మహిళా జర్న లిస్టుల వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగే విధంగా జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. ఉమెన్ ఓరియెం టెడ్ న్యూస్, స్ఫూర్తిదాయక కథనాలను అందించాలన్నారు. మహిళల పట్ల విలువలతో కూడిన అంశాలను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రూ.2 లక్షల విలువైన గంజాయి, డ్రగ్స్ పట్టివేత

**ఇద్దరి అరెస్ట్.. రెండు సెల్‌ఫోన్ స్వాధీనం**

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** చందానగర్ శేరిలింగంపల్లి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ టీం దాడులు నిర్వహించి గంజాయిని, డ్రగ్స్ ను పట్టుకు న్నారు. బిహార్ కు చెందిన చంద్ర నరేష్ సాహిని, పశ్చిమ బెంగాల్ కు చెందిన సుబోల్ బిశ్వాస్‌ల వద్ద 3.1 కేజీల గంజాయి, 7.5 గ్రాముల హెరాయిన్ పట్టుకున్నారు. పట్టుకున్న గంజాయి, హెరాయిన్ విలువ రూ. 2.50 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిందితులను గంజాయిని శేర్లింగంపల్లి పోలీస్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. గంజాయి డ్రగ్స్ ను పట్టుకున్న డి టి ఎఫ్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ షంషాబాద్ టీంలో బి. ప్రవీణ్ కుమార్, జి. శ్రీకాంత్ రెడ్డి ఫఖ్రుద్దీన్, మల్లేష్, గణేష్, నెహ్రూ శేఖర్ ఉన్నారు. గంజాయి డ్రగ్స్‌ను పట్టుకున్న డిటిఎఫ్ టీమ్‌ను రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్ శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఏఎస్ శ్రీనివాసరావు అభినందించారు.

# కొత్త టమోటా రకాల అభివృద్ధి

**ఉద్యాన వర్సిటీ విసి రాజిరెడ్డి**

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** కొత్త టమోటా రకాల అభివృద్ధిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. ప్రపంచ టమోటా పెంపకంలో పురోగతులు మరియు అనువర్తనాలపై ఉద్యానవన విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో వాతావరణ మార్పు, వైరస్ వ్యాధులు మరియు తెగుళ్ళకు నిరోధకత కలిగిన కొత్త టమోటా రకాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇందులో పాల్గొన్న రాజిరెడ్డి మట్లాడుతూ ప్రధానంగా ప్రాసెసింగ్ పరిశ్రమలకు అనువైన టమోటా హైబ్రిడ్ రకాలను అభివృద్ధి చేయాలన్నారు. ఇందువల్ల వాటికి ఎగుమతి అవకాశాలు పెరుగుతాయని, తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించరు. వేసవి కాలంలో టమోటాలకు అత్యంత హాని కలిగించే పిన్‌వార్మ్, ఎల్లో లీఫ్ కర్ల్ వైరస్ వ్యాధికి నిరోధకత కలిగిన టమోటా రకాలను తయారు చేయాల్సిన ఆవశ్యతక ఉందని తెలిపారు. పగటి ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్ దాటినప్పుడు కూడా మంచి దిగుబడిని ఇచ్చే రకాలను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా టమాటాలను పండించే తెలంగాణ రైతులు వైరల్ వ్యాధులు, టమాట పిన్‌వార్మ్ మరియు ప్రారంభ ముడత కారణంగా తమ దిగుబడి, నాణ్యతను కోల్పోతున్నారని తైవాన్‌లోని వరల్డ్ వెజిటబుల్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ అసఫ్ ఐబిషిట్జ్ అన్నారు.

# గ్రామం విడిచి వెళ్లండి.. మావోయిస్టులు

**భయంతో వెళ్లిపోయిన ఆదివాసీలు!**

**చర్ల, మార్చి 6, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ జిల్లాలో ఎనిమిది మంది ఆదివాసీ కుటుంబాలను గ్రామ బరిష్కరణ చేస్తూ మావోయిస్టులు హుకుం జారీచేయడం సంచలనం కలిగించింది. ఈ ఘటనకు సంభందించిన వివరాలు ఇలా వున్నాయి. బర్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుస్వాల్ పంచాయతీ పరిధిలోని ఎనిమిది కుటుంబాలకు చెందిన వ్యక్తులు పోలీస్ ఇన్ఫార్మర్లు గా మారి మావోల కదలికలపై పోలీసులకు సమాచారం ఇస్తున్నారని వీరి సమాచారం మేరకు తుల్తులి ఎన్ కౌంటర్ జరిగిందని ఈ ఎన్ కౌంటర్ లో పెద్ద మొత్తంలో పార్టీకి నష్టం వాటిల్లిందని మావోయిస్టు నిర్వహించిన ప్రజాకోర్టులో వెల్లడించారు. అందుకే వీరిని గ్రామం విడిచి వెళ్లాల్సిందని హెచ్చరి స్తున్నామని మావోయిస్టు తూర్పు బస్తర్ డివిజన్ కమిటీ తెలిపింది.. మావోయిస్టులు మమ్మల్ని గ్రామం విడిచి వెళ్లాల్సిందిగా అదేశించారని ప్రాణభయంతో గ్రామం విడిచి వెళ్తున్నామని గ్రామస్తులకు తెలిపారు. మావోల చర్యలతో గ్రామస్తుల్లో అందోళన నెలకొంది. మావోయిస్టుల చర్యలతో దంతెవాడ పోలీసులు అప్రమత్తం అయ్యారు.

**తగిన భద్రత కల్పిస్తాం.. ఎస్పీ గౌరవ్‌రాయ్**

దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్‌రాయ్ ఈ ఘటనపై స్పందించారు. నక్సల్ ఆపరేషన్ పెద్ద సంఖ్యలో వారు చనిపోతున్నారని ఇప్పటికే అనేక మంది మావోయిస్టు లొంగిపోయారని చత్తీస్‌గఢ్ లో మావో ఉద్యమానికి అంతిమ ఘడియలు దెగ్గర పడ్డాయని వీటన్నటినీ జీర్ణించుకోలేని మావోయిస్టులు అమా యక అదివాసీలపై ఇన్ఫార్మర్ ముద్రవేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. మావోల చర్యలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అటువంటి ఏదైన సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తగిన భద్రత కల్పిస్తామని ఆయన భరోసా కల్పించారు.

7-3pg10.qxd:7-3pg10.qxd 01/01/01 7:29 AM Page 1





## 21 నుండి ఉమెన్స్ బాక్సింగ్ చాంపియన్‌షిప్

**న్యూఢిల్లీ:** ఎలైట్ మహిళల జాతీయ బాక్సింగ్ పోటీలు, 8వ సీజనుకు సంబంధించి ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలు గ్రేటర్ నోయిడాలోని గౌతమ్ బుద్దా వర్సిటీలో జరగనున్నాయి. యూపీ బాక్సింగ్ అసోసియేషన్, వరల్డ్ బాక్సింగ్ అండ్‌బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ఇండియా ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. మూడు రౌండ్ల ఫార్మాట్‌లో టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ప్రతి బౌట్‌లో మూడు నిమిషాల రౌండ్లు ఉంటాయి. ఒక నిమిషం రెస్ట్ పీరియడ్ ఉంటుంది. టెన్ పాయింట్ స్కోరింగ్ సిస్టమ్‌ను కచ్చితంగా అమలు చేయనున్నారు. వరల్డ్ బాక్సింగ్ టెక్నికల్ అండ్ కాంపిటీషన్ రూల్స్ ప్రకారం టోర్నీ నిర్వహించనున్నారు. ప్రతి రోజూ బాక్సర్లకు వెయిట్ టెస్ట్ చేయనున్నారు. ఇక 1984, జనవరి ఒకటో తేదీ నుంచి 2005 డిసెంబర్ 31వ తేదీ మధ్య జన్మించిన వాళ్ల మాత్రమే ఈ పోటీలకు అర్హులు. ప్రతి రాష్ట్ర యూనిట్ నుంచి సుమారు 10 మంది బాక్సర్లు పోటీపడేందుకు ఛాన్స్ ఇవ్వనున్నారు.

మార్చి 10వ తేదీలోగా ఎంట్రీ ఇవ్వాల్సి ఉంటుంది. మార్చి 15వ తేదీన పేర్లను కన్ఫర్మ్ చేస్తారు. ఎలైట్ వుమెన్స్ నేషనల్ చాంపియన్‌షిప్ ద్వారా భవిష్యత్తు చాంపియన్లను తయారు చేయవచ్చు అని బీఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హేమంత కుమార్ కలిటా తెలిపారు. యువ ట్యాలెంట్ ను ప్రోత్సహిస్తూ వారిలో ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నామని చెప్పారు. ఒలింపిక్స్ ప్రిపరేషన్‌లో ఇది భాగం అవుతుందని, రాబోయే మూడేళ్లలో బాక్సర్లను తీర్చిదిద్దవచ్చు వెల్లడించారు.



## టెన్నిస్ టోర్నీలో తెలంగాణ అమ్మాయి సహజ సంచలనం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 35 మహిళల టోర్నీ సింగిల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి యామలపల్లి సహజ సంచలనం సృష్టించింది. గుర్గ్రామ్‌లో జరిగిన తొలి రౌండ్‌లో 301వ ర్యాంకర్ సహజ 6-4, 6-2తో టాప్ సీడ్, ప్రపంచ 229వ ర్యాంకర్, స్పెయిన్‌కు చెందిన కార్లోటా మార్టినెజ్ సిరెజ్‌పై విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 1 గంట 49 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీను నాలుగు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీను ఏడు సార్లు బ్రేక్ చేసింది. అలాగే మరో మ్యాచ్‌కు సంబంధించిన తొలి రౌండ్‌లో హైదరాబాద్ ప్లేయర్లు శ్రీవల్లి రష్మిక 3-6, 6-1, 3-6తో రష్యాకు చెందిన దరియా కుదషోవా చేతిలో, స్మృతి భాసిన్ 1-6, 3-6తో జర్మనీకి చెందిన అంటో నియా ష్మిడిట్ చేతిలో ఓడిపోయారు.



## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్



### భారత్ 25 యేళ్ల తర్వాత న్యూజిలాండ్‌తో ఢీ
### తొలిసారి 2000లో ఇరు జట్ల మధ్య పోటీ
### దుబాయ్ వేదికగా 9న మరోసారి పోరు
### ప్రతీకారం తీర్చుకునేందుకు టీమిండియా రెడీ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్ మార్చి 9న దుబాయ్ వేదికగాభారత్, న్యూజిలాండ్ మధ్య జరిగనుంది. ఇకఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా, కివీస్ మధ్య జరుగబోయే పోరు చాలా ప్రత్యేకమైనది అని చెప్పాలి. సరిగ్గా 25 యేళ్ల తర్వాత ఈ 2జట్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో మళ్లీ ఒకదానికొకటి పోటీ పడబోతున్నాయి. అయితే, వాస్తవానికి 8టీమ్స్ మధ్యజరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 1998లో స్టార్ట్ అయింది. ఈ టోర్నమెంట్ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించనున్నారు. కానీ, కరోనా దెబ్బకి ఈ టోర్నమెంట్ 2017 నుంచి ఇప్పటి వరకు జరగలేదు. కానీ, ఇప్పుడు 8 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ టోర్నమెంట్లో టీమిండియా 25 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్ జట్టును ఎదుర్కోబోతోంది. ఇక, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, న్యూజిలాండ్ మధ్య ఒకే ఒక్క మ్యాచ్ 2000 సంవత్సరంలో జరగ్గా కెన్యాలో జరిగిన ఆ ఎడిషన్ ఫైనల్లో ఇరు జట్లు పోటీపడ్డాయి. అప్పుడు భారత్ జట్టు కెప్టెన్ గా సౌరవ్ గంగూలీ ఉన్నారు. సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్, రాహుల్ ద్రవిడ్, అజిత్ అగార్కర్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు అప్పటి జట్టులో ఉన్నారు. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 264 రన్స్ చేసింది. కెప్టెన్ గంగూలీ 117 పరుగులతో సెంచరీ చేశాడు. సచిన్ టెండూల్కర్ 69 పరుగులు సాధించారు. వీరిద్దరూ మొదటి వికెట్ కు 141 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు భారత్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఇంకా రెండు బంతులు మిగిలి ఉండగానే ఛేదించి నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. న్యూజిలాండ్ ప్లేయర్ క్రిస్ కైర్న్స్ 102 పరుగులు చేసి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. అయినా భారత్ జట్టు ఓటమి పాలైంది. అనంతరం ఈ టోర్నమెంట్‌లో ఈ రెండు జట్ల మధ్య ఎలాంటి మ్యాచ్ కూడా జరగలేదు. ఇప్పుడు మరోసారి దుబాయ్‌లో జరగబోయే ఫైనల్‌లో భారత్ న్యూజిలాండ్ తలపడబోతున్నాయి. అయితే, టీమిండియా, న్యూజిలాండ్ మధ్య ఇప్పటి వరకు 118 వన్డే మ్యాచులు జరిగాయి. అందులో భారత్ 60 మ్యాచ్‌ల్లో గెలవగా, న్యూజిలాండ్ 50 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. మరోవైపు, ఇరు జట్ల మధ్య జరిగిన చివరి 6 వన్డేల్లో రోహిత్ సేననే పై చేయి సాధించింది. ఇక ఈ నెల 9న జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి టీమిండియాకు మంచి అవకాశం లభించినట్లయింది. ప్రస్తుతం ఇరు జట్ల ఆటగాళ్లు ఫుల్ ఫాంలో ఉన్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఇరు జట్లు సమఉజ్జీలుగా ఉన్నాయి. ఈ టోర్నీలోనే లీగ్ దశలో కివీస్ ను భారత్ జట్టు ఓడించిన విషయం తెలిసిందే. ఫైనల్ లోనూ కివీస్ జట్టును ఓడించాలంటే రోహిత్, కోహ్లీ, గిల్ వంటి ప్లేయర్లు క్రీజులో పాతుకుపోయి పరుగుల వరద పారించాల్సిందే. మొత్తానికి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరుగుతుందనడంలో ఎలాంటి సదేహం లేదు. ఎందుకంటే ఇరు జట్ల ప్లేయర్లు ఫుల్ ఫామ్‌లో ఉన్నారు.

## హైదరాబాద్ ఘన విజయం
### 7 వికెట్ల తేడాతో ఛత్తీస్‌గఢ్ ఓటమి

**న్యూఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) అండర్ 23 వన్డే క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ అదిరిపోయే బోణీ కొట్టింది. ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఛత్తీస్‌గఢ్ నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 42.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అందుకుంది. స్టార్ బ్యాటర్ గొంగడి త్రిష 124 బంతుల్లో 101నాటౌట్, 9ఫోర్లు, 2సిక్స్‌లతో అజేయ సెంచరీ చేసి కదంతొక్కింది. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ జట్టు విజయంలో కీలకమైంది. ఛత్తీస్‌గఢ్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ త్రిషతన ఇన్నింగ్స్‌లో 9ఫోర్లు, 2సిక్స్‌లతో దుమ్మురేపింది. ఇక శివానీ యాదవ్ (2/30) రెండు వికెట్లు తీసింది. తొలుత ఛత్తీస్‌గఢ్ 50 ఓవర్లలో 187/8 స్కోరు చేసింది. ఓపెనర్ యేషా భారతి 89 పరుగులు చేసి అర్ధసెంచరీతో రాణించింది. త్రిషా పూజిత (3/10), త్రిష (2/38), జాష్మైన్ (2/23) ఆకట్టుకున్నారు.

## వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్‌లో.. భారత్‌కు మిశ్రమ ఫలితాలు
### రుత్విక, రోహన్ జోడీ శుభారంభం
### ఉన్నతి, ఇషా, కిరణ్, శ్రీకాంత్ ప్రియాన్ష ఓటమి

న్యూఢిల్లీ: ఓర్లియాన్స్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ మిక్స్డ డబుల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని జోడీ శుభారంభం చేసింది. పారిస్‌లో జరిగిన తొలి రౌండ్‌లో రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్) ద్వయం 20-22, 24-22, 21-16తో చైనీస్ తైపీకీ చెందిన యెహాంగ్‌వె-నికోల్ గొంజాలెజ్ చాన్‌జోడీని ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లిం ది. తొలి గేమ్ కోల్పోయిన రుత్విక-రోహన్ రెండో గేమ్‌లో రెండు సార్లు మ్యాచ్ పాయింట్లు కాపాడుకొని



గట్టెక్కారు. నిర్ణాయక మూడో గేమ్‌లో ఆరంభంలోనే 5-1తో ఆధిక్యంలోకి వెళ్లిన రుత్విక-రోహన్ చివరివరకు ఈ ఆధిక్యాన్ని కాపాడుకొని విజయాన్ని ఖరారు చేసుకున్నారు. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు కిడాంబి శ్రీకాంత్, ప్రణ్రాయ్, ఆయుశ్ షెట్టి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించగా, కిరణ్ జార్జి, ప్రియాన్ష రజావత్, సతీశ్ కుమార్ కరుణాకరన్ తొలి రౌండ్‌లో ఓడిపోయారు. శ్రీకాంత్ 21-19, 21-14తో జపాన్‌కు చెందిన కూ తకహాషి పై, ప్రణయ్ 21-11, 20-22, 21-9తో చైనీస్ తైపీకి చెందిన జు వెవాంగ్ పై, ఆయుశ్ 21-17, 21-9తో ప్రపంచ మాజీ చాంపియన్, సింగపూర్‌కు చెందిన కీ యె లో పై గెలిచారు. కిరణ్ జార్జి 21-15, 16-21, 10-21తో సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జేసన్‌చేతిలో, ప్రియాన్ష 17-21, 7-21తో ఫ్రాన్స్‌కు చెందిన అలెక్స్ లేనియర్ చేతిలో ఓటమి పాలయ్యారు. కాగా మహిళల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు ఉన్నతి హుడా 9-21, 15-21తో ప్రపంచ నంబర్ వన్, దక్షిణ కొరియాకు చెందిన ఆన్ సెయంగ్ చేతిలో, ఇషారాణి బారువా 13-21, 13-21తో జపాన్‌కు చెందిన అసుక తకహాషిచేతిలో ఓడిపోయారు.

## క్రెడిట్ స్కోర్ పెంచుకునేందుకు అద్భుతమైన ట్రిక్స్


**ముంబై, మార్చి 6:** ప్రతి వ్యక్తికి క్రెడిట్ స్కోర్ చాలా ముఖ్యం. మీకు మంచి స్కోర్ ఉంటే, మీకు సులభంగా రుణం లభిస్తుంది. మీకు అత్యవసరంగా పర్సనల్ లోన్ అవసరమైతే క్రెడిట్ స్కోర్ ఉపయోగపడుతుంది. బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీ రేట్లకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాయి. కెరీర్‌ను ప్రారంభించే యువకులు క్రెడిట్ స్కోర్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మీకు ఇప్పుడు రుణం అవసరం లేక పోయినా, భవిష్యత్తులో క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉండటం ముఖ్యం. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్‌ను పెంచుకోవడానికి కొన్ని ట్రిక్స్ పాటిస్తే స్కోర్‌ను మరింతగా మెరుగు పర్చుకోవచ్చుంటున్నారు నిపుణులు. మీరు రుణ చెల్లింపులు, క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులు ఎలా చేస్తున్నారు? అనే దాని ఆధారంగా ఏజెన్సీలు క్రెడిట్ స్కోర్‌ను ఇస్తాయి. స్కోరు 300 నుండి 850 పాయింట్ల వరకు ఉంటుంది. 650 కంటే ఎక్కువ స్కోరు మంచిగా పరిగణిస్తారు. ఎప్పుడూ లోన్ లేదా క్రెడిట్ కార్డ్ ఉపయోగించని వారికి క్రెడిట్ స్కోర్ ఉండదు. వారి సిబిల్ స్కోర్‌ను మైనస్ 1గా చూపవచ్చు. అటువంటి వ్యక్తుల కోసం



క్రెడిట్ స్కోర్ ఎలా పొందాలనే దానిపై ఇక్కడ చిట్కాలు ఉన్నాయి. చిన్న రుణాలు చేయండి. క్రెడిట్ స్కోర్ పొందడానికి మీరు రుణాన్ని చెల్లించాలి. చిన్నపాటి రుణం తీసుకుని సకాలంలో చెల్లించండి. ఉదాహరణకు, రూ. 50,000 రుణం తీసుకుని నెలవారీ ఇఎంఐని తప్పకుండా చెల్లించండి. తద్వారా మీ క్రెడిట్‌స్కోర్ పెరుగుతుంది. అది ముగిసినతర్వాత, మీరు మళ్లీ చిన్న కొత్త రుణం తీసుకోవచ్చు. ఇవన్నీ క్రెడిట్ స్కోర్‌ను పెంచడంలో సహాయపడతాయి. మీరు క్రెడిట్‌కార్డును పొందండి. దానినిపొదుపుగా ఉపయోగించండి. దాని బిల్లును సకాలంలో చెల్లించడం మర్చిపోవద్దు. మీ కార్డ్ క్రెడిట్ పరిమితిలో 40 శాతంకంటే తక్కువమాత్రమే ఖర్చుచేయండి. మీరు ఎక్కువషాపింగ్ చేయాలనుకుంటే మరొక కార్డు పొందండి.

## వృద్ధిలో కీలకంగా మారిన ప్రైవేట్ రంగం..

**న్యూఢిల్లీ, మార్చి 6:** దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు (బిపిఎస్) స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ జిడిపి వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ, గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈపెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణరుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75 ,100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక



పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు. 2024-25 మూడవ త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) జీడీపీ వృద్ధి 6.2శాతానికి పెరిగింది. ఇది రెండవ త్రైమాసికంలో సవరించిన 5.6 శాతం నుంచి పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.5 శాతంగా అంచనా. అయితే 2023-24 ఆర్థిక వృద్ధి రేటును 12 ఏళ్ల గరిష్ట స్థాయి అయిన 8.2 శాతానికి సవరించారు. మరో ముఖ్యమైన పరిణామం ఏమిటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్-జనవరి) మొదటి 10 నెలలకు ద్రవ్య లోటు రూ.11.70 లక్షల కోట్లుగా ఉంది. ఇది వార్షిక లక్ష్యంలో 74.5 శాతంగా ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూల సంకేతాలను చూపడంలో ప్రైవేట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తోంది. దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుంది.

## ఈ నెలలో 100 కంపెనీల ఉద్యోగులు ఇంటికే!



**వాషింగ్టన్, మార్చి 6:** ఈ మార్చి నెల ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల పాలిట దారుణంగా ఉండబోతోంది. ఈ నెలలో దాదాపు 100 కంపెనీలు ఉద్యోగుల తొలగింపును ప్రకటించే అవకాశం ఉంది. నివేదిక ప్రకారం, ఈ తొలగింపులు వివిధ పరిశ్రమలలో విస్తరించి ఉన్నాయి. ఇది మహమ్మారి అనంతరం వ్యాపారాలు ఎదుర్కొంటున్న విస్తృత ఆర్థిక సవాళ్లను ప్రతిబింబిస్తుంది. ఈ మేరకు ప్రభావిత ఉద్యోగులకు ఇప్పటికే యాజమాన్యాలు వార్న్ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. యుఎస్‌లోని వర్కర్ అడ్జస్ట్‌మెంట్ అండ్ రీట్రైనింగ్ నోటిఫికేషన్ (వార్న్) చట్టం ప్రకారం జాబ్స్ రిస్క్‌లో ఉంటే ఆయా కంపెనీలు ఉద్యోగులకు ముందస్తు నోటీసు ఇవ్వాలి. పెద్దఎత్తున తొలగింపులు, మూసివేతలకు ఉద్యోగులు, యాజమాన్యాలు, కమ్యూనిటీలు సిద్ధం కావడానికి ఈ చట్టపరమైన ఆవశ్యకత సహాయపడుతుంది. ఈ తొలగింపుల వల్ల ప్రభావితమైన ఉద్యోగుల సంఖ్య ఒక్కో కంపెనీకి 10నుంచి 500 వరకు ఉంటుంది. టెక్ లేఆఫ్స్ పతాక శీర్షికల్లో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, తొలగింపులు టెక్ రంగానికి మాత్రమే పరిమితం కాలేదు. జోన్ ఫ్యాబ్రిక్స్, వాల్గ్రీన్స్ వంటి రిటైలర్లు ఉద్యోగులను తగ్గించే అవకాశం ఉంది. ఇంటెల్, ఫెడెక్స్, నీమన్ మార్కస్, జాన్ డీర్ ఈ జాబితాలోని ఇతర గుర్తించదగిన కంపెనీలుగా ఉన్నాయి.

## భారత్‌లో క్రెడిట్ కార్డుల జోరు..


**ముంబై, మార్చి 6:** జనవరిలో ప్రధాన భారతీయ బ్యాంకులు తమ క్రెడిట్ కార్డ్ పోర్ట్‌ఫోలియోలను దూకుడుగా విస్తరించాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. కొత్తగా జారీ చేసిన క్రెడిట్ కార్డుల్లో దాదాపు 90 శాతం ఆయా బ్యాంకులవే ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం తెలుస్తుంది. భారతదేశంలోని మొత్తం క్రెడిట్ కార్డుల సంఖ్యలో 9.5శాతం వృద్ధికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ కార్డులు, ఐసీఐసీఐ బ్యాంక్‌లు దోహదపడ్డాయని నిపుణులు చెబుతున్నారు. జనవరిలో భారత్‌లో ఏకంగా 8.2 లక్షల కొత్త క్రెడిట్ కార్డులను అందించారు. వీటిలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 3 లక్షల కార్డులతో ముందంజలో ఉంది. ఎస్‌బీఐ 2.4 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 1.8 లక్షలు కార్డులను అందించారు. ప్రధాన బ్యాంకుల కార్డుల జారీలో పెరుగుదల ఉన్నప్పటికీ చిన్న సంస్థలు జాగ్రత్తగా ఉన్నాయి. కేవలం 1 లక్ష కొత్త క్రెడిట్ కార్డులను మాత్రమే జారీ చేశాయి. పెరుగుతున్న అపరాధ రుసుములతో పాటు ఆర్‌బీఐ నిబంధనలు నేపథ్యంలో చిన్న బ్యాంకులు క్రెడిట్



కార్డుల జారీను కఠినతరం చేశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్ బ్యాంకు మాత్రం తమ క్రెడిట్‌కార్డుల చెల్లింపులు తగ్గుముఖం పడుతున్నాయని పేర్కొంది. రాబోయే త్రైమాసికాల్లో మరిన్ని తగ్గింపులు ఉంటాయని అంచనా వేసింది. నవంబర్ 2023లో పెరిగిన వినియోగదారుల రుణాలకు ప్రతిస్పందనగా ఆర్‌బీఐ కఠినతర చర్యలను అమలు చేసింది. ఎన్‌బీఎఫ్‌సీ, మైక్రోఫైనాన్స్ రుణాలపై సడలింపులు ఇస్తూనే, సెంట్రల్‌బ్యాంక్ అన్‌సెక్యూర్డ్ రుణాలపై అధిక రిస్క్ టాలరెన్స్ ను కొనసాగించింది. ఆర్‌బీఐ డేటా కూడా జనవరి 2025లో క్రెడిట్ కార్డ్ ఖర్చులో 2.1శాతం తగ్గుదలని వెల్లడి చింది. మొత్తం వ్యయం డిసెంబర్ 2024లో రూ1.89 లక్షల కోట్ల నుంచి రూ.1.85 లక్షల కోట్లకు పడిపోయింది. డిసెంబర్‌లో ఖర్చులో 11.1 శాతం పెరుగుదల ఉన్నా వ్యయం మాత్రం పడిపోవడం గమనార్హం. అలాగే జనవరి 2025 ఖర్చు మునుపటి సంవత్సరం కంటే 10.6 శాతం పెరుగుదలను నమోదు చేసింది. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, ఇండస్ ఇండ్ బ్యాంకుల క్రెడిట్ కార్డుల ఖర్చులో తాత్కాలిక తగ్గుదల ఉన్నప్పటికీ క్రెడిట్ కార్డులు తీసుకునే వారి సంఖ్య పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ప్రధాన బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఖర్చులో 4.7 శాతం తగ్గుదల నమోదు చేయగా, యాక్సిస్ బ్యాంక్ 6.6 శాతం తగ్గుదల, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 5.5 శాతం తగ్గుదల నమోదు చేసింది.

## ప్లాటినం అల్లాయ్ దిగుమతులపై నిబంధనలు కఠినం

**న్యూఢిల్లీ, మార్చి 6:** విలువైన లోహాలపై దిగుమతి సుంకం ఎగవేతను అరికట్టేందుకు భారతప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 99శాతం స్వచ్ఛత కలిగినవి మినహా ప్లాటినం అల్లాయ్ దిగుమతులు ఇక నుంచి నియంత్రిత కేటగిరీ కిందకు వస్తాయని ప్రకటించింది. దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు కొంతమంది దిగుమతిదారులు బంగారం ఉత్పత్తులను ప్లాటినం అల్లాయ్‌గా మారుస్తున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. అలాంటి వారిని కట్టడి చేసేందుకు ప్రభుత్వం ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్న భారత్ చాలా కాలంగా దిగుమతిసుంకాలకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్లాటినం అల్లాయ్ దిగుమతులపై స్పష్టమైన వర్గీకరణ ఉండడం ద్వారా ప్రభుత్వం వాణిజ్య పద్ధతులపై నియంత్రణను కఠినతరం చేసేందుకు వీలవుతుంది. ఇప్పటికే ఉన్న నిబంధనల ప్రకారం ప్లాటినం మిశ్రమ దిగుమతులను 'ఉచితం'గా వర్గీకరించారు. అంటే ఇది సాపేక్షంగా నియంత్రణ లేని వాణిజ్యానికి అనుమతిస్తుంది. అయితే దీన్ని దుర్వినియోగం చేస్తున్నారనే వాదనలున్నాయి. దాంతోపాటు ఇటీవల కాలంలో బంగారం ఉత్పత్తుల దిగుమతులపై సుంకాలు అధికమవుతుండడంతో వాటిని ప్లాటినం అల్లాయ్‌లుగా మార్చి వాణిజ్యానికి ఉపయోగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈచర్యలు బంగారు నగలు, విలువైన లోహాల పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు భావిస్తున్నారు. 99 శాతం స్వచ్ఛత కలిగినవి మినహా ప్లాటినం అల్లాయ్ దిగుమతులు ఇక



నుంచి నియంత్రిత కేటగిరీ కిందకు వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో పన్ను ఎగవేతను అరికట్టే ప్రయత్నాలు చేపడుతోంది. పరిస్థితులకుఅనుగుణంగా వ్యాపారాలు మారాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెబుతుంది. పరిశ్రమ వ్యూహాలను ఎప్పటికప్పుడు పునఃసమీక్షిస్తూ ముందుకు సాగాలని నిపుణులు చెబుతున్నారు.

## వాణిజ్యం

### రిటైల్ మార్కెట్ విలువ రూ.82 లక్షల కోట్లు..

**ముంబై, మార్చి 6:** 2034 నాటికి భారతదేశ రిటైల్ మార్కెట్ రూ.190 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి), రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఐ) సంయుక్తంగా రూపొందించిన నివేదిక ప్రకారం, దీని వల్ల అతిపెద్ద లబ్ధిదారులు దేశంలోని విభిన్న జనాభా, వివిధ రకాల వినియోగదారుల ప్రవర్తనలకు అనుగుణంగా ఉండే సామర్థ్యం ఉన్న రిటైలర్లు. భారత్ దేశంలో విజయం సాధించడానికి విభిన్న వినియోగదారుల విభాగాలతో రిటైలర్లు విభిన్న అవకాశాలను త్వరగా ఎంచుకోవాలి అని విన్నింగ్ ఇన్ భారత్ అండ్ ఇండియా ది రిటైల్ కెలిడోస్కోప్ అనే నివేదిక పేర్కొంది. 2024 నాటికి భారతదేశంలో రిటైల్ మార్కెట్ రూ.82 లక్షల కోట్లకు చేరుకుంటుంది. 2014లో ఇది రూ.35 లక్షల కోట్లుగా ఉంది. గత దశాబ్దంలో దేశ రిటైల్ రంగం వార్షికంగా 8.9 శాతం వృద్ధి చెందింది. దేశ ఆర్థిక వృద్ధి, విభిన్న వినియోగదారుల స్థావరం కారణంగా రిటైల్ రంగం



వేగంగా వృద్ధి చెందిందని నివేదిక పేర్కొంది. కోవిడ్19 మహమ్మారి సమయంలో తప్ప భారతదేశ వినియోగ వృద్ధి ధోరణి బాగుందని నివేదిక పేర్కొంది. 2024-34లో భారత రిటైల్ రంగం వినియోగంలో అత్యధిక వృద్ధిని నమోదు చేయనుందని నివేదిక పేర్కొంది. ఈ రంగం చాలా పెద్దది. అలాగే 2034 నాటికి రూ.190 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. మరిన్ని కుటుంబాలు శ్రేయస్సు వైపు పయనిస్తున్నాయి. అలాగే నిర్ణయం తీసుకోవడానికి డబ్బుకు విలువ అనేది ఒక ముఖ్యమైన అంశంగా మిగిలిపోయింది. అందువల్ల రిటైలర్లు ఆకాంక్షను పెంపొందించడం, స్థోమతను నిర్వహించడం మధ్య జాగ్రత్తగా సమతుల్యతను సాధించాలి. కానీ రిటైలర్లు విజయం సాధించడానికి సరైనలోకేషన్‌ను ఎంచుకోవాలి. డిజిటల్ చెల్లింపులావాదేవీలు పెరగడం, ఆన్‌లైన్‌వ్యాప్తిలో నిరంతర పెరుగుదలతో, ఓమ్నిఛానల్ డైనమిక్ ముఖ్యమైనది అని నివేదిక హైలైట్ చేస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps